# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూన్ 2, 2004

12 వ శా. స. I స. వాల్యూం -- 1 నంబరు -- 3

శక సంవత్సరము - 1926, జ్యేష్ఠం - 12

## WEDNESDAY, THE 2nd JUNE, 2004

**12 L.A. I S. VOL-- 1 No. - 3**

12 - JYESHTHA , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( మొదటి సమావేశము : మూడవ రోజు )**
**బుధ వారము, జూన్ 2, 2004**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**2-6-2004**

## విషయ సూచిక


1. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము
2. ప్రకటనః
   రైతుల ఆత్మహత్యలపై గౌ. ముఖ్యమంత్రి గారి వివరణ
3. తీర్మానము – రైతుల ఆత్మహత్యలపై

4. సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

5. ప్రకటనలుః

   1. శ్రీ కె. చంద్రశేఖర రావు (TRS) సిద్ధిపేట నియోజకవర్గం నుంచి రాజీనామా చేయుట
   2. ప్యానెల్ ఛైర్మన్ నియామకం
   3. ప్రతిపక్ష నాయకునిగా శ్రీ చంద్రబాబు నాయుడు గారిని గుర్తించుట
   4. డా. జి. విజయరామారావు గారిని టి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   5. శ్రీ నోముల నర్సింహయ్య గారిని సి.పి.ఐ.(ఎం) పార్టీ తరపున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   6. శ్రీ చాడా వెంకటరెడ్డి గారిని సి.పి.ఐ. పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   7. శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి గారిని ఎం.ఐ.ఎం పార్టీ తరపున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   8. శ్రీ జి. కిషన్ రెడ్డి గారిని బి.జె.పి. పార్టీ తరపున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   9. శ్రీ కె. రాములు గారిని జనతా పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   10. శ్రీ ఎల్. రాజారావు గారిని బి.ఎస్.పి. పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట
   11. శ్రీమతి డి.కె. అరుణ గారిని సమాజ్‌వాది పార్టీ తరపున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

6. గవర్నరు గారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనకు సవరణలను ప్రతిపాదించుట గురించి

7. గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదన

8. గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ

-----------

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

మిస్టర్ స్పీకర్ః ప్రమాణం చెయ్యని సభ్యులను ప్రమాణ స్వీకారం చెయ్యవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ సెక్రెటరీః శ్రీ కుడిపూడి చిట్టబ్బాయి
శ్రీమతి ఎం. పార్వతమ్మ
డా. పి. శంకర రావు
శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి

( పై సభ్యులెవరూ హాజరు కాలేదు.)

## ప్రకటన

## రైతుల ఆత్మహత్యలపై గౌ. ముఖ్యమంత్రి గారి వివరణ

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలో ముఖ్యంగా గత నాలుగైదు సంవత్సరాలలో రైతులు, క్షేత్ర కార్మికులు, గ్రామీణ చేతి పనివారలు ఇదివరకు ఎన్నడూ లేని రీతిలో అనేక మంది ఆత్మహత్యలు చేసుకోవడం ....

( స్టేట్‌మెంట్ కాపీస్ కోసం ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కాపీస్ సర్క్యులేట్ చేయడమవుతుంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఆత్మహత్యలు చేసుకోవడం ప్రతి ఒక్కరికీ ఆందోళన కలిగించింది. గత సంవత్సరం ఏర్పడిన అనావృష్టి పరిస్థితి రైతాంగానికి నిస్సందేహంగా ఇందుకు తోడయింది. మన లాంటి పెద్ద రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు, వరదలు తుఫానులు సంభవించ గల అవకాశాన్ని, రాష్ట్రంపై వాటి ప్రభావాన్ని ప్రభుత్వం ముందుగానే ఊహించవలసి ఉంటుంది. మనం సమాచార విప్లవ ప్రపంచంలో జీవిస్తున్నాము. అనావృష్టి పరిస్థితులు, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సవాళ్లను అత్యధిక రీతిలో కాకపోయినా , తగు విధంగా ఎదుర్కోవడం కోసం కార్యాచరణ ప్రణాళిక సులభంగా రూపొందించుకోగలం. ఇదివరకటి ప్రభుత్వం అనుసరించిన క్రమరహిత ఆర్థిక విధానాలు రాష్ట్ర ప్రధాన సామర్థ్యం విషయంలో పూర్తిగా అసంఘటితంగా ఉండడం, వ్యవసాయం, సాగునీటి అంశాలను పూర్తిగా నిర్లక్ష్యం చెయ్యడం వల్ల గత 10 సంవత్సరాలలో రాష్ట్రంలో పరిస్థితి గణనీయంగా తీవ్రతరమయింది.

వ్యవసాయం , తత్సంబంధిత కార్యకలాపాలు రాష్ట్ర ఆర్థిక క్రియాశీలతకు అనేక రీతులుగా దోహదపడతాయి. జాతీయ సగటుతో పోల్చి చూస్తే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి అవి అధిక వాటాను కలిగి ఉన్నాయి. పర్యవసానంగా వ్యవసాయంలో అధిక పెరుగుదల రాష్ట్ర సర్వతోముఖ ఆర్థిక పెరుగుదలపై మరింత సానుకూల ప్రభావాన్ని కలిగి ఉంటుంది. వ్యవసాయంలో తక్కువ పెరుగుదల ఉంటే అది ఆర్థిక పెరుగుదలను గణనీయంగా ఆటంకపరుస్తుంది. 1980–1991 దశాబ్దంలో జాతీయ సగటు కంటే అధికంగా రాష్ట్రంలో వార్షిక జి.ఎస్.డి.పి పెరుగుదల రేటు నమోదయింది. ఎందుకంటే, ఆ దశాబ్దంలో సగటున ఏడాదికి 4.2 శాతం చొప్పున వ్యవసాయం పెరిగింది. అయితే వ్యవసాయ పెరుగుదల రేటు 1994–2004 కాలానికి 2 శాతం కంటే తక్కువగా పడిపోయినప్పుడు, రాష్ట్ర జి.ఎస్.డి.పి పెరుగుదల రేటు 1994–2004 కాలానికి 5 శాతానికి పడిపోయింది.

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్థన రెడ్డి(నాగర్‌కర్నూలు)ః స్టేట్‌మెంట్ కాపీస్‌ను సర్క్యులేట్ చేయండి. లేదా వచ్చే వరకూ వెయిట్ చెయ్యమనండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః జనార్థన్ అక్కడికి పోతూనే ఇంత తేడా ఎందుకు? కూర్చో. వస్తుంది. ఒక్క రోజుకే ఇంత తేడా వస్తే ఎట్లా? మీరు ఇచ్చిన హెరిటేజే ఇది. ప్రభుత్వం అంత అలసత్వంగా పని చేస్తోందంటే మీ పుణ్యమే. మాది కాదు. అంత పనికి మాలిన పరిస్థితిని బయటకు వేస్తాం. కొంచెం తొందర పడవద్దు. ఇంత పనికి మాలిన విధంగా, ఇన్ని సంవత్సరాలు మీరు అధికారం సాగించారు కనుకే ఈ పరిస్థితి ఇంత అన్యాయగా ఉంది. ఏదో ఆకాశం మీద పడినట్లు మట్లాడుతున్నారే. స్టేట్‌మెంట్ లేకపోతే వినలేరా? విని అర్థం చేసుకోవడం చేత కాదా?

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER; Copies of the statement will be circulated shortly.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇది 5.9 శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. ముఖ్యమంత్రిగారూ ...

(ఇంటరప్షన్స్)

పాత ముఖ్యమంత్రి గారూ .... ఇంకా ముఖ్యమంత్రిగా ఆయనే ఉంటే ఇదే పరిస్థితి ఇట్లాగే ఉంటుంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా పరిస్థితులు ఎట్లా ఉన్నాయో చూసుకోండయ్యా. జనార్ధన రెడ్డి గారి పక్కన కూర్చున్న చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా 1994-04 కాలానికి జాతీయ సగటు 5.9 శాతం ఉంటే మన రాష్ట్రంలో5 శాతం మాత్రమే ఉంది.

ప్రభుత్వపు అసమగ్ర విస్తరణ పనులు క్షేత్ర ఉత్పాదక స్థాయిలో మందకొడికి దారితీశాయి. ఇందు వలన, ఆదాయాలు తగ్గిపోయాయి. క్షీణిస్తున్న సంస్థాగత పరపతి, అధిక వడ్డీ రేట్లు రైతుల కష్టాలకు తోడయ్యాయి. రాష్ట్రంలో వ్యవసాయపు పనులలో నిమగ్నమయిన 62.3 శాతం మంది కార్మికులు, వ్యవసాయం బాగా లాభదాయకంగా వున్నట్టి 1993-94 సంవత్సరంలో కూడా రాష్ట్ర ఆదాయంలో 24.62 శాతానికి పరిమితం కావాల్సి వచ్చింది. 2002-03 సంవత్సరంలో రాష్ట్ర జి.ఎస్.డి.పిలో వ్యవసాయ వాటా 13.13 శాతానికి పడిపోయింది. గత 10 సంవత్సరాలలో వ్యవసాయంపై ఆధారపడే ప్రజల పేదరికపు స్థాయి స్పష్టంగా కనిపిస్తుంది. జనార్ధన రెడ్డి గారు అర్థం చేసుకోవాలి. 1993-94 సంవత్సరంలోనే గ్రాస్ పే డొమెస్టిక్ ప్రోడక్ట్ ఆ రోజునే 62.3 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడే ప్రజలే. ఆ రోజులలో 24.62 శాతం గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ మీద ఆధారపడి బ్రతికే వారు. అంటే చంద్రబాబు నాయుడు గారి 9 సంవత్సరాల పరిపాలనలో అది 13.13 శాతానికి పడిపోయింది. 24 శాతమే తక్కువ అనుకుంటే అది 13 శాతానికి తగ్గింది. ఈ పది సంవత్సరాలలో వారి నిర్వాకం ఈ విధంగా ఉందనే విషయం గమనించాలని కోరుతున్నాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

జనార్ధన రెడ్డిగారు మాట్లాడతారా? అధ్యక్షా, వారికి మైక్ ఇవ్వండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, వారిని వారి ధోరణిని మార్చుకోమనండి.

శ్రీ కె. కళా వెంకట్రావు(వనుకూరు)ః ఇది పబ్లిక్ మీటింగ్ కాదు.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మార్చుకోకపోతే ఎట్లా? అధ్యక్షా, వారి భాష ఏ విధంగా ఉంది? వారి ఉచ్ఛారణ ఏ విధంగా ఉంది? ఈ రోజు ఒక ముఖ్యమంత్రిగా హుందాగా ప్రవర్తించవలసింది పోయి, ఇంకా మా మీద బ్లేమ్ చేసే పరిస్థితి వారు ఈ అసెంబ్లీలో క్రియేట్ చేస్తున్నారంటే ఏమనాలి? ముఖ్యమంత్రిగా ఉండి, ప్రతిపక్షనాయకుడిగా బిహేవ్ చేస్తే ఎట్లా? Let him behave properly. Please direct him. విచక్షణతో పదాలు ఉపయోగించాలని మీరు వారికి డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి. స్టేట్‌మెంట్ కానివ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ప్రజలు చూస్తున్నారు. హుందాగా ప్రవర్తిస్తున్నామా, లేదా చూస్తున్నారు. అంత ఉలికిపాటు ఎందుకు? గత పది సంవత్సరాలుగా మీ నిర్వాకం గురించి మేము చెబుతున్న ఫిగర్స్ కాదు, గడచిన పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మీరు ఇచ్చిన ఫిగర్స్. మీరు కంపైల్ చేసిన ఫిగర్స్. ఇంత అన్యాయమైన స్టాటిస్టిక్స్ ఉంటే, నేను అడుగుతున్నాను చంద్రబాబు నాయుడుగారిని - గడచిన 7, 8 సంవత్సరాలుగా వారు ముఖ్యమంత్రిగా ఉండగా రైతుల ఆత్మహత్యల విషయంలో ఏ ఒక్క రైతు కుటుంబాన్నయినా, ఒక్కసారయినా పరామర్శించిన పాపాన పోయారా? ఒక్క రైతు కుటుంబాన్నయినా పరామర్శించారా? వేల కొలది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, పరామర్శించిన పాపాన పోయారా? ఎప్పుడు కూడా ఆత్మహత్యలు జరగలేదు, జరగడం లేదు, రాష్ట్రమంతా చాలా గొప్పగా ఉంది, రాష్ట్ర ప్రజల జీవితాలు మెరిసిపోతున్నాయి, షైనింగ్ అనే మాట అన్నారే. అ షైనింగ్ కనపడడం లేదు. రైతుల ఆత్మహత్యలు విషయంలో సోనియా గాంధీ గారు రెండు పర్యాయాలు ఇక్కడకు వచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వచ్చారు.

(ఇంటరప్షన్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః వచ్చి ఏం చేశారు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వారికి ఉపశమనం చెయ్యడానికి, సానుభూతి చూపడానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ కొంచెం కూడా పట్టించుకోకపోతే, అనంతపూర్ జిల్లాలో మా పార్టీకి సంబంధించిన శాసన సభ్యులు, నాయకులు జోలి పట్టారు. బిక్షం ఎత్తారు రైతుల కోసం. బిక్షమెత్తి ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 120 నుండి 140 కుటుంబాలకు ఒక్కొక్కరికీ 22,222 రూపాయల చొప్పున సోనియా గాంధీ గారి ద్వారా పంపకం చేశాము. వారిని ఆదుకున్నాము. మీరెప్పుడయినా ఒక్క రైతు కుటుంబాన్నయినా పరామర్శించారా?

DR. N. JANARDHAN REDDY; Let him confine to the subject.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ప్రజలు గమనిస్తున్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్ నగర్)ః గౌరవ రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులు కాదు. ముఖ్యమంత్రిగారు. ముఖ్యమంత్రిగా మాట్లాడితే బాగుంటుంది. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. తరువాత డిస్కస్ చేద్దాము.

MR.SPEAKER; It is an important issue. దయచేసి కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః కిషన్ రెడ్డిగారూ నాకు తెలుసు. కానీ గడచిన పది సంవత్సరాలుగా మీరు మద్దతు ఇచ్చిన ప్రభుత్వం నిర్వాకం గురించి చెబుతున్నాను. అది కూడా చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ తరువాత అవకాశం ఇస్తాను. దాని మీద మాట్లాడే అవకాశం వస్తుంది. కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః రాష్ట్ర జి.ఎస్.డి.పి 1994-95లో రు. 61,114 కోట్లు ఉండగా అది 2002-03లో రు. 91,055 కోట్లకు పెరిగింది. అంటే గడచిన 9 సంవత్సరాలలో రాష్ట్రానికి సంబంధించిన స్థూల జాతీయ ఉత్పత్తి దాపు రు. 30 వేల

కోట్లకు పెరిగింది. కాగా వ్యవసాయ జి.ఎస్.డి.పి అదే కాలంలో స్థిరమైన ధరలతో రు. 13,305 కోట్ల నుండి రు. 11,958 కోట్లకు పడిపోయింది. మొత్తం రాష్ట్రానికి సంబంధించి రు. 30 వేల కోట్లకు పెరిగింది. అందులో కొంతయినా వ్యవసాయానికి సంబంధించి పెరగాలి కదా? తమరి నిర్వాకం వల్ల, విధానాల వల్ల ప్రణాళికల వల్ల ఇంత అన్యాయంగా పడిపోయింది. అదే విధంగా రాష్ట్ర సమగ్ర మొత్తం మూలధనం రూపకల్పన జి.సి.ఎఫ్ అంటారు, 1994-95లో రు. 13,726 కోటు ఉండగా, అది 2000-01లో రు. 28,672 కోట్లకు పెరిగింది. అది 2000-01లో రు. 2709 కోట్లకు నామమాత్రంగా పెరిగింది. ఇం దువలన రాష్ట్రంలో 62.3 శాతం మంది కార్మికులు నిమగ్నమయి వున్న వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడి తక్కువగా వున్నట్లు స్పష్టంగా రుజువవుతున్నది. దీనిని బట్టి గ్రామీణ రంగంలో వ్యవసాయ పనులలో నిమగ్నమయిన పెక్కుమంది ప్రజలను మినహాయిస్తూ కొద్దిమందికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వపు ఆర్థిక విధానాలు లాభం చేకూర్చినట్లు స్పష్టంగా రుజువవుతున్నది. షైనింగ్ అనేది కొందరికి మాత్రమే. ఇండియా షైనింగ్ అంటారే. భారత దేశం మెరిసిపోతోంది, ఆంధ్రప్రదేశ్ మెరిసిపోతోంది అన్నారే. ఆ మెరిసేది 10 శాతం మందికి మటుకే. దీని వల్ల రైతుల ఆత్మహత్యలు ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఎక్కువయినాయి. రైతులలో ఆత్మహత్యల ధోరణి 1997లో ప్రారంభమయింది. ఇంకా కొనసాగుతోంది. ఇప్పటి వరకూ జరిగిన ఆత్మహత్యలను పరిశీలించి, వాటికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకుని, దాంతో పాటు నివేదించబడిన ఆత్మహత్యల కేసులలో ఎన్ని యదార్థమైనవి, నిజమయినవి, అనేది కూడా తెలుసుకుంటాము. మానవీయ కారణాల మీద మాత్రమే కాకుండా, రాష్ట్ర సమగ్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుదల విషయం కూడా పరిగణనలోకి తీసుకుంటాము. క్షీణిస్తున్న ఆదాయంతో బాధపడుతున్న రైతులకు తప్పకుండా చేయూత ఇవ్వాలని అనుకుంటున్నాము. వ్యవసాయ సంస్కరణలు యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టి, అందుకు తక్షణ ప్రాధాన్యతా చర్యలు కల్పిస్తే తప్ప, ఈ సమస్య అంత సులభంగా పరిష్కారం కాదు. దీర్ఘకాలిక, స్వల్పకాలికమయిన రెండు అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం సంకల్పిస్తోంది. బాధ పడుతున్న వ్యక్తులు ఎంతో కాలం వేచి ఉండలేరు. అందుచేత వారికి సహాయం చెయ్యడం కోసం విద్యుత్ బకాయిలను రద్దు చేశాము. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటిగా ఆ కార్యక్రమం చేశాము. అంతే కాకుండా, రాష్ట్రంలోని రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చెయ్యాలని ఆదేశించాము. ప్రభుత్వం ఈ చర్యలను తీసుకున్నా, ఇతర హామీలు ఇచ్చినా, రైతుల ఆత్మహత్యలు ఇంకా కొనసాగడం చాలా విషాదకరం. గత 14 రోజులుగా నివేదించబడిన ఆత్మహత్యల కేసులలో 47 కేసులు యదార్థమైనవని కనుక్కున్నాము. 14 ఇతర కేసులను దర్యాప్తు చేయడం అవుతున్నది.

ఉ.8.50

ఆత్మహత్యల దుర్ఘటన తక్షణ...........

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్దనరెడ్డి తదితరుల నుండి అంతరాయం )

ఇంత సీరియస్ ఇష్యూ మీద మాట్లేడప్పుడు ఈ విధంగా బిహేవ్ చేయడం మంచిది కాదు. చంద్రబాబునాయుడుగారూ, మీ సభ్యులను కొంచెం సంయమనం పాటించమని చెప్పండి.

ఆత్మహత్యల దుర్ఘటన తక్షణ చర్యగా కనిపించవచ్చును. అయితే అనేక అంశాల కారణంగా ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వరుసగా సంభవిస్తున్న అనావృష్టి పరిస్థితులు వంటి ప్రకృతి వైపరీత్యాలు, చీడలు సోకడం, ఏటేటా రుణాలు పెరిగిపోవడం ముఖ్యంగా అనిశ్చిత పరపతి రంగం నుండి రుణాలు పెరగడం, పర్యవసానంగా, కుటుంబ సభ్యులు సమాజంలో సాంఘిక అగౌరవానికి గురి కావడం, ఆర్థిక సహాయాలను బలవంతంగా వసూలు చేయడం, మానసికంగా గాయపర్చడం, ఫలితంగా సమాజం నుండి వేరుపడి పోవడం, బోరుబావులలో పెట్టిన పెట్టుబడులు విఫలం కావడం, ఆ తరువాత మరింత పైకాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టవలసిన అవసరం ఏర్పడటం, నాసిరకం విత్తనాలను, పురుగు మందులను సరఫరా చేయడం, గిట్టుబాటు

ధరలు లేకపోవడం, ఇటీవల కనిపించినట్లుగా ఉద్యానవన మొక్కలు విస్తృతంగా ఎండిపోవడం, వాణిజ్య బ్యాంకుల నుండి పరపతి సహాయం తగ్గిపోవడం, పంటల వైఫల్యాల వలన, నష్టాల వలన విశ్వసనీయమైన సమగ్ర వ్యవసాయ బీమా పథకాలు అందుబాటులో లేకపోవడం మున్నగునవి సదరు అంశాలలో చేరి ఉన్నాయి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాకుండా, క్షేత్ర స్వయం పోషకత్వ స్థాయిలను మెరుగుపర్చడానికి కూడా సాధ్యమైనంత త్వరగా ఈ విషయాలన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వం పూర్తిగా కృతనిశ్చయంతో ఉంది. ఈ విషాదకరమయిన ఆత్మహత్యలను నివారించడానికి ఇది ఒక్కటే పరిష్కార మార్గంగా ఉంది.

కూలంకషంగా పరిశీలించిన మీదట పై స్థాయి నుండి ప్రారంభించి ఏక కాలంలో అన్ని స్థాయిలలో ప్రభుత్వ చర్యను ప్రారంభించింది. అనేక చర్యలను ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం రైతులకు పూర్తిగా మద్దతు ఇస్తున్నదని నేను ఇప్పటికే విజ్ఞప్తి చేయడం జరిగింది. రైతులు, వారి కుటుంబ సభ్యులను ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరుతూ అన్ని రాజకీయ పార్టీలు ధీనావస్థలో ఉన్న రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. పార్టీలకు అతీతంగా సంయుక్తంగా చేసిన ఈ విజ్ఞాపన ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యానికి సానుకూలమైన సూచికగా ఉంది.

25-5-2004న జరిగిన మొదటి మంత్రివర్గ సమావేశంలో, ఈ అంశానికి సంబంధించి అన్ని కోణాల నుండి సమస్యను పరిశీలించి, దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఈ సమస్యకు సమగ్ర పరిష్కారం సూచించేందుకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

రూ.50,000/-ల సీలింగుతో ఆ తేదీ నాటికి ఉన్న అన్ని బకాయిలకు వన్ టైమ్ సెటిల్మెంట్ ప్యాకేజీని నిర్ణయించడం జరిగింది. వ్యవసాయ వ్యవస్థలను పునరుద్ధరించటానికి, బాధిత కుటుంబాలకు చెందిన వారి భవిష్యత్‌ను పరిరక్షించేందుకు సంబంధించిన కార్యక్రమాల కొరకు అదనంగా రూ. 1.00 లక్ష మొత్తాన్ని జాయింట్ అకౌంటులో ఉంచడమవుతుంది.

ఇవన్నీ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఇచ్చే రిలీఫ్ :

పిల్లలకు విద్య, గృహనిర్మాణం, పింఛను ప్రభుత్వ పథకాలలో ఆర్థిక మద్దతు వంటి సామాజిక ప్రయోజనాలను కల్పించి, అవసరమయితే అర్హతకు సంబంధించిన నియంత్రణలను కూడా తొలగించడమవుతున్నది.

ప్రతి జిల్లా కలెక్టరు కార్యాలయంలో టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను ఇప్పటికే ప్రారంభించడమయింది. ఇది సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తున్నది. ఈ హెల్ప్‌లైన్‌తో జిల్లా యంత్రాంగం ఎక్కువ సంఖ్యలో రైతులతో మాట్లాడుతున్నది. ఈ హెల్ప్‌లైన్ కేసుల వెనుక గల వాస్తవ కారణాలను ఎం .ఆర్.ఓ, సబ్ ఇన్‌స్పెక్టరుతో కూడిన బృందం పరిశీలిస్తున్నది. 1000 కంటే ఎక్కువగా కాల్స్ వస్తున్నాయి. వాటికి సమాధానం ఇవ్వడం జరుగుతున్నది.

వివిధ స్టేకు హోల్డర్లను అనగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, బ్యాంకర్లు, రైతు సంస్థలు, ప్రతినిధులతో కలెక్టర్లు అఖిల పక్ష సమావేశాలను నిర్వహించడమయింది. ప్రజలలోని వివిధ వర్గాల నుండి సూచనలు చేయడాన్ని ప్రోత్సహించడమయింది. వీటి సంకలనం, ఫీడ్ బ్యాంక్ ఉప సంఘం చర్చలు, తుది సిఫారసులకు ఎంతగానో ఉపకరిస్తుంది.

రైతుల ఆత్మహత్యకు సంబంధించిన ప్రతి కేసును డివిజనల్ స్థాయి కమిటీ పరిశీలిస్తుంది. దీనిలో ఆర్.డి.ఓ., ఎస్‌డిపిఓ, ఎ.డి. వ్యవసాయం ఉంటారు.

దేశంలోని వివిధ భాగాలలో పెరిగిపోతున్న గ్రామీణ రుణ భారం ముఖ్యంగా రైతు వర్గంలో పెరుగుతున్న రుణ భారం ఈ దుస్థితికి మూల కారణం . దీనికి ఆంధ్రప్రదేశ్ మినహాయింపు కాదు. ఎందుకంటే ఇక్కడ మరింత ఎక్కువుగా ఉన్నాయి. ఇబ్బందులకు గురైన ప్రాంతాలలో ప్రయివేట్ రుణదాతలకు చెల్లించవలసి ఉన్న బకాయుల వసూళ్లను ఒక సీజనుకు మాత్రమే వాయిదా వేసే విషయం ప్రభుత్వ దృష్టిలో ఉంది.

దీనికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు వివిధ అభిప్రాయాలను వ్యక్తం చేశాయి. కొంత మంది అయితే డెట్ రిలీఫ్ యాక్ట్‌ను అమలు చేయమన్నారు. మరి కొంత మంది కనీసం ఒక సంవత్సరం పాటైనా రుణాల చెల్లింపుపై మారటోరియం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఈ ఆత్మహత్యలకు అతి ముఖ్యమైన కారణం ప్రయివేట్ మనీ లెండర్స్, వారు గట్టిగా వత్తిడి తీసుకొని రావడం వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయి, వాళ్లు ఆత్మాభిమానం చంపుకోలేక, అప్పు ఇచ్చిన వాళ్లకు జవాబు చెప్పుకోలేక ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి, కాబట్టి డెట్ రిలీఫ్ యాక్ట్ వర్తింప చేసి ఈ అప్పులను పూర్తిగా తొలగించే ప్రయత్నాలు చేయమని కోరడం జరిగింది. మరి కొన్ని పార్టీలు అయితే ఈ యాక్ట్‌ను వర్తింప చేయడం వల్ల రైతులు అప్పులు దొరక్క మరింత ఇబ్బంది పడతారు. ఇప్పటికీ గ్రామాల్లో వ్యవసాయ పనుల కొరకు ప్రయివేట్ మనీ లెండర్స్ నుండి బాగా సబ్‌స్టాన్షియల్‌గా పెట్టుబడులు వస్తున్నాయి, అటువంటప్పుడు ఈ డెట్ రిలీఫ్ యాక్ట్‌ను కనుక వర్తింపచేస్తే, ఈ పెట్టుబడులు పూర్తిగా ఎండిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి, ఈ యాక్ట్ కాకుండా ఒక సంవత్సరం పాటు మారటోరియం ఇవ్వండి, ఇంత లోపల పరిస్థితులు బాగుపడతాయి, ఈ సంవత్సరం వర్షాలు కూడా బాగానే కురిసేటట్లుగా ఉన్నాయి అని చెపుతున్నారు. ఇది కొంచెం సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి నేను సభ్యులను కోరుతున్నాను--ప్రయివేట్ మనీ లెండర్స్ అందరూ దోపిడీదారులు అనడానికి వీల్లేదు-- కాబట్టి దీని గురించి సభ్యులు సలహాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఋణదాతలకు చెల్లించవలసిన బకాయిల వసూళ్లు ఒక సీజన్ వాయిదా వేసే విషయం మాత్రం ప్రభుత్వ దృష్టిలో ఉంది.

రుణదాతలు అందరూ బాగా ధనవంతులు లేదా దోపిడిదారులు కారు. ఏ విధమైన చర్య చేపట్టినప్పటికీ, అది తాత్కాలికమైనదైనప్పటికీ, సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలి గాని సమస్యను పెంచేదిగా వుండరాదు. అందుకు తగిన శ్రద్ధ వహించాలి. ఈ విషయంలో మాకు సలహా ఇవ్వవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

వర్షపాతం తక్కువుగా ఉన్న ప్రాంతాల అభివృద్ధి కొరకు కొత్తగా శాఖను ఏర్పాటు చేయడం దీనికి సంబంధించిన కొత్త ప్రారంభ చర్య. అట్టి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం కొరకు దీనిని ఉద్దేశించడమయింది. వర్షపాతం తక్కువుగా ఉన్న జోన్లు లేదా ప్రాంతాలలో వర్షపాతాన్ని పెంపొదించడానికి సక్రమమైన సాంకేతిక సలహాననుసరించి శాస్త్రీయ పద్ధతిలో మేఘమథనాన్ని చేపట్టడమవుతుంది. పర్యావరణ భద్రతను కల్పించే దృష్టితో వ్యవసాయ బోరు బావులు విఫలం కాగల రిస్కుకు వర్తించటంతోపాటు రైతులకు సమగ్ర వైద్య బీమా కల్పించేందుకు బీమా కంపెనీలతో మేము చర్చలను ప్రారంభించడమయింది. అదే లక్ష్యంతో వ్యవసాయ పరపతికి సంబంధించి, తక్కువ వడ్డీ రేటుకు లభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. దానితోపాటు సంస్థాగత పరపతి వర్తించే పరిధిలోనికి సాధ్యమైనంత ఎక్కువ మంది రైతులను తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టడమవుతుంది. సమగ్ర పంటల బీమా ప్యాకేజీని కూడా ప్రభుత్వం రూపొందిస్తుంది.

ఇప్పటికే హార్టికల్చర్‌కు చెందిన పంటలు ఈ బీమా పథకంలో లేవు. కేవలం వరి, వేరుశనగ పంటలు తప్ప చాల పంటలు ఈ బీమా పరిధిలో లేవు. వచ్చినా కూడా ఆ బీమా సమగ్రంగా ఉండటం లేదు. ఎప్పుడైతే రైతు చేతికి పంట రాక నష్టపోతాడో, ఆ నష్టాన్ని భర్తీ చేసేందుకు బీమా పథకం వర్తింప చేసేటట్లుగా ఉండాలి. అదే విధంగా కోఆపరేటివ్ లోన్స్ లేని చోట ఈ బీమా పథకం వర్తింపచేసేటట్లు బీమా పనిచేయాలి. అందుకనే వీలైతే విలేజ్‌ను యూనిట్‌గా తీసుకునే ప్రయత్నం చేయాలి. వీటి

గురించి ఆలోచన చేస్తూ, సమగ్రమైన పంటల బీమా పథకాన్ని రూపొందించడానికి కేంద్రప్రభుత్వంతో మాట్లాడటం అయితేనేమి, మేము ఇక్కడి నుండి చేయవలసిన కార్యక్రమాలు చేయడం అయితేనేమి చాలా గట్టిగా చేస్తున్నాము. ఇందువల్ల ప్రస్తుతం ఉన్న లోటుపాట్లు సర్దుబాటు అవుతాయి. అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు మొదలైన వాటిని సమకూర్చేందుకు ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలను చేపడుతుంది.

ఉ.9.00

గౌరవనీయమైన ఈ శాసనసభ ఆంధ్రప్రదేశ్ ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబిస్తోంది. ఆత్మహత్య చేసుకోవాలని ఏ రైతూ స్వప్నంలో కూడా భావించడు. ఆంధ్రప్రదేశ్ యొక్క అభ్యున్నతి దిశలో పార్టీలకు అతీతంగా పాల్గొని, చర్యలను సూచించవలసిందిగా గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరి ఆరోగ్యం, శ్రేయస్సూ అన్నదాత అయిన రైతు యొక్క క్షేమం పైన ఆధార పడి ఉంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :– అధ్యక్షా, చర్చను ప్రవేశపెట్టారు. చర్చ అంతా కూడా, దయచేసి, విమర్శనాత్మకంగా కాకుండా, ఆరోపణలు చేయకుండా రైతులలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా జరగాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Yes, definitely it will be done.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, మన శాసనసభ దాదాపు ఆరంభంలోనే రాష్ట్రానికి, జాతికీ కూడా ఒక విపత్తుగా గుర్తించదగినట్టి ఘోరమైన ఆత్మహత్యల పట్ల, ఆ సమస్య పట్ల చర్చించవలసిరావడం చాలా బాధాకరం, దురదృష్టకరం. ఏమైనా మన రాష్ట్రానికి, మన ప్రజలకూ, అన్నదాతలైన మన రైతులు, సన్నకారు, చిన్నకారు రైతులు అనేక ఈతి బాధల ఫలితంగా జీవితంపై విరక్తి చెంది నిరాశా నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలే శరణ్య మనే నిర్ణయానికి రావడం జరుగుతోంది. ఇది వీరి కుటుంబాల వరకే పరిమితం కాదు. మన రాష్ట్రం, దేశవ్యాప్తంగా వారి సమస్యను బాధ్యతగా, సునిశితంగా, లోతుగా మానవీయ దృక్పథంతో విశ్లేషించి, పరిష్కార మార్గాన్ని మనమందరం కనుగొనడంతో బాటు ఈ ఆత్మహత్యలను నిరోధించడానికి, ఈ సమస్య శాశ్వతంగా తిరిగి రాకుండా ఉండటానికి ప్రయత్నించవలసిన సమయము, సందర్భమూ ఇది. ముఖ్యమంత్రి గారిచ్చిన స్టేట్‌మెంటులో వారే చెప్పినట్లు 'I appeal to each and every Hon'ble Member cutting across party lines to suggest measures and participate in the process of buildingup that Andhra Pradesh where no farmer would even dream of committing suicide. After all the health of well being of each one of us depends upon the well being of farmers" దీనిలో ఉన్న స్పిరిట్‌ను గురించి చెప్పాలంటే, ముఖ్యమంత్రి గారిని గాని, ఎవరినీ గాని నేను తప్పు పట్టడం లేదు. మనం దయచేసి మళ్లీ ఆలోచించుకోవాలి. ఇంతటి మానవీయమైన, మన రాష్ట్ర ప్రజా జీవితానికి సంబంధించి, మన రాజకీయాలకు మూలాధారమైనటువంటి, ప్రజాస్వామ్యానికి పునాది వంటి వ్యవసాయ సమస్య పైన స్టేట్‌మెంటు ఇచ్చేటప్పుడు ప్రతిపక్ష పార్టీల నిర్వాకమని, గత 10 సంవత్సరాల విధానాల ఫలితమని, మరొకటని, మరొకటని చులకనగా మాట్లాడే ప్రయత్నం, వేరే సమయంలో మాట్లాడేటప్పుడు – అంటే ఏ ప్రశ్నోత్తరాల సమయంలో చర్చించేటప్పుడు మాట్లాడుకుంటే భరించగలమేమో గాని, ఇంత హృదయ భారంతో చర్చించేటప్పుడు, చులకనగా మాట్లాడి, ప్రతిపక్షాలను సృజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వమని కోరడం బాగాలేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆ మాత్రం మనవి చేస్తాను తప్ప దీని పైన చర్చకు నేను సిద్ధంగా లేను. మనమము ఇప్పటికైనా ఇంత స్ఫూర్తితో పార్టీలకు అతీతంగా వాస్తవమైన సమస్యల పైన చర్చించి, సలహాలు, సూచనలను అందించి, ప్రభుత్వానికి సహాయపడటం తప్ప మరొక గత్యంతరం లేదు. అది మన కర్తవ్యం.

ప్రథమంగా వారు ఇచ్చిన లెక్కలలో మొదటిది, వారు చెప్పారు, తర్వాత ఇప్పుడు స్టేట్‌మెంటు వచ్చింది, నేనింకా పూర్తిగా చదవలేదు. 14 – 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పరిశీలించగా తేలినట్లు చాలా స్వల్పమైన లెక్కలు చెప్పారు.

ట్రెజరీ బెంచీల నుంచి ఒక గౌరవ సభ్యుడు :– 14 కాదు 47 అన్నాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :– సరే, 47 కావచ్చు, 57 కావచ్చు. మా దృష్టికి కూడా వచ్చింది. ఇందులో రహస్యమేమీ లేదు. ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో కలిపి 234 మంది రైతులు. 24 మంది చేనేత పారిశ్రామికులు. మొత్తం 258 మంది నిండు ప్రాణాలు బలిదానం చేశారు. ఆత్మహత్యలు చేసుకున్నారు. మొత్తం 258 మంది చనిపోగా అందులో 234 మంది రైతులు. మా కార్యాలయంలో జిల్లాల వారీగా పేర్లు, అంకెలు, రిమార్కులూ మా వద్ద ఉన్నాయి. కావాలంటే ప్రభుత్వానికి అందించడానికి సిద్ధంగా ఉన్నాము. సభ్యులకు కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నాము. మొత్తం 258 మంది మరణించారు. రోజూ 7 – 8 – 10 – 16 మంది మరణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది నిన్నటి లెక్క. ఈవేళ ఎంతమందో తెలియదు.

జిల్లాల వారీగా చదువుతాను. విజయనగరం – 1, విశాఖపట్నం – 1, తూర్పుగోదావరి – 3, పశ్చిమ గోదావరి – 6, కృష్ణా – 10, గుంటూరు – 22, ప్రకాశం – 5, నెల్లూరు – 13, చిత్తూరు – 10, కడప – 9, అనంతపూర్ – 18, కర్నూలు – 15, మహబూబునగరు – 18, రంగారెడ్డి – 6, మెదక్ – 13, నిజామాబాదు – 14, ఆదిలాబాదు – 3, కరీంనగర్ – 20, వరంగల్ – 20, ఖమ్మం – 10, నల్గొండ – 17.

ఈ విధంగా 234 మంది రైతులు చనిపోగా, ఇది కాక 24 మంది చేనేత కార్మికులు ఆకలి చావులకు తెగించిన పరిస్థితి. మా వద్ద మొత్తం 258 మంది పేర్లూ ఉన్నాయి. మీకు తెలియంది కాదు. తెలిసి అంకెలు తక్కువ చేసి చెప్పడం మంచిది కాదు.

శ్రీ కె. రోశయ్య :– అధ్యక్షా, ప్రభుత్వానికి అంకెలు దాచి పెట్టాలని గాని, వాస్తవాలు కప్పిపుచ్చాలని గాని లేదు. మీ వద్ద వివరాలు ఉంటే, అంకెలు, పేర్లు, ఊర్ల వివరాలుంటే తప్పకుండా పరిశీలన చేస్తాము. మాకు అందిన సమాచారం ఎప్పటికప్పుడు రోజు రోజుకు వచ్చింది. ముఖ్యమంత్రి గారు ఒకటే చెప్పారు. ఆరు నూరైనా సాయంత్రం 3 గంటలకు వివరాలు నాకు రావాలని అన్నారు. మీరు అంకెలు వివరాలు ఇస్తే పరిశీలిస్తాం. ఒకవేళ ఇంకా ఏమైనా ఎక్కువ ఉంటే వెరిఫై చేయడంలో తప్పు లేదు. వాస్తవాన్ని అంగీకరించడానికి ఎలాంటి భేషజం గాని, ఇంకోటి గాని లేవు. ప్రభుత్వమే ఒక ప్రకటన చేసింది. ఈ చర్చ తీసుకువచ్చింది వాస్తవ పరిస్థితిని చెప్పి మీ సహకారాలను తీసుకుని ఇంతకంటే మెరుగైన ఆలోచనలు చెబుతారని. ఈ పరిస్థితులను సరిదిద్దడానికి సభ సూచనలు చేస్తుందని ముందుకు వచ్చింది. అంతేగాని అంకెలు దాచి పెట్టాలని గాని, కావాలని లోఫిగర్సు చెప్పాలని గాని కాదు. ఇంకా వివరాలు ఉంటే పంపించండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :– స్పీకరు గారికి ఇచ్చాము, పరిశీలించండి. తీసుకోండి.

MR. SPEAKER: The statistics have been reached to me and the same have been passed on to the Government for its information.
ఉ 9 .10

వారు ఫిగర్స్ నాకు పంపారు . వాటిని ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది .

శ్రీ సిహెచ్ . రాజేశ్వర రావు ః దీనిపై విమర్శ కాదు . నేను ఎందుకు అన్నాను అంటే ప్రభుత్వం మాకు అంకెలు ఇవ్వాలి . ఏ సమాచారం పత్రికలలో, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇ జిపి వ్యవసాయ పెట్టుబడులకు ఆస్కారం ఇస్తూ ఇచ్చారో, దానికి

సంబంధించి వచ్చిన విమర్శలపై స్పందించి ఆ వివరాలు, అంకెలు తమరే ప్రవేశపెడితే బాగుండేది అనే ఉద్దేశ్యంతో అన్నాను తప్ప వేరే ఉద్దేశ్యం కాదు . ఏది ఏమైనా ఇది అపూర్వ మైన సంఘటన . అకస్మాత్తుగా సంభవించే భూకంపం వంటి ప్రకృతి వైపరీత్యాలు ప్రపంచవ్యాప్తంగా చూస్తున్నాము, అందులో కొన్ని వందలమంది చనిపోవడం లాంటిది కాదు . మానవలోపం వలన, రైతాంగం పట్ల రాష్ట్ర, కేంద్రప్రభుతాలు అనుసరించిన లోపభూయిష్టమైన విధానం చాలాకాలంగా వారిని విస్మరించడం, వాటి మధ్య సమన్వయం లేకపోవడం ఒకటయితే, వీటన్నింటికీ తోడుగా మీ అందరికీ తెలియంది కాదు . గత నాలుగు సంవత్సరాల నుండి అనావృష్టి పరిస్థితులు తీవ్రంగా రావడం, వరుసగా రావడం , దాని ఫలితంగా అప్పుల బారినపడ్డ రైతులు అప్పులు చెల్లించడానికి ఏ మాత్రం ఆత్మవిశ్వాసంతో ఆలోచించే పరిస్థితి లేకపోవడం, తిరిగి పెట్టుబడి పెట్టే పరిస్థితి రావడం అంతే కాదు, ఇందులో విశ్లేషణ చేస్తే అప్పుల వారి బాధ, వడ్డీలబరువు, దానికంటె మించి ఎప్పటికప్పుడు రైతు విరక్తి చెందడానికి, నిస్పృహకు గురికావడానికి కారణం అనావృష్టి పరిస్థితులకు గురికావడం కారణం . ఇటువంటి పరిస్థితులలో ఒకటి కాదు, రెండు కాదు కొన్ని సందర్భాలలో 8, 9 బోర్లు వేయించుకున్నారు . బోర్లలో నీరులేక, భూగర్భజలాలు అడుగంటిపోయి ఎన్ని బోర్లు వేసినా నీరు రావడంలేదు .

నీరు మీరు కార్యక్రమం చాలా ఉపయోగపడేది . ఒకసారి వర్షం కురిస్తే నీరు మీరు వేసిన తరువాత గత నాలుగు సంవత్సరాల నుండి ఏర్పడిన ఆనకట్టలు , వాటర్‌షెడ్ ఏర్పాట్లు, చెరువులలో పూడిక తీయడం , కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మన రాష్ట్రంలోనే కాదు, యావత్ భారతదేశాన్ని ఆశ్చర్య చకితులను చేసి నీరు నిల్వ ఉంచడానికి భూగర్భజలాలు చేర్చడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వినూత్నమైన కార్యక్రమం భారతదేశమే కాదు, యావత్ ప్రపంచం శ్లాఘించిన విషయం దయచేసి మర్చిపోవద్దు . అధ్యక్షా, ఈ సంవత్సరం కురిసే వర్షాల వలన చెరువులు నిండితే ఎంతమేరకు వాటర్‌షెడ్ కార్యక్రమాలు, నీరుమీరు కార్యక్రమాలద్వారా సత్ఫలితాలు ఇస్తున్నాము అనే విషయం వచ్చే ఒకటి రెండు సంవత్సరాలలో మీరు చూస్తారు, మనమంతా చూస్తాము . ఇది చర్చనీయాంశం కాదు, దీనిపై త్వరపడడం, ఉలికిపడడం ఈ సందర్భంగా మంచిదికాదని మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు చెప్పారు . అనేక కారణాలు ఉన్నాయి . కల్తీ పురుగుమందులు, కల్తీ ఎరువులు ఎన్నో రకాల ఈతిబాధల వలన రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు . ఆత్మహత్యలకు గురి కావడానికి వెనుక ఉన్న పరిస్థితులను పరిశీలించితే , ఈ రోజు ప్రభుత్వం మారింది, కొత్త ప్రభుత్వం వచ్చింది అంటే విశ్వాసంతో కొత్త ప్రభుత్వంతో సమస్య పరిష్కారం చేసుకోవచ్చు అని ఆత్మహత్యలకు పూనుకోకుండా ఉండాలి కదా! ఆత్మహత్య చేసుకునే వారికి కొత్తప్రభుత్వం, పాత ప్రభుత్వం అనే చర్చ అవసరం లేదు . వారి కుటుంబం వారు అనుభవిస్తున్న బాధలు, తక్షణం పరిష్కారం చేసుకోలేని బాధల వలన ఆత్మహత్యలు చేసుకుంటున్నారు తప్ప దీనిని రాజకీయంగా ఆలోచించడం గానీ, రాజకీయం చేసే ప్రయత్నం చేయడం గానీ ఎట్టి పరిస్థితులలో వారి ఆత్మలకు శాంతి కలిగించదు సరికదా, బ్రతికివున్న రైతులకు కూడా విస్మయం, విచారం కలిగించే పరిణామం . అధ్యక్షా, మీ అందరికీ తెలియంది కాదు . నూటికి 75 నుండి 80 శాతం మంది వ్యవసాయానికి సంబంధించి ప్రకృతిపైన ఆధారపడ్డారు . వర్షంగానీ, అనావృష్టి గానీ, సూర్యరశ్మిగానీ, భూమి గుణం గానీ, గాలి పరిస్థితి గానీ, ప్రకృతి వైపరీత్యాలు గానీ వీటన్నింటితో ప్రభావం కావడం వలన మనం ఎంత ప్రయత్నం చేసినా మానవ న్యాయానికి అతీతంగా ప్రకృతిపైన ఆధారపడే భారీ పరిశ్రమ . మీరు చెప్పినట్లుగా 65 శాతం కాదు ఇంకా 15 శాతం గ్రామీణ జీవనంలో రైతులతో భాగస్వాములుగా ఉండి సంప్రదాయ విధానాలలో 80 శాతం వరకు వ్యవసాయం పైన ఆధారపడి వున్నారు . అటువంటి భారతీయ జనాభాకు , ఆంధ్రదేశ ప్రజలకు వారి మనుగడకు ప్రధానమైన ఉత్పాదక శక్తి ఉత్పత్తి సాధనం వ్యవసాయం . దీనిపైన గత కొన్ని దశాబ్దాలుగా స్వాతంత్ర్యానంతరం నుండి ఇప్పటివరకు కాలక్రమేణా ప్రభుత్వాలకు ఉన్న శక్తిసామర్థ్యాలను దృష్టిలో పెట్టుకుని శ్రద్ధవహించడం, పెట్టుబడి పెట్టడం , జరిగింది . స్వాతంత్రానంతరం దీనికి ఒక సహజమైన దృష్టి ఉండేది . అది పాశ్చాత్యదృష్టి అని చెబితే కూడా తప్పు లేదు . వ్యవసాయం చేసేవాళ్లు అంతా ఏదో విద్యలేని విజ్ఞానం లేని, ఉత్పాదకత లేని పనికిరాని పరిశ్రమలో ఉంటారు ఎప్పటికయినా పట్టణాలే బాగుపడతాయని అన్నారు . పరిశ్రమల వలన ఉత్పత్తి పెరిగి గ్రామాలలో వారంతా పట్టణాలకు వస్తారు అని మూడు నాలుగు వందల సంవత్సరాల క్రింద యూరప్ వచ్చిన

ఇండస్ట్రియల్ రివల్యూషన్‌ను, ఆ చరిత్రను దృష్టిలో పెట్టుకుని గ్రామాల నుండి పట్టణాలకు ముఖ్యమైన పరిశ్రమలు ఒక రకమైన కాలం చెల్లిన మాంధాత కాలం పరిపాలన మనకు ఉండేది . ఇదంతా ఒక రకమైన అశ్రద్ధ వలన , ప్రాజెక్టుల నిర్మాణంలో నేను ఇక్కడ ఒక సాక్షిగా ఉన్నాను . 1952-58 లలో ఈ ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు నీరు ముఖ్యమైనది అని భావించారు నూటికి దాదాపు 90 శాతం వరకు సాగునీటి సౌకర్యం లేకుండా ఉంది, ఇటువంటి పరిస్థితిలో భూమికి నీరు అందించడానికి ప్రణాళికలు వేసి ప్రాజెక్టు నిర్మాణం చేస్తే తెలంగాణాలో కాకతీయ కెనాల్, చెరువులు, కుంటలు, రాయలసీమ మెట్టప్రాంతాలలో చెరువులురిపేర్ చేసే ఆలోచన లేకుండా , ఆలోచన ఉంటే డబ్బు శ్రద్ధ లేకుండా, ప్రాముఖ్యత ఇవ్వకుండా ఉండడం చేయడం వలన రెండు మూడు దశాబ్దాలుగా మనం ప్రారంభించిన చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం డబ్బు లేకపోవడం కావచ్చు, గత పాలకులకు వ్యవసాయం పట్ల ఉండవలసిన వాస్తవమైన, శాస్త్రీయమైన అవగాహన లేకపోవడమే . దేశంలోని అతి పెద్ద ప్రధానమైన వృత్తి పట్ల తగిన ఆసక్తి, అవగాహన లేకపోవడం మాత్రమే కాదు కృతనిశ్చయం లేకపోవడం కూడా ప్రధానకారణమని మనవి చేస్తున్నాను . ఈ రోజు శ్రీశైలం , నాగార్జునసాగర్ గత 30, 40 సంవత్సరాలుగా ప్రారంభించి చేస్తున్నారు, పూర్తి అయింది అని గుండెమీద చేయి వేసుకుని చెప్పగలుగుతామా ? ఇంకా అనేక ప్రాంతాలకు సాగునీరు , కాలువలు లేవు . గత పది సంవత్సరాల నుండి చూస్తే, తెలుగుదేశం ప్రభుత్వం తప్పు అంటారు . అంతకుముందు 19 సంవత్సరాలు తీసుకుంటే తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న 9, 10 సంవత్సరాలతో పోల్చిచూడండి, దీనిని రాజకీయంగా చూస్తే అవకాశం లేదు . ఎంత అభివృద్ధి సాధించినా తక్కువ, ఎంత చేసినా తక్కువే . ఇంతకుముందు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద 5 లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే, ఈరోజు రెండున్నర లక్షల ఎకరాలు మాత్రమే సాగు భూమి ఉన్నది .

ఉ.9.20

ప్రాజక్ట్ నిర్మాణం జరిగిన 20, 24 సంవత్సరాల వరకూ 2.5 లక్షల ఎకరాలు, అది కూడా కరీంనగర్ వరకూ వుంటే, ఈవాళ అది కరీంనగర్ దాటి వరంగల్ వచ్చి 6.50 లక్షలు, 7 లక్షల ఎకరాల మేరకు సాగులోకి వచ్చింది. అది తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మాత్రమే జరిగింది అనే ఉద్దేశ్యంతో నేను చెప్పడం లేదు. ఈవాళ మనం ప్రాజక్ట్‌లను విస్మరించి, నిర్లక్ష్యం చేసి, ఒదిలిపెట్టి, మరచిపోయి కూర్చున్న పరిస్థితులలో వాటి పైన దృష్టిని కేంద్రీకరించి ఎన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారో నా దగ్గర లెక్కలు వున్నాయి. అంతకు ముందు 10 సంవత్సరాలలో ఎంత వెచ్చించామో, అంతకంటే సరిగ్గా రెట్టింపు డబ్బు నీటి పారుదల మీద ఖర్చు పెట్టాము. కావాలంటే లెక్కలు చూసుకోండి, అందులో ఏ మాత్రమూ అనుమానం లేదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, 11.5 లక్షల ఎకరాల భూమి వివిధ ప్రాజక్ట్‌ల క్రింద అదనంగా సాగులోకి తేవడం జరిగింది. అంతే కాదు, 8 నుంచి 9 లక్షల ఎకరాల భూమి అభివృద్ధి కానిది, సాగులో లేనిదానిని సాగులోకి అదనంగా తెచ్చి, స్థిరీకరించడం, స్టెబిలైజ్ చేయడం జరిగింది. దానిపై నేను మరింతగా చర్చలోకి వెళ్లడం లేదు, రాజకీయం చేయడం లేదు. అంకెలను మాత్రమే చెబుతున్నాను. మనం సాధించిన అభివృద్ధి సరిపోలేదు. ఈవాళ మొత్తం సాగు భూమిలో .........

( అంతరాయం )

నేను ఆత్మహత్యల గురించే మాట్లాడుతున్నాను. " ఆత్మహత్యలకు సంబంధించి ఏమి నిర్వాకం చేసారని" ముఖ్యమంత్రిగారు ప్రశ్నించడంవల్ల నేను మాట్లాడుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): అధ్యక్షా, రాజేశ్వర రావు గారు చాలా అనుభవం వున్న వ్యక్తి. ఆయన సభను మిస్‌లీడ్ చేయడం, సభలో ఫాల్స్ ఫిగర్స్ చెప్పడం ధర్మంగా లేదు. గత 150 సంవత్సరాల చరిత్రలో డెల్టాలో ఎప్పుడూ నీరు లేకుండా పోలేదు. కాని గత 2 సంవత్సరాలుగా ఈ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నీరు లేక, సన్నకారు, చిన్నకారు రైతులు పంట పండక, చాలా దౌర్భాగ్యకరమైన పరిస్థితులలో వున్నారు. నాగార్జునసాగర్‌లో 30 సంవత్సరాలుగా ఎప్పుడూ నీరు లేకుండా పోలేదు. కాని ప్రభుత్వానికి దూరదృష్టి విధానాలు లేకపోవడం వల్ల గత 2 సంవత్సరాలుగా నాగార్జునసాగర్ ఆయకట్టకు నీరు రాలేదనే విషయాన్ని రాజేశ్వర రావు గారు మరచిపోయి ఉత్పత్తి పెరిగిపోయింది, లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చాయని చెప్పడం సరి కాదు. కొత్త ప్రాజక్ట్‌లకు శంకుస్థాపనలు జరిగాయే తప్ప కొత్తగా ప్రాజక్ట్‌లేవీ రాలేదు.

నీరు– మీరు వల్ల రు.1600 కోట్లు వృధా చేసారు, ఇంకుడు గుంతలు పేరుతో రు.190 కోట్లు వృధా చేసారు. భూగర్భ జలాలు పెరుగుతాయని, మంచి నీటి సమస్య, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని మీ ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం ఏమీ పెరగలేదు. పెద్దలు రాజేశ్వర రావు గారు సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు, ఇది ధర్మంగా లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, మిత్రులు వెంకటరెడ్డిగారు వాస్తవాలను చూసుకొని మాట్లాడితే చాలా సంతోషం.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, భూగర్భ జలాల గురించి, పార్టీల ఆధ్వర్యంలో వుండే ప్రభుత్వాల లోపాల వల్ల జరిగినవి అంకెలు చూపెట్టి చర్చించాలి కాని భూగర్భ జలాలు లోపలకి పోయాయి, పాతాళంలోకి పోయాయి, చెరువులు నిండలేదు, దానికి ఫలానా రాజకీయం కారణమని మాట్లాడితే సమాధానం చెప్పడానికి నేను అంత సమర్థుడిని కాదు. గత 3, 4 సంవత్సరాలలో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యాల వల్ల నిజంగా ఎంతటి బాధాకరమైనదో ఆలోచించాలి, ఎంతో లోతుకు భూగర్భ జలాలు పోయాయి. 50, 100 అడుగుల లోతులో నీరు వచ్చే ప్రాంతాలలో ఈవాళ 950 అడుగులు, 1000 అడుగుల లోతు బోర్లు వేసుకున్నప్పటికీ నీరు రావడం లేదు. బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేసుకునే వారికి, మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం చేసుకునే వారికీ అది మినహా మరో మార్గం లేదు. పట్టణాలకు వెళ్లి పరిశ్రమలలో ఉద్యోగాలు సంపాదించుకునే కాలం కాదు.

అటువంటప్పుడు విస్మయం చెందడం, నిస్పృహ చెందడం సహజమని మనం చెబుతున్నా, అంతకంటే దూరం వెళ్లి ఆ వర్షాలు కురవకపోవడానికి ప్రకృతి వైపరీత్యాలు రావడానికి రాజకీయ పార్టీలు, మంత్రులూ, ముఖ్యమంత్రులూ కారణమని మాట్లాడితే దాని గురించి నేను ఏమీ సమాధానం చెప్పే అవసరం లేదు.

అధ్యక్షా, అంతే కాదు, మన ప్రయత్నాలలో – 'మనం' అనే చెబుతున్నాను సుమా, నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. ఏ పార్టీ వారైనా ఈ దేశం రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మనం వ్యవసాయం గురించి చేసిన బాధ్యతలు ఏమిటి ? మరీ 1989–90 దాకా భారత దేశానికి వ్యవసాయ కమీషన్ అంటూ లేదు. వ్యవసాయంపై సమగ్రమైన అవగాహనను కల్పించడానికి వ్యవసాయ సమస్యలు ఏమైతే వున్నాయో, వాటిని అర్థం చేసుకోవడానికి ఈ దేశాన్ని అతి ప్రధానమైన గుర్తింపులోకి తేవడానికి, దానికి సంబంధించిన భూమి, భూసార సంరక్షణ కావచ్చు, దానికి సంబంధించిన వాటర్‌షెడ్ నిర్మాణం కావచ్చు, భూగర్భ జలాలను పెంచే ప్రయత్నం కావచ్చు. గత 5, 6 ఏళ్ల నుంచి వాటర్ షెడ్ కాన్‌సెప్ట్ వచ్చింది. అది వచ్చిన మరునాటి నుంచే మనం చేపడుతున్నాము.

ఆంధ్ర దేశంలో పెద్దఎత్తున చేపడుతున్నాము.  అయినా చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లుగా గత 50 సంవత్సరాల నుంచీ ఏ బృహత్తర కార్యక్రమాలనైనా మనం చేసి వుంటే ఎంతటి అనావృష్టి అయినా మనల్ని ఇబ్బంది పెట్టకుండా వుండి మనం విజయవంతంగా ముందుకు పోయి వుండేవారమో, ఆ దూరదృష్టి లేకపోవడంవల్ల ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అటువంటి అవసరమైన కార్యక్రమాలకు పూనుకోలేదు.  భూమి, నీరు, వ్యవసాయ యాజమాన్య పద్ధతుల గురించి  ఒక సమగ్రమైన ఆలోచనా విధానం రూపొందించాలి.

1975లో వచ్చిన గ్రీన్ రివల్యూషన్ చాలా మంచిది.  చాలా మంచి ఫలితాలు వచ్చాయి.  వ్యవసాయోత్పత్తి 3 రెట్లు, 4 రెట్లు పెంచింది.  సంతోషం.  కాని దాని ద్వారా మనకు మరో అరిష్టం వచ్చింది.  అది మీకు తెలియంది కాదు.  క్రిమిసంహారక మందుల ఉపయోగం కాని, వ్యవసాయ ఎరువుల ఉపయోగం కాని, దానికి కావలసిన శాస్త్రీయమైన అవగాహన కాని లేకుండా, అదే పనిగా రసాయనిక ఎరువులు, యూరియా, క్రిమిసంహారక మందులు పత్తి, మిర్చి వంటి పంటలకు 20, 30 పర్యాయాలు అదే పనిగా బాగా విపరీతమైన ధరలు పెట్టి కొని కొట్టడం, ఆ విధంగా వ్యవసాయాన్ని మనంతట మనం పాడు చేసుకోవడం, విపరీతమైన ఖర్చులు పెట్టుకోవడం, అలాగే ఉత్పత్తి పడిపోవడం, పెరిగిన ఉత్పత్తి కూడా చూస్తే, గిట్టుబాటు ధరలు లేకపోవడం జరిగింది.

అయితే విస్తరణాధికారులు చేస్తున్న పనేమిటి ?  ఎన్ని లక్షల ఎకరాలలో ఎంత ఉత్పత్తి పెంచారు, ఎంతమేరకు ఆధునిక యాజమాన్యాన్ని ప్రవేశపెట్టారు అని అవగాహనతో పరిశీలిస్తే నేను మనవి చేసినట్లుగా చాలా సుదీర్ఘకాలంగా వ్యవసాయాన్ని మనం నిర్లక్ష్యం చేస్తూ వచ్చాము.  ప్రతి సంవత్సరమూ ఆ విధంగా చేస్తూ వచ్చాము కాబట్టి ఈవాళ ఆ విధంగా పెరిగిపోతోంది.  రైతుల మనసులలో ఇవన్నీ నాటుకొనిపోయి వున్నాయి.  అధ్యక్షా, గిట్టుబాటు ధరల గురించి ముఖ్యమంత్రిగారు పెద్దగా చెప్పలేదు ఈవాళ రైతుల పరిస్థితి "Last straw in the Camels' battle"  అనే విధంగా వుంది.  చివరకి వారు చనిపోవడానికి కారణం ఏమిటంటే, కాస్తో, కూస్తో పండించి మార్కెట్‌కు వెళితే వారికి గిట్టుబాటు ధరలు రావు.  గిట్టుబాటు ధరలు ప్రభుత్వాలు చేసే పని కాదు.  అది ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వమూ చేసేది కాదు.  కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన  ' అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ కమీషన్ ' ఒకటి వుంది.  దాని చరిత్ర గురించి చెప్పాలంటే, బాధాకరమే కాదు, దుఃఖానికి కూడా దారి తీస్తుంది.

కేంద్ర ప్రభుత్వం 45 ఏళ్ల క్రిందట' అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ కమీషన్ 'ను ఎందుకు ఏర్పాటు చేసారంటే, రైతుల దగ్గర చౌకగా ధాన్యాన్ని కాని, పప్పు ధాన్యాలను కాని కొని, పట్టణ ప్రాంతాలలో వుండే మధ్యతరగతి వారు, కార్మికులు, ప్రభుత్వోద్యోగులు ఆకలి చావులకు గురి కాకూడదని, వారికి ధరలు పెరగకూడదని, వారికి ధరలు పెరిగితే ప్రభుత్వం బొక్కసం నుంచి జీతాలు ఇవ్వవలసి వస్తుందని, సాధ్యమైనంత చౌకగా పట్టణ ప్రాంతాలకు ఈ సరుకులను సరఫరా చేయడానికి మాత్రమే ఈ' అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ కమీషన్ ' ఉద్దేశించబడింది తప్ప ఈవాల్టికీ దాని విధానంలో మార్పు రాలేదు.

నిజంగానే 30 ఏళ్ల నాడో, 40 ఏళ్ల నాడో ఆ కమిషన్‌కు సక్రమంగా పని చేసే సదుద్దేశ్యాలే వుండి వుంటే, ఈవాళ ఈ పరిణామాలు వచ్చేవి కానే కాదు.  వరి కాని, గోధుమలు కాని, పప్పుధాన్యాలు కాని మిర్చి కాని, పసుపు కాని, ఈ ఉత్పత్తులు వేటికీ గిట్టుబాటు ధరలు లేవు.  పెట్టుబడి ఎంత, ఎరువు ఎంత పడుతుంది, ఎంత మానవ శ్రమ వెచ్చించబడుతుంది, వారికి జీతభత్యాలు ఎంత ఇవన్నీ కూడా లెక్కలోకి తీసుకోవడంలో చాలా తప్పుగా తీసుంటున్నారు.  25 నుంచి 45 శాతం మేరకు వారు నిర్ణయించిన అంకెలలో రైతులకు వ్యతిరేకమైనవే.  రైతులకు రావలసిన పెట్టుబడులు రాకుండా వుంటే, ప్రభుత్వానికి సులభంగా వుండడానికి, కొనుగోలు చేసే వారికి లాభం చేకూరడానికి ఉద్దేశించబడిన పద్ధతులలో మాత్రమే మినిమమ్ సపోర్ట్ ప్రైస్ విషయంలో ఈ' అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ కమీషన్ ' పనిచేస్తోంది.

ఉ.9.30

ఆ సపోర్ట్ ప్రైస్‌కి కొంటున్నారా? ఏ ప్రభుత్వానికయినా ఉన్నాయా అంటే కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాని ఎవరికయినా ఉంటే బడ్జెట్ పరిస్థితి తెలియనిది కాదు. కార్పొరేషన్ పెట్టి గిడ్డంగులు కట్టించి కొనుగోలు చేసి స్టోరేజ్ చేయడానికికాని కోల్డ్ స్టోరేజ్ చేయడానికికాని రైతులకు వెసులుబాటు కల్పించి వారికి ఇష్టం వచ్చినప్పుడు అమ్ముకునే పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలనే పద్ధతి పెట్టడంవల్ల ప్రభుత్వానికి కొనుగోలు చేసే శక్తి పూర్తిగా తగ్గిపోయింది. పండించిన పంటలోరెండు శాతం మాత్రమే అది కూడా కొన్ని వారాల వరకు మాత్రమే దాచుకోవడానికి వీలుంది. ప్రభుత్వం ధరకు చెల్లించాలంటే ప్రభుత్వానికి డబ్బు లేదు. కార్పొరేషన్‌వారి దగ్గర డబ్బు లేదు 5000 టన్నులు కొనమంటే 500 టన్నులు కొనుగోలు చేసి డబ్బు లేకపోవడంవల్ల వారు చేయలేకపోతున్నారు. దీనికి పరిష్కారం ప్రపంచ మార్కెట్ వ్యవస్థ వస్తోంది. మార్కెట్ సంబంధం ఏర్పడినా డబ్ల్యు.టి.వొ ఫలితంగా కార్పొరేషన్ కారణంగా ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ తప్పించుకుంటూ మనం ధరను జాగ్రత్తగా కంట్రోల్ చేయవలసిన అవసరం వచ్చింది. మన రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలి. ఇతర రాష్ట్రాలతో, ఇతర దేశాలతో పోటీ తెచ్చుకోవాలి. రైతుకు ఆత్మరక్షణ కావాలి. ఇవన్నీ వ్యవసాయ ఆర్థిక విధానాల్లో అనేకనేక ఆటుపోట్లు వస్తూఉంటే దానిని పరిశీలించి సంస్కరించి పరిష్కారం చేసే భాధ్యత కేంద్ర ప్రభుత్వంలో కానీ, రాష్ట్ర ప్రభుత్వంలో కానీ అది ఒక ప్రధానమయిన రాష్ట్రసమస్యగా అన్నీ చేసి తీరాల్సిందే. దాని కోసం ఎంతయినా పాటుపడవలసిందేఅనే పద్ధతిలోచేయడంవల్ల ఈ రోజు ఈ పరిస్థితి.....

( అంతరాయం )

శ్రీ కె. వీరభద్రస్వామి(విజయనగరం): అధ్యక్షా, ఇంకా చాలా మాట్లాడవలసినవారున్నారు....

మిస్టర్ స్పీకర్ : వారు సీనియర్ సభ్యులు, వారికి తెలుసు. మీరు కూర్చోండి...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: ముఖ్యమంత్రి గారు ఆ సమస్యలపైన రాజకీయ కారణాలు తప్ప మిగతావి చక్కగా చెప్పారు. మొదటిది ప్రకృతి వైపరీత్యం, రెండవది వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, మూడవది ధరావరల వ్యవస్థ. పంటలు పండించిన తరువాత వచ్చేవి అంటే మిర్చి, పత్తి మొదలైనవి. గత రెండు, మూడు సంవత్సరాలనాడు ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రకాశం, గుంటూరు, ఇతర ప్రాంతాలలో కూడా ప్రభుత్వం స్పందించి చేయవలసింది చేసింది. ఏ ప్రభుత్వం అయినా కూడా ఈ విధంగా ఆత్మహత్యలు మొదలైనవి చేసుకుంటే ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టి వారికి నష్టపరిహారం చెల్లిస్తుంది. మేము ప్రతిపక్షంలో ఉండి ఇలా అంటే వారు ఏమి అనుకున్నా ఏమీ లేదు. వేరే ఎవరయినా అనుకుంటే అది పొరపాటు.

మహాత్మా గాంధి చెప్పినట్లు వారి పరిసరాలు మార్చి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మార్చి, నీటివనరులు, రోడ్లు, గిట్టుబాటుధరలు ఈ సౌకర్యాలు సమకూర్చి వారి వారి స్వంత కాళ్ల మీద నిలబడి స్వావలంభన సాధనని అనుసరిస్తూ గ్రామీణాభివృద్ధికి పాటుపడితే వారి దగ్గర నుండి పన్నులు వసూలు చేసే అవకాశం ఉంది కానీ అలాంటి పద్ధతిలో ఈరోజు మన పాలసీలోమన కార్యక్రమాలు జరగడంలేదు , ఏ రాష్ట్రంలోనుంచి ప్రభుత్వం వస్తే అప్పటికప్పుడు రైతు కష్టాలు అర్థం చేసుకొని నీరూమీరూ పెట్టడం రైతులకు వనరులు, సబ్సిడి ఇవ్వడం, ఎరువులకు సబ్సిడి ఇవ్వడం, మార్కెట్‌లో కొనుగోలు చేయడం, ఆ సీజన్‌లో ఆ ప్రత్యేక ధాన్యానికి ప్రత్యేకమయిన రక్షణ కల్పించి ఆ రైతులను ఆదుకోవడం జరిగిందితప్ప అంతకన్నా మించి సువిశాలమయిన భాధ్యతగా ఏ సిద్ధాంతరీత్యా జరిగేది లేదు. ఇదంతా మూల కారణం. మంత్రిగారు రెండు చర్యలు ప్రకటించారు. 1) ఫైర్ ఫైట్. ఆపత్తుల్లో ఉన్న రైతాంగాన్ని వారు, వీరు అందరూ సమిష్టిగా ఆదుకొని రోజూ పెరుగుతున్న ఈ పరిణామాన్ని ఆత్మాహుతి పరిస్థితిని అరికట్టేవిధంగా సుదీర్ఘమయిన బాధ్యతగా ప్రయత్నించవలసిన అవసరం ఉంది.మంత్రిగారు పునరావాసం కొరకు రు.50,,000

తక్షణ అప్పులు ఉన్నాయో వాటిని కమిటి వేసి చెల్లించాలన్నారు. ఒక లక్ష రూపాయలు యంఆర్ఓ., యండిఓ అధికారుల బాధ్యతతో బ్యాంకులో పెట్టి తిరిగి వ్యవసాయం అభివృద్ధి చేసుకోవడానికి ప్రయత్నం చేస్తామన్నారు.

నా అభిప్రాయం ప్రకారం ఇది ఏ మాత్రమూ తక్కువ మొత్తం కాదు. వారు ఎన్నికల ముందు రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పవచ్చు, రెండు, మూడు, నాలుగు లక్షల రూపాయలు ఆత్మహత్య చేసుకున్న వారికి ఇస్తామని పత్రికలలో చూసాము. ఇది కూడా పరిష్కారం కాదు. యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించాలి. వారికి ఇచ్చే అప్పులు మన బ్యాంకుల ద్వారా కానీ, ఇతరత్రాకానీ, ఏ మోతాదులో వారికి ఆ నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకుంటామో అనేది ఆలోచించాలి. 15 రోజులు అయింది. రోజులు గడుస్తూనే ఉన్నాయి. మొదటి ఆత్మహత్య మా నియోజకవర్గంలో జరిగింది. అక్కడికి నేను స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. ఇప్పటికీ వారికి నష్టపరిహారం అందలేదు . యుద్ధప్రాతిపదికన వారికి రు.10,000 చెక్ అందచేసాను. కానీ అది వారికి సరిపోదు. వారికి ఇచ్చినట్లు లేదు. ఈ రోజు ఎంతోమంది చనిపోయినా వారికి ప్రభుత్వం తరఫున పత్రికా ప్రకటనలు తప్ప ఉత్తర్వు ఇచ్చినట్లు నాకు కనబడలేదు. ఉత్తర్వు జారీ చేసి, అధికారం కల్పించి డబ్బు కేటాయిస్తే బాగుంటుంది. ఈనాడు 200, 300 మంది చనిపోతే ఇందులో కనీసం 200 మందికయినా ఆయా జిల్లాలో డబ్బు వచ్చింది, బ్యాంకులో పెట్టుకున్నారు, కౌన్సిలింగ్ చేస్తున్నారు, పరిశీలిస్తున్నారు, తక్షణం అప్పులు తీసివేస్తున్నారు, అభివృద్ధి కొరకు ప్రయత్నం చేస్తున్నారుఅనే ఆత్మవిశ్వాసం కలిగే విధంగా చేయాలి. దీనికి రు.100 కోట్లు అవసరం కాదు.రు.5కోట్లు, 10 కోట్లు, 20 కోట్లు కావచ్చు, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రమూ జాప్యం చేయకుండా ముందుకు వెళ్లాలి.

జాప్యం జరిగితే దీనివల్ల మరింత నిస్పృహ, నిరుత్సాహం కలిగి ఎవరి మీద విశ్వాసం లేకుండా పోతుంది. మనం అంతా కౌన్సిలింగ్ చేయాలి సోదరులారా, సోదరీమణులారా ఆత్మహత్యచేసుకోవద్దు, ఆత్మహత్య వల్ల మీ కుటుంబాలకు దూరం అవుతారు, రాష్ట్రానికి అప్రతిష్టపాలుఅనే ఉపన్యాసాలు చేస్తే అర్థమయ్యే సమస్య కాదు. నిజమయిన మెటీరియల్ హెల్ప్ ఇచ్చి ఉంటే ఈ రోజు కొంత మార్పు వచ్చేది. ఇప్పటికి ఎంత మందికి ఇచ్చారో వారు చెప్పగలరా? వారి స్టేట్‌మెంట్‌లో లేదే, వారిని ఈ విషయాలు చెప్పమనండి.

శ్రీ కె. వీరభద్రస్వామిః ఈరోజు ముఖ్యమంత్రిగారు ఎన్నో కార్యక్రమాలు చేయాలనే చిత్తశుద్ధితోఉన్నారు. గత ప్రభుత్వానికి సూచనలు ఇచ్చి ఉంటే ఇన్ని ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు....

మిస్టర్ స్పీకర్ః వారు చెబుతున్నారు, మీరు కూర్చోండి. You have not been allowed. Please sit down.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః ఒక బాధ్యతగా విశ్లేషణ చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రిగారు స్వయంగా అనేక కారణాలు చెప్పిన తరువాత కూడా విశ్లేషణ చేసుకుంటే ఏదో ఒక ఏకాభిప్రాయంతో ఒక కంఠంతో ......

MR. SPEAKER: Members are looking forward to you to make some suggestions.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః ముక్తకంఠంతో ఈ రాష్ట్రరైతాంగానికి ఒక అభయ హస్తాన్ని అందించవలసిన ఈ సమయంలో ఈ చర్చలు అంతగా ఉపయోగపడవుకానీ, శాంతియుతంగా ఒకరిని ఒకరు అర్థం చేసుకొని స్పష్టమయిన ప్రణాళిక చేసుకొని దానిని ఒక ప్యాకేజ్ చేసి ప్రజలకు అందచేస్తే భలే ప్రభుత్వంఅని, ప్రతిపక్షాల సహకారం తీసుకొని సభ ఏకోన్ముఖంగా నిర్ణయించింది అంటారు. ఈ ప్యాకేజ్‌లో కోఆపరేటివ్ బ్యాంకులు సహకరిస్తున్నాయి, వాటితో ఇబ్బంది లేకుండా చర్చించారు. అలాగే ప్రైవేట్

వారితో యాజమాన్యాలతో ఏ విధంగా ఆరు నెలలు, ఒక సంవత్సరం వాయిదా వేయాలో, స్థానిక అధికారుల ద్వారా బాధ్యతగల పెద్ద మనుషుల ద్వారా ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై వత్తిడి చేసి వారు ఎలా సహకరించాలో ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు.
ఉ.9.40

ఒక మంచి ప్యాకేజీ ఇచ్చారనే సందేశం, ఈ శాసనసభ ద్వారా రైతాంగానికి అందించే సమయం ఇది. ఆ ప్యాకేజీ ఏమిటో, ఎప్పుడు చెల్లిస్తారో, ఎంత త్వరలో చెల్లిస్తారన్న విషయాలు దృష్టికి తీసుకువస్తాను. తాత్కాలిక చర్యలే కాకుండా, దీర్ఘ కాలిక చర్యల గురించి చర్చించేందుకు మళ్లీ బడ్జెటు సమావేశాల్లో సమావేశం కాబోతున్నాం. అప్పుడు అన్ని విధాల చర్చిద్దాం. మీరు, గత ప్రభుత్వం సరిగా పని చేయలేదని, యుద్ధ ప్రాతిపదికపై 50వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజక్టుల నిర్మాణం చేపడతామని సాహసోపేతమైన చర్యలు తీసుకొంటున్నారు. అటువంటి చర్యలు తీసుకొంటే, మిమ్మల్ని అభినందిస్తాము. మనకు కావాల్సింది రాష్ట్ర సత్వరాభివృద్ధి. సర్వతోముఖాభివృద్ధి. దానికి గాను సాధ్యాసాధ్యాలు గమనించి రాజకీయ రంగులు పులమకుండా, ప్రజా సేవలో ముందడుగు వేసే ప్రయత్నం చేస్తే, తప్పకుండా మేము చేదోడువాదోడుగా ఉండి, నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తూ ఈ ప్రభుత్వాన్ని బలపరుస్తాము. ప్రతి విషయంలో వ్యతిరేకించమని తెలియజేస్తున్నాను. యుద్ధప్రాతిపదికపై ఒక కంప్యాక్ట్ నిర్ణయం చేసి, ఈ సభ సమావేశాలు ముగిసేలోపు, రాష్ట్రానికి మంచి సందేశం పంపించాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్(కర్నూలు) :- అధ్యక్షా, ఒక సీరియస్ అంశంపై చర్చ చేస్తున్నాం. తెలుగుదేశం పార్టీ పది సంవత్సరాలుగా అధికారంలో ఉంది. వారి తరపున సీనియర్ శాసనసభ్యులు శ్రీ రాజేశ్వరరావు గారు మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడిన సందర్భంలో, 60,70 శాతం ఈ ఆత్మహత్యలకు నష్టపరిహారం పరిష్కారం కాదనే అర్థం వచేట్లు మాట్లాడారు. ఇటు వచ్చిన తరువాత మళ్లీ ట్యూన్ మారింది. స్పష్టంగా మాకు కావాల్సిందేమంటే, ఏదైతే ప్యాకేజీ ప్రభుత్వం ఇస్తున్నదో, దానికి తెలుగు దేశం పార్టీ వారు సపోర్టు చేస్తున్నారా? లేదా? లేకపోతే, నష్టపరిహారమే పరిష్కారం కాదు కాదన్నదే వారి అభిప్రాయమా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ముఖ్యమంత్రి గారు సమగ్రమైన ప్యాకేజీ ఏదో మనవి చేస్తే, ఇంత ఆలస్యం అక్కరలేదు. వారు చెప్పిన ప్యాకేజీ గురించి పత్రికల్లో చూశాం. ప్రజలకు తెలుసు. సమగ్రమైన ప్యాకేజీ ప్రకటించండి. దీనిపై మా అభిప్రాయం చెపుతాము. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకొనే ప్రతి చర్య సమర్ధనీయమైంది. సహకరించడానికే ఉంది తప్ప, వ్యతిరేకమైన దానిపై రెండో విధమైన అభిప్రాయం లేదని మనవి చేస్తున్నాను.

HON'BLE SPEAKER: In clarifications, he will reply.

•శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి (హన్మకొండ):-నేను ఈ సభకి మొట్టమొదటిసారిగా ఎన్నికై వచ్చి మాట్లాడుతున్నాను. సీనియర్ శాసనసభ్యులు, ముఖ్యమంత్రి గారు, మాజీ ముఖ్యమంత్రి గారు, బాగా అనుభవమున్న రాజేశ్వరరావుగారి లాంటివారు ఇక్కడ ఉన్నారు. సభ ప్రారంభంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు , వారేమి చెపుతారో వినసీయకుండా కొంత మంది సభ్యులు అడ్డుతగలడం వల్ల ఏర్పడుతున్న పరిస్థితి నాకు బాగా అనిపించ లేదు. నేను వయస్సులో పెద్దవాడిని. నాకు 70 సంవత్సరాల వయస్సు ఉంది. కానీ ఈ సభకి మాత్రం నేను పసిపిల్లవాడిని. ముఖ్యమంత్రి గారు! తెలంగాణా రాష్ట్ర సమితి ప్రారంభం నుండి ఏ భూములకు, ఏ తెలంగాణా ప్రాంతానికి ప్రాజక్టు నీరు రాలేదో, కాలువల నీరు రాలేదో, అన్యాయం జరిగిందో ఆ ప్రాంత రైతాంగానికి, మరియు రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశాము. రాజశేఖరరెడ్డి గారు....... క్షమించాలి, రాజశేఖరరెడ్డి గారు అని పేరుతో

• An asterisk befor the name indicates confirmation by the Member

సంబోధించాను. గౌరవ ముఖ్యమంత్రి గారు గత 5 సంవత్సరాల నుంచి ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు. అలాగే వారు అధికారంలోకి రాగానే అమలు చేశారు. దానికి వారిని అభినందిస్తున్నాను. కరెంటు బకాయిలు రద్దు చేశారు. ఇది రైతాంగానికి కొంత ఉపశమనం కల్గించింది. అందువల్ల రైతాంగం తరఫున, మా పార్టీ తరఫున ముఖ్యమంత్రి గార్ని అభినందిస్తున్నాను. రైతుల ఆత్మహత్యల పర్వం కొనసాగుతోంది. దానికి రెండు విధాల చర్యలు తీసుకోవాలి. ఒకటి తాత్కాలిక ఉపశమనం. రెండవది, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలి. తాత్కాలిక ఉపశమనం విషయంలో అన్ని పార్టీల వారు, నిన్నటి వరకు ఓట్ల కోసం తిట్టుకొని, కొట్టుకొన్న వారం అంతా కలిసి, గ్రామాల్లోని రైతుల దగ్గరకు వెళ్లి, అక్కడ ఉన్న సాంఘిక సంస్థలతోనూ, అందరితో కలిసి ఒక వేదికపై నుండి ' చచ్చి సాధించేది ఏందిరాభై ' నీవు చస్తే నీ పిల్లలు ఆగమైపోతారు, అనాథలైపోతారు. మొగోడివైతే, ధైర్యం ఉంటే, బ్రతికి సాధించాలని ధైర్యం చెప్పాలి. ఈ ప్రభుత్వం ఆదుకొంటుందని హామీ ఇవ్వాలి. ఈ మెసేజ్ జనాల్లోకి వెళ్లాలి. కానీ వెళ్లడం లేదు. పత్రికల్లో వస్తున్న మాట వాస్తవం. అన్ని పార్టీల వారు చెప్పినా, ఆ మెసేజీ గ్రామాల్లోని ప్రజల దగ్గకరకు వెళ్లడం లేదు. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెపుతున్నప్పటికీ, రేడియో సమాచార రంగం వారు ఈ విషయమై ' ఒల్లని మొగుడికి చద్దికట్టినట్లు' చిన్న చూపు చూస్తున్నారు. 80 శాతం ప్రజలు వ్యవసాయాన్ని జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నారు. రేడియోలో వార్తలన్నీ చదివిన తరువాత, క్రికెట్ గురించి ఆయా దేశాల వారు చేసిన స్కోర్ వివరాలన్నీ చెప్పిన తరువాత, చివర్లో ' వాతవరణం పొడిగా ఉంది' అని చెపుతారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో పెంచాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. రైతాంగాన్ని, మీరు చావకండి, సభ్య సమాజం మిమ్మల్ని కాపాడుతుందని చెప్పే సందేశాన్ని రేడియో, టీవిల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. గ్రామాల్లో, గ్రామసభల్లో తక్షణమే సంబంధిత చర్యలు తీసుకోవాలి.

చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు సంతోషం. ఏ అప్పుల కారణంగా రైతులు చనిపోతున్నారో గమనించాలి. రైతులు అప్పుల పాలు కావడానికి కారణం ప్రభుత్వం విధానాలేనని చెప్పక తప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లనే రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు గిట్టుబాటుధర లేక, సాగునీటి సౌకర్యాలు లేక, కరెంటు కోత వల్ల అనేక రకాలైన అవస్థలు రైతులు పడుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముఖ్యమంత్రి గార్కి, మీ ద్వారా మనవిచేసేది ఏమంటే, ధైర్యంగా ఒక పర్యాయం రైతులు బాకీ పడ్డ అప్పులను రద్దు చేయండి. ప్రజలు మిమ్మల్ని దీవిస్తారు. మద్దతుని కొనసాగిస్తారు. రైతులు అప్పుల పాలు కావడానికి ప్రభుత్వ విధానాలే కారణం. రైతులు పేకాట ఆడి మునగలేదు. తాగి మునగలేదు. గుర్రపు పందాలు కాసి మునగలేదు. బోర్లు త్రవ్వి, బావులు త్రవ్వి మునిగాడు. ప్రకృతి వైపరీత్యాల వల్ల మునిగాడు. ఈ అప్పులను ఒకపర్యాయం రద్దు చేస్తే కొంపలు మునిగేది ఏమి లేదు. ఎన్నో దండగమారి ఖర్చులు చేస్తున్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు వందల, కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నారు. వారు ట్యాక్సును ఎగవేస్తున్నారు. నల్ల ధనం, దొంగతనంగా దాచుకొన్న సొమ్ముని ఎప్పుడో ఒకసారి లెక్క చెపితే మాఫీ చేస్తామని ప్రకటిస్తున్నారు. రైతుల అప్పులను ఒకసారి రద్దు చేస్తే బాగుంటుంది. చనిపోయిన వారికి సహాయం ఎలగూ చేస్తున్నారు. చచ్చే ఆలోచన విరమించజేయాలి.

ఉ.9.50

ఏదో మేము చచ్చాకన్నా ఇస్తున్నాము, చేస్తున్నాము అంటున్నారు. ఇవ్వవలసిందే ఖచ్చితంగా ఇవ్వ వలసిందే. కానీ మిగతా వాళ్లు చావకుండా ఉండటం కోసం అప్పులు రద్దు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించాలని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సార్, ఈ ముఖ్యమంత్రి గారు చదివిన ఆ స్టేట్మెంటులో కరువు గురించి అన్నారు. కరువు వచ్చిన మాట వాస్తవం. రైతులు అప్పుల పాలు కావడానికి ఏదో గత రెండేళ్ల నించీ వచ్చిన కరువు మాత్రమే కారణం కాదు. అనేక కారణాలున్నాయి. వాటిలో కరువు కూడా ఒక కారణం. మనది ప్రధాన లోపం కూడా ఇందులో ఉంది. కరువు వచ్చిన నాడు నీళ్లు లేవు అంటున్నారు. వరదలు వచ్చిన నాడు నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. ఆ వరదలు సముద్రం పాలు కాకుండా మనం ఎన్ని ఆపగలిగాము? ఎంత నీటిని మనం ఉపయోగానికి తెచ్చుకోగలిగాము? ఇది మనం ఒకసారి ఆలోచిస్తే, ఈవేళ

ఆత్మహత్యలను చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో మిగతా అన్ని రాష్ట్రాలలో కంటే ఎక్కువ ఉన్నాయి. అందులో తెలంగాణాలో ఎక్కువ ఉన్నాయి.

మేము అభివృద్ధి చేశాము అని వాళ్లన్నారు. నేను అడుగుతున్నాను, అభివృద్ధి చేసిన మాట నిజమే అయితే ముఖ్యమంత్రి గారు నిన్న కూడా చెప్పారు. వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి గురించి అర్థవంతమైన చర్చలు జరగలేదు. నిర్మాణాత్మకమైన సూచనలు ప్రతిపక్షాలివ్వాలని వారు చెప్పారు. ప్రతపక్ష నాయకులు మేము తప్పకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తామన్నారు. అయ్యా, నేను మిమ్ములను అందరినీ అడుగుతున్నాను. వెనుకబడిన ప్రాంతాల గురించి మీరు ఆలోచిస్తున్నట్లైతే, అందుకు మేము కూడా సహకరిస్తాము. కానీ వెనుకబడ వేయబడ్డ ప్రాంతాల గురించి ఎవరూ ఇక్కడ మాట్లాడలేదు. మా తెలంగాణా వెనకబడ లేదు. వెనుకబడ వేయబడ్డది. ఆంధ్రప్రదేశ్‌లో 1956లో ఈ తెలంగాణా ప్రాంతం కలిసినపుడు ఈ సర్కారు రెవెన్యూ లెక్కల ప్రకారం ప్రాజెక్టులు లేకుండా పోచంపాడు, నందికొండ ప్రాజెక్టులు కాకుండా కేవలం కాకతీయల నిజాం కాలం నాటి చెరువులు, కుంటల కింద 11 లక్షల ఎకరాల తరి భూమి ఉండేది . వరి పంట పండేది. గత సంవత్సరపు రెవెన్యూ లెక్కల ప్రకారం తెలంగాణాలో చెరువులు, కుంటల కింద ఆయకట్టు తగ్గి 6 లక్షల ఎకరాల భూమి వచ్చింది. అభివృద్ధి మేము చేశాము, మేము చేశామని రాజేశ్వరరావు గారు కూడా చెప్పారు. నీరు–మీరు, అదీ ఇదీ చాలా చేశారు. నీరు–మీరు వంటివి చేశామంటున్నారు కదా, ఇన్ని చేసిన తర్వాత కూడా చెరువుల కింద, కుంటల కింద 5 లక్షల తరి పొలం ఎందుకు తగ్గిపోయి, బీడుగా మారింది? మీ లెక్కలు చెబుతాయా.

కేవలం బోరింగులు పెట్టింది అనడం కాదు. అసలు జరిగిందేమిటి? మాకు అన్ని విధాలా అన్యాయం జరిగింది. నలభై ఏళ్ల క్రితం పోచంపాడు ప్రాజెక్టు ఎస్.ఆర్.ఎస్.పి. ప్రారంభించింది అన్నారు. ఎస్.ఆర్.ఎస్.పి. ఏమైంది? ప్రాజెక్టు లైఫ్ వంద సంవత్సరాలు. అందులో 40 ఏళ్లు అయిపోయింది. కాగా నిన్న, ఈవేళ ఓట్లు వస్తున్నాయని మా వర్ధన్నపేట నుంచి ప్రొక్లెయిన్లు పెట్టి, కాలువ తీస్తున్నామని ఇప్పుడన్నారు. 40 ఏళ్ల నుంచి ఎస్సార్ఎస్పీ కాలువ కొస దాకా ముట్ట లేదు. అక్కడ ప్రాజెక్టు ఇసుకతో నిండుతున్నది.

**" కొసదాకా కాలువలు త్రవ్వడే కాలేదు**
**ఇసుకతో ప్రాజెక్టు నిండుచున్నది నేడు**
**వరద కాల్వొచ్చెనని చెప్పారు కథలల్లి**
**ఎక్కడేసిన గొంగడక్కడున్నది మళ్లీ**
**పోలవరం కొరకు లేపికచ్చుట లొల్లి**
**అసలుకే ఎసరు ప్రాజెక్టు ఇచ్చంపల్లి**
**తెలివిగా మముల లాలించారు**
**తెలంగాణా కొంప ముంచారు."**
మేము వెనకబడ వేయబడ్డాము.

మా గురించి చెప్పాలి. ఇది 12 వ అసెంబ్లీ. బహుశా ఆంధ్రప్రదేశ్‌కు ఇది ఆఖరు అసెంబ్లీ కావచ్చు. ఆ తరువాత తెలంగాణా అసెంబ్లీ వస్తుంది. ఆంధ్ర అసెంబ్లీ వస్తుంది. అది తప్పక జరగబోతోంది. దీనిని ఎవరూ కూడా ఆపలేరు. అందరూ సహకరిస్తామని అన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారికి మేము ఒక విజ్ఞప్తి చేస్తున్నాము. అదయ్యే నాటికల్లా ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి గారు చేయవలసింది – దీర్ఘ కాలిక ప్రయోజనాలు చేకూర్చే మా పెండింగు ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. నత్త నడక నడవకండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇకపోతే నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తున్నాం అన్నారు. చాలా సంతోషం . అదే విధంగా నా రిక్వెస్టు ఏమంటే తెలంగాణాలో రైతులు, ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ మూల ఉండే రైతు అయినా , అంటే ఆంధ్ర,

రాయలసీమ, సర్కారు రైతులకు తగినట్టు నాణ్యమైన కరెంటును కనీసం 12 గంటలు ఇవ్వాలి. లో ఓల్టేజ్ లేకుండా ' దమ్ము చాలని డిమ్ము కరెంటు ' కాకుండా నాణ్యమైన కరెంటు ఇచ్చే ఏర్పాటు చేయండి. రైతాంగం ఎప్పటికీ మీకు రుణపడి ఉంటుంది.

ఇకపోతే నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల గురించి నేను చెప్పవలసింది ఏమీ లేదు. అది అందరికీ తెలుసు. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్క గుంటూరులో తయారయ్యే కల్తీ మందులను ఎందుకు ఆపలేక పోతున్నారు? దానిని మీరు ఆపగలిగితే ముప్పాతిక ఆత్మహత్యలు తగ్గి పోతాయి.

( అంతరాయం )

అది ఎవరో నాకు తెలియదు. అక్కడకే వస్తున్నాను. ఈ నాడు నిఘా విభాగంలో ఇంత మంది ఉన్నారు. గవర్నమెంటు ఆఫీసర్లు ఉన్నారు. ఇందరు ఉండగా ఈ కల్తీ సరకులు ఎలా రవాణా ఔతున్నాయి? రైతుల కొంపలు ఎందుకు ఆరుతున్నాయి? దీనిని అరికట్టాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సరే, గిట్టుబాటు ధరలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేని మాట నిజమే. అయినప్పటికీ ఈ రోజు రాష్ట్రంలో , కేంద్రంలో ప్రభుత్వం అంతా మీ ప్రభుత్వమే ఉంది. ( అధికార పక్షం నుండి అంతరాయం .) సరే, సరే అక్కడ మన ప్రభుత్వం ఉంది. ఇక్కడ మన ప్రభుత్వం ఉంది. కాబట్టి గిట్టుబాటు ధరల విషయంలో పారిశ్రామిక ఉత్పత్తుల ధరలతో, వ్యవసాయోత్పత్తుల ధరలను అనుసంధానం జరపాలి. ఇంతకు ముందు రాజేశ్వర రావు గారు చెపుతూ వారు ఒక మాటన్నారు. కోపానికి వచ్చి ఏమన్నారంటే, మీ హయాములో మీరు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు అన్నారు. రెండున్నర లక్షలు ఎకరాలకు నీరు అన్నారు. ఎస్.ఆర్.ఎస్.పి. కాలువలకు అన్నారు. మా హయాంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామన్నారు.

అన్నా, అప్పుడు పది పైసలకు అగ్గిపెట్టె దొరికేది. బేడకు సిగరెట్ దొరికేది. రూ. 25 కు ఒక బస్తా సిమెంట్ దొరికేది. మరి ఇప్పుడు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు? కాల్వ ఇది. కోట్ల లెక్క కాదు. కాల్వ ఎంత పొడవు పోయిందీ లేదా, ఎన్ని క్యూబిక్ మీటర్స్ కాల్వ పని జరిగిందన్నది లెక్క. పైసలు కాదు. ఇప్పుడు డీ వాల్యూయేషన్ అవుతున్నది. నా పెళ్లైన నాడు మా మామ గారు నా భార్య మీద బంగారం పెట్టారు. ఆ నాడు 2 క్వింటాళ్లు అమ్మితే తులం బంగారు వచ్చేది. అంటే అదే రెండు క్వింటాల్స్ వడ్లు అమ్మితే రెండు తులాల బంగారం వచ్చేది. మరి ఇప్పుడు ఒక తులం బంగారం కొనాలంటే ఎన్ని క్వింటాల్స్ అమ్మాలి? కాబట్టి నేను ఏమంటున్నానంటే వ్యవసాయోత్పత్తుల ధరలను, పారిశ్రామికోత్పత్తుల ధరలతో అనుసంధానం చేయించడానికి ఈ ప్రభుత్వం ముఖ్య మంత్రి గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ దేశంలో రైతాంగం అంతటికీ ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నాను. రైతులు ఒకనాడు తమ అవసరాలకు పంటలు పండించే వారు. ఈ రోజు మార్కెట్‌లో ఉండే ధరలను బట్టి పంటలు పండించే దుస్థితి రైతాంగానికి వచ్చింది. రైతులకు పెసలు పండించినట్లైతే ధర గిట్టుబాటు కావడం లేదు. కాబట్టి రైతు పెసలు పండించడు. కానీ రోజూ పెసర పప్పు తినాలి. '' దాల్ గరీబ్‌కా ప్రోటీన్ '' అని పెద్దలు చెబుతారు. మరి ఆ పప్పు పండిస్తే రైతులకు గిట్టుబాటు కావడం లేదు. అందువల్ల వారు పండించరు. జొన్న, సజ్జలు పౌష్టికాహారం, అలాగే పశువుల మేతగా కూడా పనికి వస్తుంది. కానీ వాటిని పండించడం మూలంగా రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. కాబట్టి వారు పండించడం లేదు. మార్కెట్‌లో దేనికి గిట్టుబాటు ధర ఉంటే , ఆ పంటను రైతు పండిస్తున్నాడు. గిట్టుబాటు ధరకోసం, లాభం కోసం పంటలు పండించవలసిన దుస్థితి నేడు మన రైతులకు ఏర్పడింది. మన భారత్‌లో ఆ పరిస్థితి ఉంది. మన అవసరాలకు పంటలు పండించుకునే స్థితి ఎప్పుడు వస్తుందంటే పంటలకు గిట్టుబాటు ధర, లేదా లాభసాటి ధర లభించినప్పుడే. అప్పుడే రైతుకు లాభం ఉంటుంది. ప్రత్తిని పండిస్తే లాభం ఉంటుందనుకుంటే , రైతు ఆ సంవత్సరం ప్రత్తి పంట వేస్తాడు. దానితో ఆ సంవత్సరం అనేక వేల మంది ముందుకు పోతారు. ఆ పై సంవత్సరం మళ్లీ

ఆ పంటే వేస్తాడు. అందులో వేల రూపాయలు మునిగి పోతాడు. దానిని తట్టుకుని మళ్లీ ఆ పైసంవత్సరం తిరిగి అదే పంటను రైతు వేస్తాడు. అయితే ఆశతో రైతు గిట్టుబాటు ధరంటూ పంటలు పండిస్తూ నష్టపోవడం భారత్‌లో జరుగుతున్నది. కాబట్టి మార్కెట్ శక్తుల, సంఘాల ఒత్తిడికి లొంగి భారత్ రైతు వ్యవసాయం చేసే దుస్థితిని మనం దూరం చేయాలి.

ఉ.10.00

రైతులయొక్క పరపతి సౌకర్యాలు, ఇవాళ నిజంగా వ్యవసాయానికి డబ్బు అవసరం ఉన్నది. కోపరేటివ్ బ్యాంక్స్, ఎవరు కూడా డబ్బు ఇవ్వడం లేదు. అందువల్ల ప్రయివేటు వ్యాపారస్థుల దగ్గరకు రైతు పోవలసి వస్తున్నది, అడ్డగోలు వడ్డీలకు రైతు తెచ్చుకోవలసి వస్తున్నది . ఈ పరపతి సౌకర్యాలు రైతులకు బాగా పెంచాలి. చిట్ట చివరగా నేను ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా నేను చెప్పేది బలవంతపు వసూళ్లు ఆపుచేయాలి. రెండు సంవత్సరాల క్రిందట మా వరంగల్ జిల్లాలో జరిగింది. బలవంతపు వసూళ్లు లేవు అన్నారు, మావాళ్లు బతిమిలాడి వసూళ్లు చేస్తామన్నారు. మీ ఇష్ట ం అయితే చెల్లించండి బలవంతం అయితే చేయమని అన్నారు. ఇది మంచిదే కదా అనుకున్నాము. మా వరంగల్ జిల్లాలో జరిగింది ఏమంటే దయాకరరావుగారు కూడా సాక్షిగా ఉన్నారు. 4,5 గురు కోపరేటివ్ అధికారులు ప్యాంట్, షర్టు, బనీను ఇడ్చివేసి, కట్‌డ్రాయర్లో వుండి రైతుల ఇళ్లలోకిపోయి, గుమ్మ ంలో, బెడ్ రూమ్ దాకా, వంట ఇంటి దాకా వెళ్లేవారు. రైతు ఇంటి ప్రక్కలవారు ఆయన అధికారులను ఎందుకు అయ్యా ఇట్లా ఉన్నారు అంటే, ఏమి లేదు, ఆయన మా సొసైటికి 20 వేల రూపాయాలు బకాయి ఉన్నాడు అని వచ్చే పోయే వాళ్లకి చెబితే రైతు ఆత్మాభిమానం ఎంత దెబ్బతింటుంది అనేది ఒకసారి ఆలోచించాలి. నా చిన్న తనంలో రాయలసీమలో కరువు వస్తే కొన్ని స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం గంజి కేంద్రాలు నడిపితే ఆ కేంద్రాల వద్ద చిప్పపట్టుకొని గంజి అడుక్కోడానికి సిగ్గుపడి స్వాభిమానం చంపుకోలేక, మేము 10 మందికి పెట్టే వాళ్లం గంజి త్రాగాలా అన్న దుస్థితిలో రైతులు ఆకలి చావులకు గురైన రోజులు ఉన్నాయి. రైతు10 మందికి పెట్టేటువంటి వాడు ఇవాళ రైతు బిచ్చం ఎత్తుకొనే స్థితి వచ్చింది. రైతు బిచ్చిం ఎత్తుకొనేటటువంటి వాడు కాదు, వాటిని నివారించేందుకు కృషి చేయాలని నేను కోరుతూ మొదటిసారి మాట్లాడేందుకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, ఒకటి , రెండు విషయాలు మాట్లాడవలసిన అవసరం ఉన్నది ఎందుకంటే ప్రజలు వాచ్ చేస్తున్నారు. ఒకటి ఏమో రైతులు ఆత్మహ త్యలకు సంబంధించి ఒక ప్రధానమైనటువంటి విషయం . ఆంధ్రప్రదేశ్‌లో అల్లాడుతున్నాటువంటి రైతాంగ సమస్యను చర్చిస్తున్న సందర్భంగా ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు చెప్పినట్టుగా అరుపులు, పెడబొబ్బలు, కేకలు అవసరం లేదని నాకు ఉన్నటువంటి అభిప్రాయం . ఇంతకుముందే అనుకున్నాము రైతులు ఆత్మహత్యలు చేసుకొనేందుకు అనేక కారణాలు మనందరం ఇటువైపు నుంచి చెప్పాము. నేను ఈ స్థానం నుంచి చెప్పాను. ఆ రోజు ఇటువైపు కూర్చొని పెద్దలు మాట్లాడిన మాటలు కూడా మనం ఒకసారి మననం చేసుకోవలసిన అవసరం వుంది. కొంతమంది ఏమో మతి భ్రమించి చచ్చిపోతున్నారని చెప్పారు. కొంతమంది ఏమో తిన్నది అరక్క చచ్చిపోతున్నారని చెప్పారు. వారు ఇప్పుడు లేకుండా పోయినారు. వారు ఇప్పుడు అరుపులు, పెడబొబ్బలు కేకలు గురించి మాట్లాడుతున్నారు. ఇది ఒక వైపు నుంచి పొగడ్త కోసమో, ఒక వైపు నుంచి బాధపడడం కోసమో చెబుతున్న మాట కాదు ఇది. ఒక విషయం రైతుల ఆందోళన ఆ రోజు చెబితే పాలకులకు ఎక్కలేదు. ఇప్పటి ప్రతిపక్ష నాయకులు ఆ రోజు ఎక్కింది మొత్తం మయసభలో ఉన్నాడు, ఐ.టి. తప్ప ఏమి అవసరం లేదు. పాపం ఎన్నికలప్పుడు వచ్చి నేను తప్పు చేశాను మిమ్ములను ఆదుకుంటానని రైతాంగానికి చెప్పినారు. నేను ఎందుకు చెప్పాను అంటే పాపం మన ప్రతిపక్షనాయకుడు చాలా తెలివైనవాడు.

( అంతరాయం)

ఆ రోజు ఉన్న పరిస్థితులలో అప్పటి విప్ ఇప్పటి దయాకరరావుగారు అప్పటి ముఖ్యమంత్రిగారి స్థానం వెనుక కూర్చొని ఎగిరెగిరి పడ్డాడు. మీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. గౌరవ రాజేశ్వరరావు గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. నేను అనేది 10 సంవత్సరాల పరిపాలన పాపంలో పాపం తగిలింది, వారు రాజేశ్వరరావుగారితో మాట్లాడనిచ్చి తప్పించుకున్నారని చెప్పడమే మా ఉద్దేశ్య సారంశం . ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో నేను తమరిని ఒకటి మనవిచేస్తున్నాను. అరుపులు, పెడబొబ్బలు, కేకలు వద్దు . నేను ఒక మాట చెబుతున్నాను తల్లిని, తండ్రిని కసాయిగా చంపేసి న్యాయస్థానానికి వెళ్లి విచారణ అయిపోయిన తరువాత కోర్టు ముందు నిలబడితే, న్యాయమూర్తి నేరము రుజువు అయినది ఏమి చెప్పికుంటావు అంటే, అయ్యా నేను తల్లిదండ్రులు లేని వాడిని నన్ను రక్షించండి అని చెప్పినట్టుగా వుంది. ఇటు అరుపులు, పెడబొబ్బలు, కేకలు చూస్తూ వుంటే దయచేసి కాస్త ఓపిక పట్టమని చెబుతున్నాను. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఇప్పటికే విద్యుత్ బకాయిలు మాఫీ, ఉచిత విద్యుత్, ఇవి అన్ని కూడా రైతులకు కొంత ఊరట కల్గించన మాట వాస్తవం . ఇదే సందర్భంగా మెటీరియల్‌గా రైతాంగానికి మానసికంగా అన్ని రకాలు సపోర్టు రావలసిన అవసరం వుంది. ఇప్పుడు టి .వి.లలో హెల్ప్‌లైన్‌లో ఇవి అన్నీ ఉన్నాయి, నేను కాదనడం లేదు. ఒక్క దానితో సరిపోదు, సిపిఐ (ఎం) పార్టీ పక్షాన పలు సార్లు, ఇంతకుముందు ముఖ్యమంత్రిగారిని కలిసి మా లెజిస్లేచర్ పార్టీ పక్షాన చెప్పాము. ఇప్పుడు తమరి ద్వారా మనవిచేయదల్చుకుంది ఏమంటే రైతాంగం ఆత్మహత్యలకు సంబంధించి తీర్మానం చేసి అనేక రకాలుగా విశ్లేషించాల్సిన అవసరం వుంది. రైతుల ఆత్మహత్యలు ఆపడం కోసం వెంటనే తీసుకోవలసిన చర్యలు,తరువాత దీర్ఘకాలికంగా తీసుకోవలసిన చర్యలు, శాశ్వతంగా పరిష్కారం చూపాలి తప్ప మరొకటి కాదు. స్వల్పకాలిక చర్యలు గురించి ముఖ్యమంత్రిగారికి చెప్పేది వెంటనే రైతాంగాన్ని పట్టిపీడిస్తునటువంటి అప్పుల బాధల నుంచి రక్షించవలసిన అవసరం వుంది.

ఉ.10.10

రాజేశ్వరరావుగారు చెప్పిన ఫిగర్స్ విషయంలో గొడవ లేదు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఆత్మహత్యల విషయంలో ఒక అభిప్రాయం ఉంది. విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా అనుకోవాలి. సర్క్యులేట్ చేసిన నోట్‌లో కొన్ని తప్పిదాలు ఉన్నాయి. ఆత్మహత్యలలో కొన్ని తప్పులు ఉన్నాయి. కొన్ని ఆత్మహత్యల తాలూకా ఉదంతాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోవటంలేదు. అది తప్పని చెప్పదలచుకున్నాను. జనవరి నుండి మే నెల వరకు 16 మంది చనిపోయారు. మే నెల తరువాత 224 మందిగాని, 200 మందిగాని చనిపోయారు. దీనికి కారణం గతంలో అధికారంలో ఉన్న టి.డి.పి. ప్రభుత్వమే. వారు ప్రపంచబ్యాంక్ సూత్రాలను ఆధారంగా చేసుకుని చనిపోయిన రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వమని బ్లంట్‌గా చెప్పారు. అయినా మూడు వేలమంది రైతులు చనిపోయారు. డబ్బు కోసం మాత్రమే రైతు చనిపోవటం లేదని చెప్పటం కోసమే ఇది చెబుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు(వరదన్నపేట్): అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: క్లారిఫికేషన్ అధ్యక్షా.

శ్రీ నోముల నరసింహయ్య: నాగం జనార్ధనరెడ్డిగారికి రైతులగురించి మాట్లాడే లోకస్ స్టాండ్ లేదు. పనికి ఆహారం పథకం, అనేక రకాల విషయాల్లో మహబూబ్‌నగర్ ప్రజలు అనుకుంటున్నారు. మీరెందుకు ఆ విషయం చెబుతారు?

శ్రీ కళా వెంకట్రావు(వనుకూరు): మూడు వేలమంది రైతులు చనిపోయారని అంటున్నారు. నరసింహయ్యగారు ఇవ్వగలిగితే విలేజ్‌వైజ్, మండలవైజ్ లిస్ట్ ఇవ్వమనండి లేదం టే గవర్నమెంట్ సహాయం తీసుకుని ఏ ఇయర్‌లో ఎప్పుడు,

ఎంతమంది చనిపోయారు, వారెవరెవరో తెలియచేస్తూ ఆ మొత్తం మూడువేల మంది లిస్టును సభకు సమర్పించమని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో లెక్కలతో కాదుగాని కొన్ని విషయాలు మాత్రం చెప్పదలచుకున్నాను. డబ్బుల కోసమే రైతులు ఆత్మహత్యలు చేసుకోవటం లేదనేదే నా ఉద్దేశ్యం. అనేక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 1991 నుండి అమలుచేసిన సంస్కరణల పుణ్యమే ఇది. సబ్సిడి తీసివేయటంవలన 250% నుండి 300% వరకు ఎరువుల ధరలు పెరిగాయి. నీటితీరువా 266% పెరిగింది. సుమారు రూ.70 కోట్లు రైతులనుండి అదనంగా పెంపుదల పేరుతో వసూలు చేస్తున్నారు. పురుగుమందులకు సంబంధించి 60% పెరిగింది. విత్తనాల ధరలకు సంబంధించి 100% నుండి 400% వరకు పెరిగింది. పంటలకు సంబంధించి నీటివసతి ఏర్పాటుచేసుకోవటం, బోర్లు మరియు ఇతరత్రా అవకాశాల కోసం చెప్పటానికి వీలులేనంతగా ఖర్చు పెరిగింది. దీనికి సంబంధించినంతవరకు ఒక విషయం గమనించాలి. గత పాలకులు తప్పు చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవటానికి అదే కారణమని వారు కూడా ఒప్పుకుంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరిద్వారా నేను చేసే విజ్ఞప్తి ఏమంటే గతంలో ఎంతమంది రైతులు చనిపోయారు, ఏ రకమైన ఇబ్బందులవల్ల వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే మొత్తం వివరాలు తెలుసుకునేందుకై ఒక కమిటి వేసి విచారణ జరిపించమని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సాగునీరుకు సంబంధించి వారు ఆలోచించిన ఆలోచనా విధానం లోపభూయిష్టమైనదని అనేకమంది శాస్త్రవేత్తలు చెప్పారు. పెద్ద ప్రాజెక్టులు లేకుండా నీరు-మీరు, వాటర్‌షెడ్, ఇంకుడుగుంతలవల్ల ప్రయోజనం రాదు. ఇవి మీరు చేయటంవల్ల 1996 నుండి 2003 వరకు 20 లక్షల హెక్టార్లు బీడుభూమిగా మారిందని చెప్పటం జరిగింది. ముఖ్యమంత్రిగారూ, దయచేసి దీనిపై విచారణ చేయమని చెప్పండి. రైతులకు మేము చేసింది చాలా ఎక్కువ ఉంది, రైతులకు మాకు అన్ని రంగాల్లో సంబంధం ఉందని చెబుతూంటారు. వారికి లోకస్ స్టాండ్ లేదు కాబట్టే వారు అలా మాట్లాడుతున్నారు. 1987లో రైతుల పంప్‌సెట్స్ 12 లక్షలు మాత్రమే ఉండేవి. 2003 నాటికి వాటి సంఖ్య 2,87,000కు పెరిగాయి. ఈ పుణ్యం ఎవరిది? రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అంటున్నారు. ఇక్కడ డిస్క్రిమినేషన్ ఉన్నది. తెలంగాణా రైతులు అల్లాడుతున్నారు. ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్న విషయం వాస్తవం. రాయలసీమ రైతులు, ఉత్తరాంధ్ర రైతులు, డెల్టా ప్రాంత రైతులు, మిర్యాలగూడాలోని ఆయకట్టు రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, కిడ్నీలు అమ్ముకుంటున్నారు. దీనికిగల అనేక రకాలైన కారణాలను విశ్లేషించాలి. ఈ విశ్లేషణ జరగకుండా రైతులు ఏదో చేసుకుంటున్నారనటం సరైనది కాదు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల రైతులకు నమ్మకం రావలసిన అవసరం ఉన్నది. ఆ నమ్మకం రాకుండా పోతోంది. అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటామని చెప్పారు. ఆదుకుంటామని చెబితే సరిపోదు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్పాము. కర్ణాటక ప్రభుత్వం రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే డబ్బులు ఇచ్చింది. డబ్బులు ఇవ్వటమే కాకుండా స్పెసిఫిక్‌గా చట్టాలు కూడా రూపొందించటం జరిగింది. మే 1, 2003 నుండి ఋణాల బలవంతపు వసూళ్లు చేయకూడదని, దానిని ఉల్లంఘించి వసూళ్లు చేసినట్లయితే రూ.30,000 జరిమానా, మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తామని చెప్పారు. వడ్డీ వ్యాపరస్తుల బారినుండి తద్వారా వారిని రక్షించవచ్చును. అంతేకాక 8 మందితో ఒక కమిటి వేశారు. మనం వెంటనే ఆ రకమైన ఆలోచనకు రావాలి. రైతుల ఆత్మహత్యల్లో ఒకటో, అరో తప్పుందని, ఒప్పుందని వాదించుకోవలసిన అవసరం లేదు. రైతుల ఆత్మహత్యలను విశ్లేషించటానికి వ్యవసాయాధికారులు ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే గత పాలకులకు పూర్తిగా చిత్తశుద్ధి లేదు. నేను రెండుసార్లు మండలాధ్యక్షుడుగా చేశాను. అగ్రికల్చర్ ఆఫీసర్ ఒకరు ఉన్నారనే విషయం అసలు రైతులకు తెలుసా? అసలు వారికి ఆఫీసు ఏర్పాటుచేశారా? నల్గొండ జిల్లాలో రెండు వేలమంది గ్రామ వ్యవసాయ విస్తీర్ణాధికారులను ఏర్పాటుచేశారా? వారు ఎక్కడ ఉన్నారో మీకు తెలుసా? ఎ.ఒ., ఎమ్.ఆర్.ఒ., ఎమ్.పి.డి.ఒ.ల కార్యక్రమాల్లో స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులను ఇన్‌వాల్వ్ చేయండి. ఒక కమిటి ఏర్పాటుచేయండి. ఆ కమిటి ద్వారా ఆయా గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూమి విస్తీర్ణం ఎంత, పాస్‌బుక్ హోల్డింగ్స్ ఎంత, కౌలు దొరకనివారు ఎంతమంది, వారిలో ఎవరెవరు ఋణాలు తీసుకున్నారు, ఏ రకమైన ఋణాలు తీసుకున్నారో విశ్లేషించండి. చావుకు ఎవరు దగ్గరవుతున్నారో

చూడండి. ఈ రకమైన విశ్లేషణ కావాలి. దీనితోపాటు జవాబుదారీతనం ఫిక్సప్ చేయండి. బాధ్యత వహించవలసి ఉంటుందని చెప్పండి. ఆవిధంగా చేయటంవల్ల రైతుకు కొంత ఊరట కలుగుతుంది. మారటోరియం విధించండి. వడ్డీ వ్యాపారస్తులు నష్టపడతారని అనుకోవలసిన అవసరం లేదు. 1979-89 మధ్యన డెట్ రిలీఫ్ యాక్ట్క్రింద మారటోరియం ప్రకటించాము. వీటన్నింటినీ ఆలోచించి వడ్డీ వ్యాపారస్తులనుండి రైతులను కాపాడవలసిన అవసరం ఉంది. మావద్ద లక్ష్మారెడ్డి అనే ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటూ ''జైపాల్‌రెడ్డి, నరసింహయ్యలు నా కుటుంబాన్ని ఆదుకోవాలి'' అంటూ ఒక ఉత్తరం వ్రాశాడు. వెళ్లి చూస్తే అతను ప్రక్క ఇంటి రైతుకు రూ.10,000 అప్పు ఉన్నాడు. గ్రామ స్థాయిలో విశ్లేషణ చేయటంవల్ల మనకు కొంత ప్రయోజనం ఉంటుంది. రైతులకు సంబంధించిన ఋణాలపై మారటోరియం విధించి ఎంతమందికి వడ్డీ మాఫీ చేయగలమో చూడాలి, ఎంతమందికి అప్పులు ఇప్పించవలసిన అవసరం ఉందో చూడాలి. అప్పు చేసినవారందరూ రైతులేనని అనుకోవలసిన అవసరం లేదు. ఏ ఉద్దేశ్యం కోసం అప్పు చేశారో చూడాలి. అప్పు చేసింది వ్యవసాయం కోసమా, ఇంటి కోసమా, పెళ్లి చేయటం కోసమా అనేది విశ్లేషించండి. ఇవన్నీ చేసినట్లయితే ఏ ఒక్కరినుండి కూడా ప్రభుత్వం అపవాదుకు గురికాదని మనవిచేస్తున్నాను.

ఉ.10.20

అధ్యక్షా నేను ఒక విషయం మాత్రం చెప్పదలచుకున్నాను. మనం రైతుకు అంతిస్తున్నాం, ఇంతిస్తున్నాం అని చెప్పడం కాదు. ఆచరణలో చూపించాలి. ఎందుకంటే ఈ రోజునరైతుకు అయ్యే అన్ని ఖర్చులను లెక్కలు వేస్తే ఆఖరికి నాగలి కూడా మిగలకుండా పోతుంది.అందుకే ఎన్నో ఇబ్బందుల్లోనూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ వున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎన్నో కార్యక్రమాలు తీసుకోవలసిన అవసరముంది. మీరు కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వారు. వారి గురించి మీకు తెలియనిది కాదు. వారి కష్టాల గురించి ఇబ్బందుల గురించి ఎవరికీ తెలియనిది కాదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతు పది మందికి అన్నం పెట్టడానికే కష్టపడతాడు కాని చేయి చాపి యాచించడు. రైతులకు ఇలాంటి దుస్థితి రావడానికిగతంలోని పాలక పెద్దలు చేసిన తప్పుడు విధానాలు, అమలు చేసిన కార్యక్రమాలే కారణం. వీటిని అన్ని కోణాలలో ఆలోచించాలి. వారిని ఆదుకోవడం కోసం వారికి మనం ఈ సభ ద్వారా మంచి మెసేజ్ ఇవ్వాలి. ఈ రోజు వున్న పరిస్థితుల్లో రైతును మనం అన్ని విధాలా ఆదుకుంటామన్న మెసేజ్ వారికి అందించవలసిన అవసరముంది. రైతుల ఈ దుస్థితిగత ప్రభుత్వం చేసిన మోసపూరిత పనులవల్ల వచ్చిందే. ప్రపంచబ్యాంకు అడుగులకు మడుగులొత్తి, వూడిగం చేసే అమెరికా, యూరప్ దేశాలకు ఎటువంటి కంట్రోళ్లు లేవే. ఆ దేశాల్లోని రైతులకు రాయితీలు 28 వేల డాలర్లు సంవత్సరానికి అంటే 13 లక్షల 63వేల రూపాయలు ఒక రైతు కుటుంబానికి రాయితీ వస్తుంది. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తే ఇబ్బందులొస్తాయని, నష్టాలొస్తాయని అనుకోకూడదు.ఎందుకంటే రైతు అన్నం పెట్టేవాడు. అలాంటి రైతు కష్టాల్లో వున్నప్పుడు అతన్ని ఆదుకోవడం మనందరి కనీస బాధ్యత. అదేవిధంగా మన దేశం 144 సంపన్న దేశాలకు ఎగుమతులను చేస్తున్నది. దానికి గాను సుంకం 360 శాతం విధించడం వల్ల మన దేశంలో ఉత్పత్తి అయ్యే సరుకులు అమ్ముడు పోని సరిస్థితులేర్పడతాయి. ఇప్పుడు ఒకేసారి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది కాబట్టి ఇలాంటి విషయాలపై దృష్టి సారించవలసిన అవసరముంది. మేము నిర్మాణాత్మక పాత్ర వహించడానికి సిద్ధంగా వున్నాము. ఇక కోఆపరేటివ్ బ్యాంకుల వ్యవహారశైలివల్ల రైతులకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. అదేవిధంగా వాటర్ మేనేజ్‌మెంట్ వల్ల కూడా రైతుల ఆత్మహత్యలకు దారితీసే పరిస్థితులేర్పడ్డాయి.గౌ. ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారు కూడా సభలో వున్నారు. వారు ఈ విషయాలను గమనించాలని కోరుతున్నాను.ఉదాహరణకు మిర్యాలగూడ ప్రాంతంలో నీటిసరఫరా చేస్తామని గత ప్రభుత్వం మొండిచేయి చూపించింది. సమయానికిసాగు నీరు వదలకుండా వాళ్లిష్టం వచ్చినప్పుడు నీరు వదిలారు. అది కూడా కొద్దిగా నే వదలడం వల్ల కొయ్యకల్లు పారుతున్నాయి. ఈ విధమైన వాటర్ మేనేజ్‌మెంట్ కూడా రైతుల ఆత్మహత్యలకు కారణభూతమైంది. ఇక హార్టికల్చర్ పరిస్థితి చూస్తే చాలదయనీయ పరిస్థితుల్లో వుంది. ముఖ్యమంత్రి

గారు, వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా సభలో వున్నారు. వారు ఈ విషయాలపై శ్రద్ధ తీసుకోవాలనికోరుతున్నాను. బత్తాయి పండించిన రైతులను మార్కెట్‌లో దోచుకుంటున్నారు. రెండేళ్లకు పూర్వం మూడు వందలకు పలికిన ధర గత రెండేళ్ల నుండి ఇప్పటివరకు నలభై రూపాయలకు మించడం లేదు. ఇందులో ఇరవై అయిదు రూపాయలు కూలీలకు పోనూ మిగతాది ట్రాన్స్‌పోర్టేషన్‌కి పోగా రైతులకు రెండు రూపాయలు కూడా మిగలడం లేదు. ఇంక మిర్చి రైతాంగం విషయానికి వస్తే మిర్చి రైతులు అల్లాడుతున్నారు. వాళ్లకు ధర రాక వరంగల్, గుంటూరు మార్కెట్లను పగలగొట్టారు. ఇంకా రైతుల దగ్గర లక్ష లాది క్వింటాళ్లు అమ్ముడు కాక మిగిలిపోయి ఉన్నాయి. అవి అమ్ముడు పోతే కాని వారికి తదుపరి పంటకు పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. కాబట్టి వారి దగ్గర మిగిలిపోయిన మిర్చిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అన్నివిధాలా రైతుకు రుణ సౌకర్యాలు కూడా కల్పించవలసిన అవసరం ఉంది. రెండు లక్షల కోట్ల రూపాయలు భారతదేశంలోని వేళ్లమీద లెక్కబెట్టదగ్గ సంఖ్యలో వున్న సంపన్న వర్గాలు వాణిజ్య బ్యాంకులకు బకాయి పడి వాటిని తిరిగి చెల్లించకుండా వాణిజ్య బ్యాంకులకు టోపి పెట్టబోతున్నారు. అలాంటి సంపన్న వర్గాలు చెల్లించవలసిన రుణాలను చెల్లించకపోయినా పట్టించుకోలేని దుస్థితి ఏర్పడింది. కాని, చిన్నకారు సన్నకారు రైతులు చెల్లించవలసిన రుణాల విషయంలో మాత్రం నిబంధనలు ఖచ్చితంగా పాటించి వాళ్లను ఇబ్బందుల పాలు చేయడం వలన ఆ అప్పులు చెల్లించలేక వాళ్లు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. వాళ్ల రుణాలు అన్నీకలిపినా ఇరవై వేల కోట్లకంటే మించదు. కాబట్టి వాళ్లకు డెట్ రిలిఫ్ ఇచ్చినా, మరొకటి ఇచ్చినా వచ్చిన నష్టం లేదు. కాబట్టి రైతులను అన్ని విధాలా ఆదుకొని వాళ్లను నిలబెట్టాలని కోరుతున్నాను. ఇంకొక చిన్న అంశం ఏమిటంటే, ఈ రైతుల బకాయిలకు సంబంధించి అధికార వర్గాలు ప్రభుత్వానికి మిస్ ఇంటర్‌ప్రిట్ చేసి వారి బకాయిల మాఫి విషయంలో కాని వసూళ్ల విషయంలో కాని తప్పు దారి పట్టిస్తున్నారు. " Bar of suits of application for the recovery of suits in any civil or revenue courts before the expiry of a year from the date of commencement of this Act or such further period not existing one year as the state government may if any. " కాబట్టి నేను అనేదేమంటే రైతు మోసపోయినా, నష్టపోయినా మొత్తం రాష్ట్రమే నష్ట పోతుంది. నేను గత సంవత్సరంలో లెక్కలు చూసాను. హైదరాబాదులో బంగారం ధరలు పడిపోవడానికి కారణం రైతులు కరువు కారణంగా బంగారాన్ని కొనలేక పోవడమే. కాబట్టి, రైతుల సమస్యను తీర్చడానికి వారిని అన్ని విధాలా ఆదుకోవడానికి ఒకఎక్స్‌పర్ట్స్ కమిటీని వేయండి. అదేవిధంగా గ్రామీణ స్థాయి కమిటీ కూడా వేయండి. వారి రుణాల వసూళ్ల విషయంలో మారటోరియం ప్రకటించండి. అంతేకాని, అధికారులు ఇచ్చిన స్క్రిప్టును చదివి యధాతధంగా దానిని అమలు చేసే పద్ధతి మానివేయండి. గత ప్రభుత్వానికి పది సంవత్సరాల నుండి ఐటి మాత్రమే బుర్రలో తిరిగేది.రైతుల సంక్షేమం మాత్రం పట్టేది కాదు. కాబట్టి రైతు సమస్యల విషయంలో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు తోడు ఆయనకు రైతుల సమస్యల పట్ల ఉన్న అవగాహన మనందరికీ తెలిసిందే. ఆయన మండుటెండల్లో రాష్ట్రమంతా తిరిగారు కాబట్టి రైతుల సమస్యల పట్ల ఆయనకు పరిపూర్ణమైన అవగాహన ఉంది. ఆయన ఆచరణయోగ్యమైన చర్యలు తప్పకుండా తీసుకుంటారని ఆశిస్తున్నాను. మనం ఎటువంటి భేషజాలకు పోవలసిన అవసరం లేదు. రైతు ఈ దేశానికి వెన్నెముక అని మనమందరరం అనడమే కాదు. ఆ వెన్నెముకను కాపాడడానికి ఆచరణయోగ్యమైన కార్యక్రమాలను చేపట్టి వారిని అన్ని విధాలా ఆదుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. గత ప్రభుత్వంలో రైతుల పట్ల, రైతు సమస్యల పట్ల మనం చూపించిన శ్రద్ధాసక్తులు ఏపాటివో మనందరికీ తెలిసినవే. కారణాలు ఏవైనా రైతులు అనేక ఇబ్బందులకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇందుకుగాను నేనెవరినో ధూషించాలని కాని హేళన చేయాలని కాని మాట్లాడడం లేదు.

మిస్టర్ స్పీకర్: రైతుల పైన, రైతు సమస్యల పైన ఈ హౌజ్ సానుభూతిని బాధను వ్యక్తం చేయడానికి ప్రతి ఒక్కరూ మాట్లాడవలసిన అవసరం ఉంది. అయితే, మాట్లాడవలసిన వాళ్లు చాలా మంది ఉన్నారు కాబట్టి దయచేసి నా ఇబ్బందిని కూడా అర్థం చేసుకొని సభ్యులు క్లుప్తంగా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. I have to close this discussion at 10.45. Kindly cooperate.

శ్రీ చాడ వెంకటరెడ్డి(ఇందుర్తి)ః అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ముఖ్యమంత్రి గారు సభలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం, దానిపైన కొంత రసాభాసగా చర్చ జరగడం సమంజసంగా లేదండీ.

MR.SPEAKER: The Minister will take note of it.

శ్రీ చాడ వెంకటరెడ్డిః ఏదియేమైనా రైతులకు సంబంధించి ఆత్మహత్యల పరంపర ఎందుకు సాగుతున్నదో, దీనికి గల కారణాలేమిటీ, ఏ రకంగా వీటిని నివారించాలి అనే అంశాలపైన నేను మీ ముందు కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఏది యేమైనప్పటికీ 1997 నుండి రైతుల ఆత్మహత్యలు ప్రారంభం అయ్యాయి. ఎందుకు ప్రారంభమయ్యాయన్న కారణాలు చూస్తే ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ద్రవ్య నిధి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని సంస్కరణలను వేగవంతం చేసినందువల్ల, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూ వచ్చిందని నేను కమ్యూనిస్ట్ పార్టీ తరపున అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను. ప్రధానంగా 1997లో ఏదో ఒకటి రెండు ఆత్మహత్యలతో ప్రారంభం అయి 1998 వరకు, ఆ తదుపరి కూడా ఈ ఆత్మహత్యలు కొనసాగాయి. 1998లో రైతుల ఆత్మహత్యలకు లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా అవి ఆగకుండా కొనసాగడంతో ఆ ఎక్స్‌గ్రేషియాని ప్రభుత్వం ఎత్తివేసింది. 1997 నుండి చూస్తే మొత్తం తెలంగాణా జిల్లాలలో ఇప్పటివరకూ దాదాపు వెయ్యి ఆత్మహత్యలు జరిగినట్లు మా దగ్గర లెక్కలు ఉన్నాయి. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే నూట యాభై ఆత్మహత్యలు జరిగాయని లెక్కలు చెబుతున్నాయి. మన ముఖ్యమంత్రి గారు అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని వాగ్ధానం చేసి ఆ వాగ్ధానం మేరకు మొట్టమొదటిగా ఆ ఫైల్ పైన సంతకం పెట్టారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం గత ప్రభుత్వం ఎండిపోయిన బావులకు బిల్లు మాఫీ చేస్తామని చెప్పినప్పటికీ ఆ పని చేయలేదు. ఈ ప్రభుత్వం గతంలో రైతులకు సంబంధించిన విద్యుత్ బకాయిలు మొత్తం పదకొండు వందల కోట్లు మాఫీ చేయడం అనేది ఒక మంచి పరిణామం. ఇది రైతులకు ఎంతో ఉపశమనం కలిగించే విషయం. వారికి రుణభారం నుండి విముక్తి కలిగించే పరిణామం. ఈ విద్యుచ్ఛక్తికి సంబంధించినవే రైతులకు ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి. అలాంటి వాటిలో బోగస్ కనెక్షన్స్ పేరుతో హెచ్.పికి వెయ్యి, రెండు వేల రూపాయలు వసూలు చేసారు. కాని వాటికి ఇంతవరకు మెటీరియల్ ఇవ్వలేదు. అందువలన రైతులు వాటిని సర్వీస్ కనెక్షన్ తోనే నడుపుతున్నారు. కాబట్టి వారికి వెంటనే మెటీరియల్ ఇప్పించి వారిని ఆదుకోవాలని అభిప్రాయపడుతున్నారు.
ఉ 10.30

అలాగే ఈ వ్యవసాయంలో నష్టానికి ప్రధాన కారణం – కరువు, తుఫానులు, తెగుళ్లు, వడగండ్ల వాన మొదలైన ప్రకృతి వైపరీత్యాలు . ఇవి సంభవించినపుడు ప్రభుత్వాల వైపు నుంచి నామమాత్రమైన ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈవిధమైన నామమాత్రపు ఆర్థిక సహాయం అందించడం వల్ల రైతాంగం కోలుకోలేని పరిస్థితి ఉంది. ఒక ఎకరం వరి పంట నష్టపోతే, రైతుకు నష్టపరిహారం క్రింద కేవలం రూ. 400 లు ఇస్తున్నారు, ఈ మొత్తానికి కనీసం ఒక డిఏపి బస్తా కూడా రాదు. ఇలాంటి పద్ధతులు అవలంబించడం వల్ల రైతు ఆర్థికంగా దివాళా తీసి, అప్పులు పెరిగిపోయి, నిరాశానిస్పృహలకు లోనవుతున్నాడు . అలాంటి రైతు పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించవలసిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. అన్నపూర్ణ అని చెప్పుకునే ఆంధ్రప్రదేశ్‌లో ఈవిధంగా రైతుల ఆత్మహత్యలు జరగడం మనందరికీ కళంకం, బాధాకరం . కావున మనమందరం కలిసి సమైక్యంగా ఈ ఆత్మహత్యలను నిలుపుదల చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా అభిప్రాయపడుతున్నాను.

ముఖ్యమంత్రిగారు ఈ విషయానికి సంబంధించి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా ఆత్మహత్యలు పెరుగుతాయని కొంత మంది మేధావులు అంటున్నారు. ఇది పూర్తిగా అర్థరహితమైనది. ప్యాకేజీ ప్రకటిస్తే ఆత్మహత్యలు పెరుగుతాయని చెప్పడం సిగ్గు మాలిన విషయం, అది కరెక్ట్ కాదు. డబ్బుల కోసం ఎవ్వరూ ప్రాణాలు పోగొట్టుకోరు, భార్యాబిడ్డలకు దూరం కావాలని కోరుకోరు. ఈరోజు రైతు అనేక సమస్యలలో చిక్కుకుని ఉన్నాడు. ప్రధానంగా ఈ ప్రపంచ బ్యాంకు ఒప్పందాల మేరకు ఎరువులు, క్రిమి

సంహారక మందుల మీద సబ్సిడీలు ఎత్తేయడం మూలంగా రైతుకు పెట్టుబడి భారం పెరిగింది, దిగుబడి అనేక కారణాల వల్ల తగ్గిపోయింది. పెట్టుబడి పెరిగిపోయింది, దిగుబడి తగ్గిపోయింది. తాను పండించిన పంటకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర కూడా రాక రైతన్న ఆత్మహత్యకు పూనుకుంటున్నాడు. మా కరీంనగర్ జిల్లాలోనైతే ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లి, కనీస మద్దతు ధర కూడా రాకపోతే నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మల్లయ్య అనే రైతు ధాన్యాన్ని మార్కెట్‌కు తీసు కెళ్లి, కనీస మద్దతు ధరైనా దొరుకుతుందేమోనని రెండు, మూడు రోజులు అక్కడే పడిగాపులు కాచినా ఫలితం లేకుండా పో యింది. చివరకు ఎండ వేడికి తట్టుకోలేక అక్కడికక్కడే తనువు చాలించాడు. రైతుల పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం పరిశీలించి వారిని అన్ని విధాల ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక మెట్ట ప్రాంతాల రైతుల బాధలు వర్ణణాతీతం . బావులు ఎంత లోతుకు త్రవ్వినా అవి అడుగంటుకపోయి పంటలన్నీ ఎండిపోయాయి. బాగా అప్పుల పాలయ్యారు. ఒక్కొక్క సందర్భంలోనైతే బావులు కూలిపోయి ఇద్దరు, ముగ్గురు, ఐదు మంది కూలీలు చనిపోతే రైతు తన సర్వస్వం కోల్పోవలసిన పరిస్థితి వచ్చింది. రైతులకు సంబంధించి కరెంట్ షాక్ తగిలినా, పాము కాటుకు గురైనా వారికి నష్టపరిహారం ఇచ్చే పరిస్థితి లేదు. వీటన్నింటినీ కూడా ప్రభుత్వం తన పరిగణ లోకి తీసుకోవలసిన అవ సరం ఎంతైనా ఉంది. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి దానికి సరైన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

రైతులకు సంబంధించి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో రూ. 4490 కోట్లు సహకార బ్యాంకుల్లో అప్పులున్నాయి. వాణిజ్య బాంకుల్లో దాదాపు రూ. 8659కోట్లు, ఓవరాల్‌గా రూ. 13149 కోట్లున్నాయి. ఇక ప్రైవేటు అప్పులైతే రూ. 30వేల కోట్లు దాటుతుందని అంచనాలున్నాయి. ఏదేమైనా ఈవిధంగా అప్పుల ఊబిలో కూరుకపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరి స్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రిగారు ఎన్నో జాగ్రత్తలు తీసుకుని ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినా అప్పులు కట్టమని సహకార బ్యాంకుల అధికారులు రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. నాదగ్గర ఆ నోటీసులున్నాయి, నేను కూడా నా నియోజకవర్గంలో తిరిగినపుడు ఈ విషయాన్ని గమనించాను. సహకార బ్యాంకు అధికారులు గ్రామాలలో ఒక్కొక్క రైతు వద్దకు వెళ్లి కనీసం వడ్డీ అయినా కట్టండి, తీసుకుంటామని అడుగుతున్న పరిస్థితి ఉందంటే, వారు ఎంత నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారో , ఏవిధమైన పద్ధతులు అవలంబిస్తున్నారో మనం ఒకసారి ఆలోచించాలి. ఈ అధికారులు పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను ఏమీ చేయలేరు గాని రైతులు మాత్రం సునాయసంగా దొరుకుతారు కాబట్టి వారి ఇళ్ల దర్వాజాలను పీకేసి, వంట పాత్రలను బయట పడేసి, భార్యల పుస్తెలను తీసుకెళ్లేటటువంటి అవమానకరమైన పరిస్థితులున్నాయి. అలాంటివి జరగకుండా ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. అటువంటి అనేక సమస్యలకు నేను ఈ సందర్భంగా కొన్ని పరిష్కార మార్గాలు చెప్పదలుచుకున్నాను.

ప్రతి గ్రామంలో అఖిలపక్షపార్టీల సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఎంఆర్ఓ, ఎండిఓ, ఎస్.ఐ లతో ఒక పర్యవేక్షణ కమి టీని ఏర్పాటు చేసి , అక్కడి పరిస్థితులను అధ్యయణం చేసి, రైతులకు కౌన్సిలింగ్ చేసి ఏఏ రైతులు ఏవిధమైన అప్పులు తీసుకు న్నారు, వారి స్థితిగతులేమిటో పరిశీలించి తగు చర్యలకు పూనుకుని రైతులకు ఆత్మస్థైర్యం కలిగించే విధానాలు అవలంబించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సహకార, వాణిజ్య బ్యాంకుల అప్పుల మీద మారటోరియం విధించాలి. ఒక సంవత్సరం పాటు ఎవ్వరూ అడగడానికి వీలు లేదనే పద్ధతిలో నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. సన్నకారు, చిన్నకారు రైతులకు సంబంధించిన అప్పులను కనీసం రూ. 30 వేల వరకు మాఫీ చేయడానికి పూనుకోవాలని నేను అభిప్రాయపడుతున్నాను. 1976 గ్రామీణ రుణ విమోచన చట్టాన్ని నేటి పరిస్థితులకు అనుగుణంగా మార్పు చేసి, దాన్ని పునరుద్ధరించి రైతులను ఆదు కోవాలని ప్రత్యేకంగా నేను అభిప్రాయపడుతున్నాను. అలాగే ఖరీఫ్ పంటలకు సబ్సిడీ పై విత్తనాలు ఇవ్వాలి. మొక్కజొన్న విత్తనా లకు సబ్సిడీ లేదని అంటున్నారు. మెట్టప్రాంతాలలో ప్రధానంగా పండించే ఈ మొక్క జొన్న విత్తనాలకు కూడా సబ్సిడీ ఇచ్చి రైతు లను ఆదుకోవలసిన అవసరం ఉంది. అన్ని రకాల విత్తనాలకు సబ్సిడీ ఇవ్వాలి. ఇప్పుడు ఎవ్వరూ కూడా రైతులకు అప్పు ఇచ్చే

పరిస్థితి లేదు. కాబట్టి ప్రభుత్వమే ప్రత్యేకమైన బాధ్యత తీసుకుని నామమాత్రపు వడ్డీ నాలుగు శాతం గాని అంతకంటే ఇంకా తక్కువ వడ్డీతో రైతులకు ఖరీఫ్‌లో అప్పులు ఇచ్చి వారిని ప్రోత్సహించినట్లయితే వారు వ్యవసాయ పనులు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని నా అభిప్రాయం . ప్రపంచబ్యాంకు, డబ్ల్యుటిఓ విధానాలను మానవీయ కోణం నుంచి ఆలోచించాలి. ఏదో సంస్కరణలను వేగవంతం చేయాలని, వాళ్లు చెప్పిందే చేయాలన్నది కాకుండా రైతుల ఆత్మహత్యలను నివారించడానికి ఒక ప్రత్యేకమైన పద్ధతిలో కృషి సలిపే విధానాన్ని అవలంబించాలని నేను అభిప్రాయపడుతున్నాను. అలాగే వ్యవసాయ దిగుమతులపై సుంకం పెంచాలి. అవసరం లేని వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవడాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఉపసంహరించిన సబ్సిడీలన్నింటినీ పునరుద్ధరించాలి. ఎరువులపై ఉపసంహరించిన సబ్సిడీని తిరిగి కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలి. అలాగే పంటల ధర నిర్ణయ కమిటీలో రైతు ప్రతినిధులే సభ్యులుగా ఉండాలి. కేంద్ర ధర నిర్ణయ కమిటీ ఏదైతే ఉందో అందులో ఎవరో పారిశ్రామికవేత్తలు ఉండడం వల్ల వాళ్లు అసలు రైతులకు గిట్టుబాటుధరల గురించే ఆలోచించడం లేదు. పంటలకు మద్దతు ధర పలకని దౌర్భాగ్య పరిస్థితి ఉంది కాబట్టి ఆ కమిటీలో రైతులకు సంబంధించిన వాళ్లుంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇక్కడ కూడా మన మార్కెట్ కమిటీలలో – ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం తమ వాళ్లను నామినేట్ చేస్తూ పోతుంటుంది. మార్కెట్ కమిటీలలో నామినేషన్ విధానం కాకుండా రైతు ప్రతినిధులను వేస్తే బాగుంటుంది. రైతుల ప్రభుత్వంగా, రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వంగా, ఒక ఆదర్శ ప్రభుత్వంగా నామినేషన్ విధానానికి స్వస్తి పలికి మార్కెట్ కమిటీలలో రైతు ప్రతినిధులనే తీసుకోవడం వల్ల, అక్కడ ఉండే అధికారులను తీసుకోవడం వల్ల రైతులకు న్యాయం జరుగుతుందని, ఉపయోగం కలుగుతుందని నేను అభిప్రాయపడుతున్నాను.

డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి గత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని బ్యాంకుల ద్వారా ఇప్పిస్తామని చెప్పినా, ఏ ఒక్క బ్యాంకు కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. ఇప్పుడు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ సౌకర్యం కల్పిస్తామంటోంది. కల్పిస్తామని చెప్పడమే గాకుండా దాని అమలు చేసి చూపించి రైతాంగానికి ఒక రకమైన విశ్వాసాన్ని ప్రోదిగొలిపేందుకు చర్యలు తీసుకోవాలి. . మాటలు కాదు, చెప్పేది ఒకటి – చేసేది ఒకటి కాకుండా చెప్పేదే చేయాలి, చేసిందే చెప్పాలనే సిద్ధాంతాన్నీ అమలు పరచడం ద్వారా ఈ రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అలాగే ప్రధానంగా పండ్ల తోటలు వడగండ్ల వానల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయి. కరువు ప్రాంతాలలో మామిడి, బత్తాలు తోటలు అక్కరకు రాకుండా పోయాయి, పూర్తిగా ఎండిపోయాయి. వడగండ్ల వాన, ఈదురు గాలుల వల్ల బత్తాయి చెట్లు పైకి లేచిపోయిన పరిస్థితులున్నాయి. ఆవిధంగా నష్టపోయిన రైతులకు చెట్టుకు రూ. 19 లు, రూ. 15 ల చొప్పున నామమాత్రంగా నష్టపరిహారం, ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం సరైన విధానం కాదు. అటువంటి దిగజారిన ఆలోచన మానుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ హౌసంతా ఈరోజు రైతుల సంక్షేమం గురించి, వారి బాగోగుల గురించి, వారి భవిష్యత్తును బాగు చేయడం కోసం ఆలోచిస్తోంది. ఆవేదనలో, నిరాశనిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు – మీకు అండగా మేమున్నామని చెప్పడం ద్వారా ప్రభుత్వం వారికి ఆత్మస్థైర్యం కల్పిస్తూ అన్ని విధాలుగా ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రకటించిన దానికి అడిషనల్‌గా ఇప్పుడు నేను చెప్పినవన్నీ కూడా చేర్చి, దానికొక పరిపుష్టి ఇచ్చి, అమలు చేసే యంత్రాంగాన్ని రూపకల్పన చేయడం ద్వారా భవిష్యత్తులో రైతాంగాన్ని ఆదుకోవాలి.

ఇక ప్రాజెక్టుల సమస్యలకు సంబంధించిన అంశం గవర్నర్ ప్రసంగంలో ఉంది, దాన్ని అందులో చర్చించవచ్చు. మెట్ట ప్రాంతాలలో ప్రధానంగా తెలంగాణాలో సాగునీటి సమస్య అధికంగా ఉంది. తెలంగాణాలో వ్యవసాయ పంపుసెట్లు అధికంగా ఉన్నాయి. అందువల్ల సాగునీటి సమస్య సత్వర పరిష్కారం కోసం ఒక కార్యాచరణ ప్రణాళికకు ప్రభుత్వం పూనుకోవాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడడం మనల్నందరినీ కలచివేస్తున్న విషయం . అత్యంత ప్రాముఖ్యత గల అటువంటి విషయాన్ని చర్చించడానికై పన్నెండవ శాసనసభ ఏర్పడిన సందర్భంలో మొట్టమొదటగా ఈ అంశాన్ని చేపట్టడం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగంపై ఉన్న ప్రేమను సూచిస్తుందే తప్ప ఇంకొకటి కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. మరీ ముఖ్యంగా గత ప్రభుత్వంలో వ్యవసాయమంటే ఏమాత్రం పట్టించుకోకపోవడం, ఏమాత్రం కరుణ లేకపోవడం, ఆనాడు ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లనే, వారు తీసుకున్న తప్పుడు చర్యల వల్లనే ఈ ఆత్మహత్యల పరంపర ఇప్పటికీ కొనసాగుతోందని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఉ.10.40

ఆత్మహత్యల సంఖ్య చూస్తే ఈ రోజు నేను చెప్పడం కాదు, భారతదేశ పార్లమెంటులోనే ఆనాడు హోమ్ మంత్రిగా ఉన్నటువంటి అద్వానిగారు చెప్పడం జరిగింది. చనిపోతున్న నలుగురు రైతులలో ముగ్గురు రైతులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతులే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అది చాలా దురదృష్టకరమైన విషయంగా మనవి చేస్తూ, ఆత్మహత్యలు ఎట్టి పరిస్థితులలోనైనా ఆపాలని , రైతాంగానికి అండగా నిలబడాలని రైతాంగానికి కావలసిన సహాయసహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఉంది. మన రాష్ట్రంలో ని వ్యవసాయ కమతాల సంఖ్య ఒక కోటి ఆరు లక్షలు . వాటిలో చిన్న, సన్నకారు రైతులకు సంబందించినవి ఒక కోటి కమతాలు ఉండగా, మధ్య, పెద్ద రైతులకు సంబందించినవి ఆరు లక్షల కమతాలు మాత్రమే ఉన్నాయి. కోటి సంఖ్యలో ఉన్న చిన్న, సన్నకారు రైతులే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయం ఈ రోజు లాభసాటిగా లేదు. పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. ప్రకృతిని నమ్మిన రైతుకు ప్రకృతి కరుణించకపోవడం వల్ల, ప్రభుత్వ ఆదరణ లభించక, గత్యంతరం లేని పరిస్థితులలో రైతు ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు. గతంలో ఉన్న ప్రభుత్వం ఏ ఒక్కనాడు వ్యవసాయం గురించి మాట్లాడిన పాపాన పోలేదు. స్వయంగా ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుగారు కొన్ని సందర్భాలలో ఈ వ్యవసాయం శుద్ధ దండుగ అన్న సందర్భాలున్నాయి. ఆరోజు ఇక్కడ కూర్చున్న వారు ఆనాడు మంత్రులుగా ఉన్న వ్యక్తులు రైతులకు మతి భ్రమించి ఆత్మహత్యలు చేసుకున్నారనే మాట అన్నారు. మొన్నటి వరకు బిజెపి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఉన్నటువంటి .......

(అంతరాయం)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: రికార్డు ఉంటే చూపమనండి. ఒక మాట. Give me opportunity to clarify.

డా.జి.చిన్నారెడ్డి: బిజెపి ప్రభుత్వంలో మొన్నటి వరకు మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయగారు రైతులు తిన్నది అరగక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతుల పట్ల ఏ మాత్రం ప్రేమ ఉందో, ఎంత శ్రద్ధ ఉందో వారు మాట్లాడే తీరే తెలుపుతుందని మనవి చేస్తున్నాను. కేవలం పది రోజుల క్రితం పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు రాజశేఖర్ రెడ్డిగారు, చనిపోతున్న రైతులకు ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా రూపంలో, యాభై వేల రూపాయలు అప్పులు చెల్లించడానికి ఇస్తామని అన్నారు. అయినా ఆత్మహత్యలు పరంపర కొనసాగుతుంటే కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికీ మీరు లక్షన్నర రూపాయలు ఇస్తున్నందువల్ల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అంటున్నారు. నేను ఒక రైతుగా చెబుతున్నాను. రైతుకు ఉండే ధైర్యం ఈ దేశంలో ఎవరికీ లేదు. రైతు ఎవరి క్రింద ఊడిగం చేయడం లేదు, ఎవరి క్రింద బానిసగా బ్రతకడం లేదు. ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా, ఎన్ని వ్యతిరేక పరిస్థితులు వచ్చినా తట్టుకొని నిలబడగలుగుతున్నాడు. ఆశతో వచ్చే సంవత్సరం అయినా పంట పండుతుందని చూస్తున్నాడు . అలాంటి రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడంటే అది అవివేకము తప్ప ఇంకొకటి కాదు. పత్రికలలో వస్తున్న వార్తలు ఆత్మహత్యలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయని కొంతమంది అంటున్నారు. ఆ విధంగా

అనవలసింది కాదు. అనేక కారణాల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వాటిని పత్రికలలో రైతు ఆత్మహత్యలుగా చిత్రీకరించడానికి ప్రభుత్వం తరపున వచ్చే లక్షన్నర రూపాయలు పొందడానికి కొంత ప్రయత్నం జరుగుతుంది తప్ప ఇంకొకటి కాదు. అలాంటి వా టిని సరళీకృతం చేసి, సాధ్యమైనంత వరకు ఎవరైతే అప్పుల బాధలో ఉండి, వ్యవసాయం భారమై కుటుంబాన్ని పోషించలేక చనిపోయారో అలాంటి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇంగ్లీషులో ఒక SAYING ఉంది. "Any thing can wait, but not agriculture". మీరు తొమ్మిది సంవత్సరాలుగా ఈ వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారు. దీనికి సంబంధించి ఒక ఉదాహరణ చెబుతాను. వ్యవసాయ రంగం ఒక ఏనుగు లాంటిది. అలాంటి ఏనుగుకు తగినంత మేత పెడితేనే ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటుంది. దానికి తగినంత మేత పెట్టకపోగా, కనీసం ఎండుగడ్డికూడా పెట్టలేక పోయారు. అలాంటి ఏనుగు నిలబడి ఉన్నప్పుడు నడిపించడం సులభసాధ్యం . కాని ఏనుగు కూర్చుని ఉంటే లేపడం ఎవరి తరం కాదు. చాలా కష్టం . ఏనుగులాంటి వ్యవసాయాన్ని మీ చర్యల వల్ల, నిరాదరణ వల్ల ఏనుగు కూర్చుండిపోయింది. దానిని మరల తిరిగి నిలబెట్టి యథావిధిగా నడిపించే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు.

ఈ రాష్ట్రంలో ఎన్నో వ్యవసాయాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటి మీద దృష్టి పెట్టారా? ఒక సమయంలో వెయ్యి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పదకొండవ శాసనసభలో అనేక పర్యాయాలు ప్రశ్నోత్తరాల సమయంలో దీని గురించి ప్రస్తావించాము. వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్సులో పదే పదే ప్రస్తావించగా కొన్ని పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. అది కూడా రెగ్యులర్ పోస్టులు కాకుండా కాంట్రాక్టు బేసిస్‌లో కొంతమంది ఎమ్‌పిఒలను అపాయింట్ చేశారు. వారికి ఉండే క్వాలిఫికేషన్ ఏమిటి? అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్సు అందుబాటులో ఉండగా, వారికి కావలసిన వారిని టెన్త్‌క్లాస్, ఇంటర్మీడియెట్, ఆర్డినరి గ్రాడ్యుయేట్సును ఎమ్‌పిఒలుగా అపాయింట్ చేశారు. అటువంటి వారు రైతులను ఏ విధంగా ఆదుకుంటారని అడుగుతున్నాను. అవసరమైన అగ్రికల్చర్ ఆఫీసర్లను చాలా తక్కువ సంఖ్యలో ఫిలప్ చేయడం జరిగింది. వ్యవసాయ విశ్వ విద్యాలయంలో గొప్ప రిసెర్చ్ జరుగుతోంది. అలాంటి ప్రయోగ ఫలితాలు రైతుకు అందించే అనుసంధాన కర్తగా పనిచేసే వ్యవసాయాధికారులు పూర్తిగా ఖాళీగా ఉండడం వల్ల రైతుకు ఏ మాత్రం సాంకేతిక సలహాలు దొరకకుండా పోయాయని మనవి చేస్తున్నాను. ఆ సందర్భంలో రైతుకు కావలసిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఏ మాత్రం మీరు అందుబాటులో ఉంచారో ఒకసారి మననం చేసుకోమని కోరుతున్నాను. ఇప్పుడే టిఆర్ఎస్ తరపున మాట్లాడిన నాయకులు చెప్పడం జరిగింది. పురుగు మందులు కల్తీవి దొరుకుతున్నాయని అన్నారు. అవి కూడా మీ పార్టీ నాయకులు గుంటూరులో తయారు చేస్తున్నారు. ........

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకర్ రావుః పేరు చెప్పండి.

డా.జి.చిన్నారెడ్డిః ఒకసారి ఎరువుల విషయం చూడండి. నెల్లూరులో ఆనాడు సమాచార మంత్రిగారికి సంబందించిన వ్యక్తులు ఎరువులు తయారు చేస్తున్నారు. సప్లై చేస్తున్నారు. ఎరువుల బదులు బస్తాలలో బూడిద నింపుతున్నారు. వాటిని కలెక్టర్ పట్టుకున్నా కూడా మీ అధికారాన్ని ఉపయోగించి వారి మీద కేసు కాకుండా వారిని తప్పించిన ఘనత మీది కాదా? ఇంకేదైనా పేరు చెప్పమంటే చెబుతాను దయాకర్‌రావుగారికి.

ఉ 10.50

అధ్యక్షా, అందుకని ఎరువుల విషయంలోగాని, పురుగు మందుల విషయంలో గాని, విత్తనాల విషయంలోగాని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే మాట మీకు మనవి చేస్తున్నాను. రైతుకి కావలసినటువంటి రుణసౌకర్యం చూస్తే ఈ రోజు

నేను ఏదైతే మనవి చేస్తున్నానో దాదాపుగా కోటి కమతాలు వుండే చిన్న, సన్నకారు రైతులు ప్రభుత్వం ఇచ్చే రుణసహాయం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. అటువంటి రుణ సహాయాన్ని ఈ రాష్ట్ర వ్యాప్తంగా కనుక లెక్కకడితే దాదాపుగా 30వేల కోట్ల రూపాయల రుణ సహాయం రైతాంగానికి అవసరమవుతుందనే మాట మీకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తరపునుండి గాని, కోఆపరేటివ్ బ్యాంకులు, జాతీయ బ్యాంకులు ఈనాడు కేవలం ఎనిమిది నుండి తొమ్మిది వేల కోట్లకు మించి అప్పులు ఇవ్వలేకపోతున్నాయి. ఈనాడు అనేకమైనటువంటి రిపోర్టులు కనుక చూస్తే రైతుకి కావలసినటువంటి రుణ సహాయంలో కేవలం 25 శాతం మాత్రమే ప్రభుత్వం తరపునుండి గాని, సంస్థల ద్వారా మాత్రమే దొరుకుతుంది. మిగతా 75 శాతం రుణ సహాయం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుండి రైతులు పొందడం జరుగుతుంది. ఉత్తర తెలంగాణా ప్రాంతాలలో ఈనాడు వరంగల్, కరీంనగర్ జిల్లాలలో రైతుల ఆత్మహత్యల సంఖ్య చాలా ఎక్కువగా వున్నాయి. దాని తరువాత మహబూబ్‌నగర్ జిల్లా వస్తుంది. ఈ జిల్లాలలో ఆత్మహత్యలు చేసుకున్న ఏ రైతు కుటుంబాన్ని అడిగినా అప్పు ఇచ్చే వడ్డీ వ్యాపారుస్తులు పెట్టేటటువంటి అవమానాలను భరించే శక్తిలేక ఆ రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడని రైతుకి సంబంధించిన కుటుంబ సభ్యులు చెప్పే పరిస్థితులు వున్నాయి. వడ్డీ వ్యాపారుస్తులు కేవలం డబ్బు రూపంలో అప్పు ఇవ్వకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సప్లయ్ చేస్తున్నారు. వాటినన్నింటినీ కూడా డబ్బు రూపంలో ఖాతా పుస్తకంలో వ్రాస్తున్నారు. వారు అందిస్తున్నటువంటి విత్తనాలు నకిలీ. ఎరువులు నకిలీ. పురుగుమందులు నకిలీ. వాటిని చేనుపైన కొడితే పురుగు చావదు కాని, ఆ పురుగులను తీసుకొని వచ్చి పురుగుమందుల డబ్బాలో వేసినా కూడా ఆ పురుగులు చనిపోవడం లేదనే మాట కూడా మీకు మనవిచేస్తున్నాను. అటువంటి నాసిరకం ఎరువులను గాని, పురుగు మందులను గాని, విత్తనాలను గాని వడ్డీ వ్యాపారస్తులు రైతుకి అందుబాటులో వుంచినందువలన రైతు పూర్తిగా నష్టపోయి, పంట దిగుబడి లేనందువలన అప్పులను తిరిగి చెల్లించలేకపోతే, వడ్డీ వ్యాపారస్తులు కొంతమంది గూండాలను వెంటబెట్టుకొని పోయి, రైతులపై వారు చేసే అత్యాచారాల వలన, అవమానాల వలన రైతు ఆత్మాభిమానం వున్న వ్యక్తి కాబట్టి వీటికి తలవంచలేక రైతులు ఈ రోజున ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతున్నది. ఈ ఆత్మహత్యలను ఆపాలంటే మనమందరమూ కూడా చిన్న, సన్నకారు రైతాంగానికి కావలసిన రుణ సౌకర్యం పూర్తి స్థాయిలో అందించాలంటే జాతీయ బ్యాంకుల ద్వారా గాని, సహకార వ్యవస్థల ద్వారా గాని అందించవలసిన అవసరం వుంది. ఈ విధమైన అప్పులపై గతంలో సహకార సంస్థలు 18 శాతం వడ్డీ వసూలు చేయడం జరిగింది. ఈనాడు క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలోని గౌరవ ముఖ్యమంత్రిగారు రైతాంగానికి కేవలం 3 శాతానికి లేదా 25 పైసలకు మాత్రమే అప్పులు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల ముందు ప్రచారంలో చెప్పడం జరిగింది మరియు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. దాని వలన రైతులకు ఎంతో సహాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా విత్తనాలు, ఎరువుల విషయంలో గాని, పురుగుల మందుల విషయంలో గాని ఏమాత్రం, ఎవ్వరూ రాజీ పడకుండా నాణ్యత కలిగిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించవలసిన బాధ్యత మన మీద వుందని కూడా మీకు మనవి చేస్తున్నాను. దాని తరువాత రైతులు పండించిన పంటలకు వారికి గిట్టుబాటు ధరలు లభించడం లేదు. అదే విధంగా రైతులు వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి పెరిగింది. వారు పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ఆదాయం వస్తే రైతులు సంతోషంగా వుండగలుగుతారు. ఒక ప్రక్క పెట్టుబడి పెరిగి, మరొక ప్రక్క ఆదాయం తగ్గుతుంటే రైతు కుటుంబాన్ని పోషించే పరిస్థితిలో లేడు. రైతుకి కావలసినటువంటి గిట్టుబాటు ధర ఇప్పించడానికి కృషి చేయాలి. గ్లోబలైజేషన్ తరువాత, లిబరలైజేషన్ తరువాత, డబ్ల్యు.టి.ఓ., అగ్రిమెంట్ తరువాత విదేశాల నుండి ఆహార ధాన్యాలకు సంబంధించిన దిగుమతులు చాలా పెరిగాయి. వీటిని ఆపవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంలో సహకార శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించేటప్పుడు శ్రీ శరద్ పవార్ గారు చక్కెర దిగుమతులను ఆపేస్తామని అన్నారు. చక్కెర ధర పెంచడానికి గాను మన దేశంలో స్వయం సమృద్ధిగా పండించడానికి అవకాశమున్నటువంటి ఆహారధాన్యాలకు సంబంధించి దిగుమతుల మీద ఆధారపడకుండా కష్టపడి పండించే మన రైతుకు గిట్టుబాటు ధర ఇప్పించడానికి గాను తప్పకుండా దిగుమతులను ఆపవలసిన అవసరం ఎంతైనా వుందనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో వున్నటువంటి మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం పరిస్థితిని గమనిస్తే 40 శాతం పొలాలకు మాత్రమే ఈరోజున నీటిపారుదల సౌకర్యం అందుతుంది. 60 శాతం పొలం వర్షాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఆత్మహత్యల విషయానికి సంబంధించి మెట్టప్రాంతాలలో వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులే

ఈ రోజున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గతంలో దాదాపు 46 వేల కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తీసుకొని రావడం జరిగింది. ఏ ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి అయిందా అని పరిశీలిస్తే భూతద్దంలో పెట్టి వెతికినా దొరకదనే మాట నాకంటే ముందు మాట్లాడిన పెద్దలు చెప్పడం జరిగింది. డబ్బు ఖర్చు అయింది కాని ఒక్క ఎకరం కూడా పెరగలేదు. పెరగలేదు సరికదా, నీటిపారుదల సౌకర్యాలు వుండే విస్తీర్ణం తగ్గింది. చెరువుల క్రిందగాని, కుంటల క్రింద గాని, కాలువల క్రింద గాని, ప్రాజెక్టుల క్రింద గాని పెరిగినటువంటి విస్తీర్ణం రైతు కష్టపడి సొంతంగా బోరుబావి వేసుకొని, మోటారు పెట్టుకొని, పైపులైను వేసుకొని పొలాన్ని సాగుచేయడం వలన పెరిగింది. దానిని గత ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పుకొని చిత్రీకరించడం జరిగింది. అందుకనే ఈనాడు కొత్తగా ఎన్నుకోబడిన ఈ ప్రభుత్వం ప్రాధాన్యతలను ఎంచుకొని, 26 ప్రాజెక్టులను ఎంపిక చేసుకొని, ఈ 26 ప్రాజెక్టులను పూర్తిచేయడానికి దాదాపు 46 వేల కోట్ల రూపాయల అప్పు అవసరమవుతుందని, బడ్జెట్ అవసరమవుతుందనే మాట కూడా మీకు స్పష్టంగా మనవి చేయడం జరిగింది. అయితే గత ప్రభుత్వం వారు తీసుకువచ్చిన 45వేల కోట్ల రూపాయలు ఈ 26 ప్రాజెక్టుల పైన ఖర్చు పెడితే ఈనాటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలం అయివుండేదనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను. కాని గత ప్రభుత్వానికి ఎంతసేపు ప్రజల నుండి ఓట్లు ఏవిధంగా రాబడదామనే ఆలోచన తప్ప ఇంకొక ఆలోచన లేదు. వారికి సైకిల్ ఇద్దామా, సిలిండర్ ఇద్దామా, బియ్యం కార్డు ఇద్దామా అనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదనే మాట కూడా మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల పైన ఎటువంటి శ్రద్ధ చూపలేదు. వాటి శాశ్వత అభివృద్ధిపై ఎప్పుడూ కూడా దృష్టి పెట్టలేదు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులు నూటికి నూరు శాతం వ్యవసాయం మీద ఆధారపడి వున్నప్పటికీ గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా రైతులపై కనికరం చూపలేదు. అందువల్లనే వారు చేసిన తప్పిదాల వలననే ఈనాటికీ కూడా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది. దయచేసి నేను అందరినీ కోరేదేమిటంటే ఈరోజున శ్రీ వై.యస్. రాజశేఖర రెడ్డిగారి ఆధ్వర్యాన ఏర్పడిన ప్రభుత్వం రైతాంగానికి ఎంతో అండగా నిలబడుతుంది. రైతుల క్షేమానికి కట్టుబడి వుంటుందని, రైతుల బాధను మన బాధగా స్వీకరిస్తుందని, వారిని ఆదుకోడానికి సిద్ధంగా వుందని చెప్పడానికి ఈ శాసన సభలో ఈ రోజున రైతుల ఆత్మహత్యలను ఒక ముఖ్యమైన అంశముగా గుర్తించి మనమందరమూ చర్చిస్తున్నాము. ఈ సభలో అన్ని పార్టీల నాయకుల పక్షాన ఒక సందేశం రైతాంగానికి వెళ్లాలి. కష్టాలలో వుండే రైతాంగాన్ని మనమందరమూ ఆదుకుంటామని, వారికి అండగా వుంటామని, రైతులు ఎటువంటి ఆత్మహత్యలకు పాల్పడవద్దు అనే సందేశాన్ని రైతాంగానికి అందించవలసిన అవసరమున్నదనే మాట కూడా మీకు మనవిచేస్తున్నాను. ఆ దిశగా ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టినా కూడా వాటికి మనమందరమూ సంపూర్ణమైన మద్దతు ఇవ్వవలసిన అవసరముందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను.

ఉ. 11.00

అధ్యక్షా, ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా మెట్ట ప్రాంతాలలో జరుగుతున్నాయి. రెయిన్ షాడో ఏరియాస్‌లో జరుగుతున్నాయి. ఇలాంటి ప్రాంతాలలో చిన్న, సన్నకారు రైతులు తమకుండే రెండు, మూడు లేక అయిదు ఎకరాలపై ఆధారపడకుండా, వ్యవసాయానికి అనబంధంగా ఉండే agriculture allied sectors తో, ఆ రైతుకు రెండు గేదెలు ఇప్పించడమో లేక పది గొర్రెలు ఇప్పించడమో లేక చిన్న పౌల్ట్రీ ఇప్పించడమో లేక ఇరవై ముప్పై కోళ్లు ఇప్పించడమో చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేసినట్లయితే, ఒకవేళ వర్షం లేక ఎటువంటి పంట పండకపోతే పాలు అమ్ముకొని బ్రతకడం జరుగుతుంది. అదే విధంగా గొర్రెలను పెంచి పోషించి పెద్ద అయిన తరువాత వాటిని అమ్ముకొని బ్రతకడం, కోళ్లను పెంచి వాటి గ్రుడ్లు అమ్ముకొని బ్రతకడం జరుగుతుంది. కాబట్టి అలాంటి వాటిపైన ప్రభుత్వ స్కీమ్స్ ఉండాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా cropping patternలో మిక్స్‌డ్ క్రాపింగ్ అమలుచేయవలసిన అవసరం ఉంది. వర్షాలు సరిపడా లేక పప్పుధాన్యాలు, జొన్నలు, మొక్కజొన్నలు, సజ్జలు చాలా తక్కువ లోతుకు పోతున్నాయి. వర్షాలు సరిగ్గా ఉన్నప్పుడు మాత్రమే పంట బాగా వస్తుంది, ఎలాంటి ఇబ్బందులు ఉండవు. మధ్యలో పదిహేను రోజులో, నెల రోజులో గ్యాప్ వస్తే ఆ పంట ఎండిపోతుంది. అందుకని కందులు, మునుములు, గ్రీన్ గ్రామ్, ఆముదం వంటి పంటలు ఇంటర్ క్రాపింగ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఒక పంట పోయినా కూడా రెండవ పంట రావడానికి ఆస్కారం ఉంటుంది.

అదే విధంగా ఈనాడు వ్యవసాయదారుడు తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో, మెట్ట ప్రాంతాలలో బోరు బావుల పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాడు. రైతు బోరు బావులను తన స్వంత డబ్బుతో వేయించుకున్నప్పుడు నీళ్లు రాకపోతే, ఒకవేళ వచ్చినా, ఆరు మాసాలు లేదా సంవత్సరం లోపు ఎండిపోతే ఆ రైతు చేసిన అప్పు అతనికి భారంగా ఉండిపోతుంది. అందుకని, వేసినటువంటి బోరులకు ఇన్సూరెన్స్ వర్తింపజేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. బోర్ ఫెయిల్యూర్ అయితే రైతు పెట్టిన పెట్టుబడి తిరిగి రైతుకు వచ్చే మాదిరిగా ఇన్సూరెన్స్‌తో లింక్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు రైతు రెండు, మూడు లేక నాలుగు బోర్లు వేయించినప్పుడు ఫెయిల్ అయితే ఒక్కొక్క బోరుకి ఇరవై వేల చొప్పున ఎనభై వేలు, మోటారుకు పైప్‌లైన్‌కు కలిపి మొత్తం లక్ష రూపాయల వరకు అవుతుంది. కాబట్టి దీనిపైన ఇన్సూరెన్స్ కనుక పెట్టినట్లయితే రైతుకు లాభం చేకూరుతుందని తెలుపుతున్నాను. అదే విధంగా క్రాప్ ఇన్సూరెన్స్ కూడా ఎంతో లోపభూయిష్టంగా ఉంది. కాబట్టి క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను శ్రద్ధతో ప్రతి రైతుకు అందే విధంగా చేస్తే ప్రభుత్వం పైన భారం తగ్గుతుందని మనవి చేస్తున్నాను. బ్యాంకు నుండి అప్పు తీసుకునే రైతుకు ఇన్సూరెన్స్ కల్పించే ఏర్పాటు చెస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పురుగుల వల్ల, రోగాల వల్ల కాని పంటకు నష్టం వాటిల్లితే రైతుకు ఈ భీమా వర్తింప చేయాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

జాతీయ బ్యాంకుల నుండి కోపరేటీవ్ బ్యాంకుల నుండి అప్పు తీసుకునే రైతులకు ఈ బీమా వర్తిస్తుంది కాని వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పు తీసుకునే రైతులకు ఈ బీమా వర్తించడం లేదు. అందుకని, అవసరమైతే చిన్న, సన్నకారు రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ప్రీమియం చెల్లించగలిగితే ఆ కంపెనీ నుండి ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ప్రతి రైతుకు కలుగుతుంది. కాబట్టి కాంప్రిహెన్సీవ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ క్రింద కవర్ చేయగలిగితే ఆ పాలసీకి కొంత డబ్బు ప్రభుత్వం కట్టగలిగితే అటు ప్రభుత్వానికి ఇటు రైతుకు భారం పడదు. ఒకసారి రైతు పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తే ఏ రైతు కూడా ఆత్మహత్యకు పాల్పడదని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, గతంలో రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకునిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆత్మహత్యల విషయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ వేయడం జరిగింది. వారు పంపినటువంటి పిటీషన్‌ను దృష్టిలో పెట్టుకొని ..........

( తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి నిలబడ్డారు )

మిస్టర్ స్పీకర్: సలహాలు ఇస్తున్నారు కదా, కూర్చోండి.

అధ్యక్షా, శ్రీ కె.వేణుగోపాల రెడ్డి అనేటువంటి ఐ.ఎ.ఎస్ అధికారిని నియమించి, రైతుల యొక్క ఆత్మహత్యల పై క్షుణ్ణంగా పరిశీలన చేయమని కోరారు. అలాంటి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్‌ని, శ్రీ కె. వేణుగోపాల రెడ్డి గారు ఇచ్చినటువంటి రిపోర్టును రాష్ట్రప్రభుత్వానికి పంపించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆనాడు ఉన్న ప్రభుత్వం శ్రీ వేణుగోపాల రెడ్డి గారు ఇచ్చినటువంటి రికమండేషన్స్‌ని కాని రిపోర్టును కాని ఏ ఒక్కనాడు ఈ సభ టేబుల్ పైన పెట్టడం కాని, దాని పై చర్చించడం కాని చర్య తీసుకోవడం కాని జరగలేదు. ఈ రిపోర్టు పైన కోర్టు నుండి ఆదేశాలు కూడా వచ్చాయి. అది ఇంప్లిమెంట్ చేయాలని మనవి చేస్తున్నాను. హ్యూమన్ రైట్స వయోలేట్ అయ్యాయి, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. చలనం లేనటువంటి తెలుగుదేశం ప్రభుత్వానికి చలనం తీసుకురావడానికి హ్యూమన్ రైట్స్ కమీషన్ ప్రయత్నం చేసినా కూడా ఎలాంటి చలనం లేదని మనవి చేస్తున్నాను. అందుకని, ఈ రిపోర్టును తూచా తప్పకుండా ఇప్పుడైనా ఇంప్లిమెంట్ చేయాలని మనవి చేస్తున్నాను.

అందులో భాగంగా ఈరోజు రైతులకు ఇచ్చేటువంటి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా విషయం కూడా నేను మీతో మనవి చేస్తున్నాను. ఆత్మహత్యల విషయంలో ప్రభుత్వం సరైనటువంటి లెక్కలు చూపకపోతే, ఆనాడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సెక్రటరీగా, నేను కూడా చీఫ్ సెక్రటరీగారికి ఉత్తరం రాయడం జరిగినా ఎటువంటి సమాధానం అందలేదు. పదిసార్లు కలవడం కూడా జరిగింది కాని ఏ ఒక్కనాడు సమాధానం అందించలేదు. వారు చాలా గోప్యంగా ఉంచడానికి ప్రయత్నం చేసారు. అదే విధంగా రాజ్యసభ సభ్యులైన దాసరి నారాయణ రావు గారు కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులుని అడుగగా, వారు ఇచ్చినటువంటి సమాధానం మేరకు 583 రైతుల ఆత్మహత్యలు గత మూడు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయని చెప్పడం జరిగింది. ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం స్పందించ లేదు, తగిన చర్యలు తీసుకోలేదు. రైతు శాపం వారికి చుట్టుకుంది. అందుకని ఈ ప్రక్క కూర్చోవలసిన వారు ఆ పక్క కూర్చున్నారు. రైతు శాపం చిన్నది కాదు. కాబట్టి రైతులను ఆదుకోడానికి ప్రతిపక్షంలో ఉన్నా తగు సూచనలను ఇవ్వాలని, కేవలం విమర్శలు మాత్రం చేస్తే సరిపోదని మనవి చేస్తున్నాను. ఈనాడు కరవు ఉన్నప్పుడు మనకి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏప్రిల్, మే నెలలలోనే రైతుల ఆత్మహత్యల ఎక్కువగా జరుగుతున్నాయి. ఈనాడు మనం చూసినట్లయితే, 35-40 సంవత్సరాల మధ్య వయసులోని రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లలో 70 శాతం మంది ఉన్నారని మనవి చేస్తున్నాను.

ఉ 11.10

అందుకని ఈ 35 నుంచి 45 సంవత్సరాల వరకు ఉన్న ఏజ్ గ్రూప్ చాలా సెన్సిటివ్ ఏజ్ గ్రూప్ అన్న మాట కూడా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఏప్రిల్, మే రెండు మాసాలు చాలా ముఖ్యమున్న మాట మనవి చేస్తున్నాను. అందుకని ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ ఆత్మహత్యలకు కారణాలు ఏవైతే ఉన్నాయో వాటిని గుర్తించి తగిన చర్యలు శాశ్వత ప్రాతిపదికన తీసుకుంటేనే మనం ఈ ఆత్మహత్యలను ఆపగలిగిన వారం అవుతాము. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులలో, కరవు పరిస్థితులలో రైతు వ్యవసాయం చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. కాబట్టి కరవుకు ఈనాడు విరుగుడుగా సాగునీరు అందించడం తప్ప మరొకటి కాదు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి కృష్ణా, గోదావరి జలాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. మరీ ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో పూర్తిగా మెట్ట సేద్యం పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ఆదుకోవడానికి అక్కడున్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి మనం సాగునీరు అందించగలిగితే చాలా గొప్ప విషయం అన్న మాట మనవి చేస్తున్నాను. దానికి కావలసిన ప్రణాళిక రూపొందిస్తున్నామని మనవి చేశారు. 46 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అన్నారు. 26 పెండింగ్ ప్రాజెక్టులు ఐడెంటిఫై చేశామన్నారు. తప్పకుండా ఈ ప్రాజెక్టుల పైన శ్రద్ధ పెట్టి పూర్తి చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా మెట్ట ప్రాంతాలలో హార్టికల్చర్‌ను ఎంత వీలైతే అంత పెంచవలసిన అవసరం ఉంది. ఈ హార్టికల్చర్ వల్ల రైతులు వేసిన పంటలకు లాభమే కాకుండా ట్రీ కవరేజ్ పెరుగుతుంది. అఫార్‌స్టేషన్ దొరుకుతుంది. కాబట్టి వర్షాలు పడడానికి అవకాశం ఉంటుంది. 33 శాతం ఎకలాజికల్ బ్యాలెన్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి 33 శాతం అడవులు అవసరం అనుకుంటున్నాము. దానివల్ల హార్టికల్చర్ పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం డ్రిప్ పైన, స్ప్రింక్లర్స్ పైన 50 శాతం సబ్సిడీ ఇస్తుంటే ఈనాడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ డ్రిప్ పైన ఇస్తున్న మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా మనం ఈ మెట్ట ప్రాంతాలలో ఎక్కడైతే లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకున్నామో దానికి కరెంటు బకాయిలు కట్టలేక ఆ లిఫ్ట్ ఇరిగేషన్స్ మూత పడ్డాయి. అలాంటి లిఫ్ట్ ఇరిగేషన్స్ రివైవ్ చేయడానికి పునః ప్రారంభం చేయడానికి రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో కరెంటు బకాయిలు మాఫీ చేస్తున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు కూడా మేము ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పడం చాలా గొప్ప విషయం అన్న మాట మనవి చేస్తున్నాను.

ఈనాడు మహబూబ్ నగర్ జిల్లాకు వస్తే బీమా ఎత్తిపోతల పథకం కాని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాని, నెట్టంపాడు, దుమ్ముగూడెం కాని ఏవైతే అడుగుతున్నామో వాటికి ఎక్కడైనా డబ్బులు తీసుకు వచ్చి పూర్తి చేయాలి. వాటిని పెంచిన ఎలక్ట్రిసిటీ ఛార్జీల ద్వారా మెయిన్‌టెయిన్ చేయాలంటే సాధ్యం కాదు. అందుకని ప్రభుత్వం కనికరించి రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతులు వేసుకున్న బోర్లకు, బావులకే కాక లిఫ్ట్ ఇరిగేషన్‌కు కూడా ఉచితంగా కరెంటు ఇస్తామని తీసుకున్న నిర్ణయం చాలా గొప్ప నిర్ణయం. రైతులకు ఉపయోగమైనది అన్న మాట నేను సవినయంగా మనవి చేస్తున్నాను. నూటికి డభై శాతం వ్యవసాయం మీద ఆధారపడిన గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగాన్ని ఆదుకొవడానికి ఈనాడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు సహకరించవలసిందిగా నేను కోరుతున్నాను. ముఖ్యంగా ఈ ఆగస్టు హౌస్ ద్వారా ఒక సందేశం బయటకు పోవలసిన అవసరం ఉంది. మేము అందరమూ మీకు అండగా ఉన్నాము. మీ మనో నిబ్బరం వీడవద్దు, మీ బాధలలో, కష్టాలలో మేము ఆదుకుంటాము, ఆత్మహత్యలకు పాల్పడవద్దు అన్న సందేశం పోవాలి. అదే విధంగా జరిగిన ప్రతి ఆత్మహత్య రైతు ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ అదే కనుక జరిగితే రైతుకు అందే లాభం కొంత కాలానికి ఆగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి నిజంగా కష్టాలలో ఉన్న రైతులను, చనిపోయిన రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. లక్ష రూపాయల డబ్బు వారి అవసరాలకు, రుణం తీర్చుకోవడానికి రు.50 వేలు ఇవ్వడం వారి పిల్లలు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే ఏర్పాటు చేయడం, వారు బతకడానికి అప్పులు ఇవ్వడం, ఇంటిలో ముసలి వారు ఉంటే వారికి వృద్ధాప్యపు పెన్షన్ ఇప్పించడం అనే ఒక గొప్ప ప్యాకేజీను ఇస్తున్నారు కాబట్టి దానిని అందరమూ కూడా మంచిగా చూడడానికి ప్రయత్నం చేయాలని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఒక రైతు బాంధవుడిగా, వ్యవసాయం అంటే ఏమిటో తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యకు సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాను.

ఒకసారి చంద్రబాబు నాయుడు గారికి, ఆ పక్క కూర్చున్న జనార్ధన రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. వారు రెండు ఎకరాల పొలం కొని వ్యవసాయం చేస్తే వారికి వ్యవసాయంలో ఉన్న కష్టాలు తెలుస్తాయి. 24 గంటలూ రాజకీయం చేస్తే మానిప్యులేషన్ తప్ప ఇంకేమీ ఉండదు. కేవలం ఫోటోల కొరకు నాగలి పట్టుకోవడం కాకుండా ఎక్కడైనా నిజంగా వ్యవసాయం చేసుకునే పరిస్థితి కల్పించుకోవాలని కోరుతున్నాను. వారికి ఇప్పుడు పని కూడా లేదు కాబట్టి విరామం ఉంది కాబట్టి ఇప్పటికైనా ప్రయత్నం చేస్తే బాగుంటుంది, భవిష్యత్తుకి పనికి వస్తుంది అన్న మాట మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, వారు నా పేరు తీశారు. మేము అంతా కూడా ఎంతో బాధతో ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గతంలో ఎన్నడూ లేనంతగా రైతులు ఆత్మహత్యలు జరుగుతూ ఉంటే, 15 రోజులలో 200 మందికి పైగా దాదాపు ఇప్పటికే చనిపోతే ఆ బాధతో ఇక్కడకు వచ్చి ముఖ్యమంత్రి గారు ఏదైతే స్టేట్‌మెంట్ చదివారో దాని పైన మేము సజెషన్స్ ఇవ్వాలని అనుకుంటే మమ్ములను వెళ్లి వ్యవసాయం చేయమనడం ఏమిటి? బై ప్రొఫెషన్ నేను ఒక డాక్టర్‌ని. నేను హెల్త్ మినిస్టర్‌గా ఉన్నాను.

(అంతరాయం)

చిన్నా రెడ్డి గారు నా గురించి ఇక్కడ మాట్లాడారు. ఆయన మాట్లాడిన దానికి నేను చెబుతున్నాను. గంగాపురం అనే గ్రామంలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఆనాడు ఒక డాక్టర్‌గా అక్కడ వెంటనే కౌన్సిలింగ్ చేయవలసిన అవసరం ఉంది సైకాలజిస్టులను పంపిద్దాము అంటే దానిని వక్రీకరించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం? అధ్యక్షా, మొన్న మా జిల్లాలో మా కలక్టర్ గారు పిలిచారు.

(అంతరాయం)

ఈ రైతుల ఆత్మహత్యల గురించి మొన్న మా జిల్లాలో మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో గౌరవనీయ చిన్నా రెడ్డి గారు చెప్పింది రైతులు అప్పులు తీసుకుని జూదాలు ఆడి ఆత్మహత్యలు చేసుకున్నారు అని చెప్పి ఇక్కడ ఈ విధంగా మాట్లాడడం ఎంతవరకు న్యాయమో, వారికి ఎంత ప్రేమ ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. నాకు వారు వ్యవసాయం చేసుకోమని సలహా ఇస్తున్నారు. తరువాత మాకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మేము కూడా రైతుల గురించి ఎన్నో సజెషన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. చిన్నా రెడ్డి గారు మేము కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాము. రైతుల గురించి ఎంతో చేసాము.

ఉ.11.20

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta) : Speaker Sir, as we all know, the backbone of India's economy has always been agriculture, farming and farmers and the feel good factor can be achieved only when the farmers feel good. And we also know that 70% of the people of this country and the State live in the rural areas. And to achieve any sort of shining, the people living in the rural areas have to be happy and the recent verdict of the people for the Centre and the State is very clear. They have said it very clearly. If the rural people are shining and the farmers are feeling good, then only, the Government and the country is going to feel good. 60% of the State's, 76 million population depend on agriculture for their livelihood. If we go through the past history, the State witnessed farmers' suicides during the period from 1985-1987. It is very unfortunate that right from the day, the farmers started committing suicides during the years1985-1987, the then regime of the Government was that of the Telugu Desam Party. And again when the suicides of the farmers started during 1995-1998, again the ruling party then was the Telugu Desam Party. The suicide of the farmers, what I feel is, because of the severe drought which the State of Andhra Pradesh is facing continuously for the last four to five years. It is not only the drought but also the failure of the completion of irrigation projects and not only the severe drought and the failure of irrigation projects, I would say, it is also because of the expensive power which the farmers were forced to take. These three reasons have always forced the farmers for committing suicides and carrying on the suicides. The drought was faced

اکبر الدین اویسی ۔ مجھے نہیں معلوم یہ تلگو دیشم کی بد نصیبی ہے یا پھر ریاست آندھراپردیش کی بد نصیبی ہے کہ جب جب تلگو دیشم برسر اقتدار رہی' اس ریاست میں پانی کی شدید قلت رہی ۔ اور جس دن سے تلگو دیشم بی۔جے۔پی۔ کے ساتھ اتحاد کرلی' نہ صرف پانی کی قلت سے دوچار رہے بلکہ ہم کو کسانوں کی خودکشیوں کو بھی دیکھنا پڑ رہا ہے ۔

Sir, our party welcomes the Congress Government's relief package for the families of the farmers who committed suicide on or after 1st July, 1998. We also welcome the announcement of ex-gratia of Rs.1 lakh to the family of the deceased and one time debt clearance to the tune of Rs.50,000/-. But sir, I do not want to criticise anybody standing here. But the real fact is that the tillers who toil on the land so that others can get food are ending their lives either by hanging themselves from trees they nurtured for years or by drinking the same pesticides they spray in the fields. It is so sad. The recent survey which was carried on revealed that most of the farmers who are committing suicides are in the age group between 35-45. Sir 35-45 years is the most productive age of any person and this is the age when a father looks upon a son for moral support and strength, when a mother looks upon a son for strength and when the wife looks upon the husband for love and affection and the small children look upon for guidance to come up in their lives. But it is so unfortunate that majority of the farmers who have been forced to take their lives are in the age group of 35-45. I would like to say once again that the reasons for the suicides of the farmers are, the severe drought, the failure of completion of irrigation projects and the expensive power. I also would like to say that of the 22 districts in our State, in 20 districts, there was recurrence of these unfortunate incidents in recent days. Exceptions are said to be Srikakulam and Vizianagaram districts where no deaths have been reported. The recurrence of these unfortunate incidents raises the question as to why the farmers continue to be so desperate and also as to why they are resorting to the dire act of ending their lives. The new Government has come out with series of measures for preventing the occurrence of these untimely deaths. Sir, in my opinion, I think that there could be many reasons for the recurrence of these suicides. One prime reason could be that the free power scheme for farmers only benefits 22-24 lakh farmers who have pumpsets to water their fields. The total number of farming families, most of them are small and marginal farmers, is said to be

around 1.2 crores and also there are many other reasons which I think are the causes for the continuous suicides of the farmers in spite of the packages announced by the Government. The Government needs to look into this and the natural calamities might be also one of the causes. Supply of spurious seeds, pesticides and fertilisers is also one of the causes. Manipulation of prices by traders is also one of the causes. Failure of Government institutions is also one of the causes. Harassment by private money lenders, irrigation and water resources and also the nexus between the money lenders and the seed suppliers were also the causes for the continuance of suicides.

Sir, before concluding, I am giving my suggestions. I am not happy to say this. But I would like to say that for the last nine years, the State of Andhra Pradesh has continuously been hearing the claims of being No.1 State in reforms and so many other things. But I really do not want to go into those details. But I would like to say one thing. The previous Government has given us the No.1 rank in the entire country by having the maximum number of suicides of farmers in our State. This is a very sad story. I would say that the people, and we, all the leaders cutting across the party lines, have to stand together and see as to what best can be done to stop the suicides of the farmers. We all have to come up with concrete programmes, concrete packages and encourage the farmers and stop them from committing suicides. In this regard, I have some suggestions to make. They are as follows.

Bring in harsh laws against Village level private money lenders, who have been driving the week and miserable farmers to suicides. A moratorium on all private farm related debts and complete legal and police protection to the affected from the Village level shylocks and their goondas.

Bring in greater responsibility and accountability in the state's Agricultural Departments, in terms of well thought out and advanced advice to the farmers on what to grow for the season. This should be complemented by the inputs from the local and international commodity market inputs.

Strengthen the Meterological department through bring back eco-balance in the State. The current level of eco-imbalance is our environment forcing even our meterological predictions, futile.

Implement all pending, unreasonably delayed irrigation projects in the state. Rejuvenate and widen the scope of operations of state's Hydrology Department to meticulously map the ground water table of the state and help farmers dig bore wells where feasible.

Supply not just free power but a steady supply of power for about 8 to 10 hours a day, during farming seasons, without fail.

Introduce farm insurance to all small and marginal farmers, at least. Initiate and implement Cooperative Societies of all small and marginal farmers in each village and hamlet, while taking measures that these Societies are not captured by vested interest, but shall operate strictly under the guidance of Marketing & Management professionals and the State's Marketing Department, which in turn, to be freed from bureaucrats and to be staffed with Seasoned and Committed Marketing and Management professionals.

I conclude my speech by saying that while welcoming the Congress Government, our Party has given all cooperation to the present Government in all its efforts to mitigate the sufferings of the farmers with regard to long term measures for drought proofing and for increasing the irrigation potential. Our demand is that the Government should work out the modalities for the implementation in a time bound manner. Otherwise, the people will find no difference between the previous Government and the present regime of Congress. I thank you very much for giving me this opportunity.

ఉ.11.30

శ్రీమతి పడాల అరుణ(గజపతి నగరం): అధ్యక్షా, వారు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో రైతుల ఆత్మ హత్యలేవీ జరగలేదని చెప్పారు. నిన్న సాయంత్రం నా నియోజకవర్గంలోని గజపతినగరం మండలం, కల్లంరాజుపేట గ్రామంలో గేదెల మరికినాయుడు అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: I thank you very much Madam for the information. I think this information is very important not only for me but for your party as well.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, దేశానికి రైతు వెన్నెముక అంటారు. అంతేకాకుండా రైతు లేనిదే రాజ్యం లేదు అంటాము. '' అన్నదాత సుఖీభవ '' అంటూ మనమందరం అన్నదాతను ఆశీర్వదిస్తూ వుంటాము. కానీ ప్రస్తుత వ్యవస్థను పరిశీలించినట్లయితే '' అన్నదాతా ఆత్మహత్యా భవ '' అన్న రీతిలో ఈసమాజం వారికి శాపం యిస్తోందా అనిపిస్తోంది. రైతులు అప్పుల భారం మోయలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఈనాడు ఈ వ్యవస్థ వున్నదని నేను భావిస్తున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా దేశం మొత్తం మీద కానీయండి, మన రాష్ట్రంలో కానీయండి కరువు రావడంవల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడం, రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, రైతులు రుణాలు చెల్లించలేకపోవడం , ఈ రకంగా రైతులు చాలారకాలుగా యిబ్బందులుపడుతున్నారు. నేను కూడా గ్రామీణ రైతు కుటుంబం నుండే వచ్చాను. 25 సంవత్సరాల క్రితం మేము యువకులుగా వుండగా గ్రామీణ వ్యవసాయ బావులు నీటితో నిండుగా కనబడుతూ, పైరుపచ్చలతో కళకళలాడుతూ వుండేవి. గత 15, 20 సంవత్సరాలుగా వ్యవసాయ బావుల్లో ఒక్క చుక్క కూడా నీరు లేని పరిస్థితి కనబడుతూ వుంది. ఏ గ్రామానికి వెళ్లినా పచ్చదనం కనబడని పరిస్థితి తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో కనబడుతోంది. గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ భూములను చూస్తూ వుంటే కడుపు తరుక్కుపోతున్నది. ఈనాడు రైతుకు గౌరవం కలగడం లేదు. ఒక రైతు తన ఆడబిడ్డను మరొక రైతుకుంటుంబంలోని యువకునికి యిచ్చి వివాహం చేయడానికి వెనుకంజ వేస్తున్నాడు. ఒక రైతు మరొక రైతు కుటుంబంలోకి తన ఆడబిడ్డను పంపడానికి వెనుకంజ వేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికి కారణం రాజకీయ పార్టీలా, వ్యవస్థా అనేది ఆలోచించవలసిన అవసరం వున్నది. రైతు హైదరాబాదు వంటి నగరంలోనో , చిన్న పట్టణంలోనో చిన్నపాటి ఉద్యోగమో, వ్యాపారమో చేసుకునే వ్యక్తికి తన బిడ్డను యిచ్చి వివాహం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడే తప్ప మరొక వ్యవసాయదారునికి యివ్వజూపడం లేదు. అందుకు ఆ రైతు అనుమానం, ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఇది మనం ఆలోచించవలసిన విషయం . గత అనేక సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా కానివ్వండి, ప్రభుత్వాలు గ్రామాల పట్ల, వ్యవసాయం పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా కానివ్వండి రైతాంగం దెబ్బతింటున్న విషయం ఆలోచించవలసియున్నది. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో ఈరోజు దోషిగా చేసినంతమాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ సమస్య పరిష్కారం కోసం మనం తగు జాగ్రత్త తీసుకొని భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో రైతాంగానికి అన్యాయం జరగకుండా , రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా మార్గం ఆలోచించవలసిన అవసరం వుంది. పెద్దలు అనేక విషయాలు చెప్పారు.

కేంద్రప్రభుత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక వ్యవసాయదారుల అభ్యున్నతి కోసం కొన్ని చర్యలు తీసుకుంది. రైతులు చెల్లించవలసిన వడ్డీ రేటు గతంలో 16 శాతం వుండేది. పట్టణ ప్రాంతాలలో ఒక కారు కొనాలంటే వడ్డీ రేటు 6 శాతం, ఇల్లు కట్టాలంటే వడ్డీ ఆరు లేక ఏడు శాతం వుంది. రైతాంగం చెల్లించవలసిన వడ్డీ రేటు మాత్రం 14 నుండి 16 శాతం వరకు వుండడం వల్ల , కేంద్రంలోని వాజ్‌పాయి సర్కారు ఆయొక్క వడ్డీ రేటును 9 శాతానికి తగ్గించిన విషయం ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పంటల భీమా పథకాన్ని కుడా వాజ్‌పాయి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గతంలో రైతులు ఉద్యమాలు చేసినా చేయలేకపోయినాము. వాజ్‌పాయి ప్రభుత్వం వచ్చిన తరువాత పంటలభీమా పథకాన్ని ప్రవేశపెట్టడమేగాక మొట్టమొదటిసారిగా ' కిసాన్ క్రెడిట్ కార్డ్' కూడా అనేక ప్రాంతాలలో యిచ్చి రైతులను ఆదుకునే ప్రయత్నం చేసింది.

ఈనాడు భూగర్భ జలాలను గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా వర్షపాతం తగ్గడం వల్ల , దేవుడు కరుణించకపోవడం వల్ల వర్షాలు తగ్గి భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. అంతేకాకుండా వాననీటిని సక్రమంగా స్టోర్ చేయలేకపోతున్నాము. గత ప్రభుత్వ హయాంలో కొంత ప్రయత్నం జరిగినా యింకా ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. అనుకున్న విధంగా ప్రయత్నం జరగకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. 1000 అడుగుల లోతు వరకు బోరు బావులను వేస్తున్నారు. హైదరాబాదు చుట్టుపక్కల, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలోని పంట భూముల నుండి ఇసుక వ్యాపారస్థులు ఇసుకను తెచ్చి పట్టణాలలో అమ్ముతున్నారు. భూగర్భ జలాలు యిక ఎలా నిలుస్తాయో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వాధికారులు, రెవిన్యూ అధికారులు ఇసుక వ్యాపారులతో కుమ్మక్కయి పంట పొలాల నుండి ఇసుక తెస్తూ వుంటే ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రకంగా చేస్తూ వుంటే భూగర్భ జలాలు ఎలా వుంటాయి? వారు వ్యవసాయం ఎలా చేస్తారు? గ్రామీణులకు మంచినీరు ఎలా లభ్యం అవుతుంది? వీటన్నింటిని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.

సాగునీటి విషయం పరిశీలించినప్పుడు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు లేదు. గోదావరి నదీజలాలను తెచ్చి కృష్ణలో కలుపుతే రాయలసీమ మరియు తెలంగాణా సశ్యశ్యామలం కావడానికి అవకాశం వుంది. నదుల అనుసంధానం విషయంలో మనం ఆలోచన చేయాలి. ప్రాంతీయ విబేధాలను విస్మరించి రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో వుండడం కోసం, సశ్యశ్యామలమైన పంటపొలాల కోసం నదుల అనుసంధానం విషయం ఆలోచించవలసి వుంది. ఆమేరకు ఆలోచన చేయవలసిన అవసరం రాజకీయ పార్టీలకు వుంది. కేంద్ర ప్రభుత్వం ఆవిషయంలో కొంత ముందడుగు వేసినట్లుగా కనబడుతోంది. గోదావరి వరదల వల్ల కొన్ని ప్రాంతాలు నష్టపోతూ వుండగా, త్రాగునీరు, సాగునీరు లేక మరికొన్ని ప్రాంతాల వారు అల్లాడుతున్నారు. సముద్రంలో వృథాగా కలుస్తూ వున్నా గోదావరి నదీ జలాలను ఉపయోగకరంగా ఎందుకు మళ్లించలేకపోతున్నాము? ఇది అందరం ఆలోచించవలసిన అవసరం వుంది. సమస్యకు మూలకారణం గురించి అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా ఆలోచించి దీర్ఘకాలిక చర్యలను చేపట్టవలసి వుంది. తాత్కాలిక ప్యాకేజ్‌ని ప్రకటించినందుకు సంతోషం . దీనివల్ల రైతులకు కొంత ఉపశమనం కలిగింది. అంతేకాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలి.

కల్తీ విత్తనాల కారణంగా రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. దీని కారణంగా పంట దిగుబడి 30 నుండి 50 శాతం వరకు తగ్గుతోంది. కల్తీ విత్తనాల కారణ ంగా పంట దిగుబడి తగ్గడమే కాకుండా , 40 నుండి 50 శాతం వరరకు క్రిమి సంహారక మందులను అదనంగా వాడవలసిన పరిస్థితి ఏర్పడుతూ వుంది. రెవిన్యూ, ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్స్ అధికారుల మధ్య కోఆర్డినేషన్ లేనందువల్ల కల్తీ విత్తనాల బెడదను అరికట్టలేకపోతున్నాము. మార్కెట్ యార్డులలో కూడా రైతులకు రక్షణ లేదు. వీటన్నింటి మధ్య సమన్వయం లేదు. వ్యవసాయ, రెవిన్యూ విభాగాలను సమన్వయపరచి రైతులను, గ్రామాలను ఆదుకోవడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా నకిలీ విత్తనాలను అరికట్టే విషయంలో కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవలసి వున్నది. అనేక జిల్లాలలో నకిలీ విత్తనాలు యథేచ్ఛగా సరఫరా అవుతూ వున్నా సరియగు చ ర్యలు తీసుకోలేకపోతున్నాము. ఆ విషయంలో ప్రభుత్వం ముందడుగు వేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.40

ఒక్క జిల్లాలో కూడా నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్న కంపెనీల మీద పకడ్బందీగా కేసును ఇంతవరకు రిజిస్టర్ చేయలేకపోయాము. గట్టి చర్యలు తీసుకోలేకపోయాము. ఈ రోజున మనం విత్తనాల కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకున్నాము. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు మిత్ర పథకాన్ని ఈ కొత్త ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని చెప్పారు. చాలా సంతోషము. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయానికి సంబంధించి ఉన్న సొసైటీలకు డైరక్టుగా విత్తనాల కంపెనీలు విత్తనాలు సరఫరా చేసేటట్లుగా చూడాలి. తద్వారా మధ్యదళారీ వ్యవస్థను తొలగించడానికి అవకాశం ఉంటుంది. అదే

విధంగా పంటల బీమా పథకానికి సంబంధించి వాణిజ్య పంటలకు చెల్లించే ప్రస్తుత ప్రీమియంను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి. గతంలో కేంద్రంలో ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి రాష్ట్ర బి.జె.పి. శాఖ తరపున మేము విన్నవించుకోవడం జరిగింది. ఈ మధ్య రైతుల విషయమై బండారు దత్తాత్రేయగారు పొరపాటున నోరు జారారు, తరువాత దానిని వారు ఉపసంహరించుకొంటూ క్షమాపణలు చెప్పడం కూడా జరిగింది. వారు ఈ సభలో లేరు కాబట్టి దాని గురించి చెప్పవలసి వస్తున్నది. అదే దత్తాత్రేయగారు గతంలో చెరుకు రైతులు, పొగాకు రైతులు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు లభించేందుకు గాను రైతు బృందాలను ఢిల్లీకి తీసుకొని వెళ్లి వారికి న్యాయం జరిగేటట్లు కృషి చేశారు.

రైతు ఆత్మహత్యల విషయంలో రాజకీయ పార్టీలన్నీ విమర్శనాత్మకంగా కాకుండా, నిర్మాణాత్మకంగా చర్చలు జరపాలని నేను మరొక్కసారి కోరుతున్నాను. అదే విధంగా రుణాల వడ్డీ మాఫీ గురించి నూతన ప్రభుత్వం ఆలోచించాలి. ప్రస్తుతం ప్రయివేట్ బ్యాంకులు 14 నుండి 16 శాతం వరకు రైతుల నుండి వడ్డీలను వసూళ్లు చేస్తున్నాయి. రైతుల యొక్క రక్తం త్రాగుతున్నారు. కాబట్టి అటువంటి వారి మెడలు వంచైనా సరే ఏ విధంగా అయితే నేషనలైజ్డ్ బ్యాంకులు ఆరేడు శాతం చొప్పున ఋణాలు ఇస్తున్నాయో, ఆ రేట్లకే ఈ ప్రయివేట్ బ్యాంకులు కూడా రైతులకు రుణాలు ఇచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా రైతులు ప్రయివేట్ బ్యాంకుల దగ్గరకు కాని, ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు కాని వెళ్లకుండా నిరోధించడానికి అవకాశం ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మనకు జియోలాజిస్టులు ఉన్నారు. వాళ్లు పూజలు ఏవో చేసి అక్కడ నీళ్లు పడతాయి అని చెపుతారు. తీరా బోరు త్రవ్వితే నీళ్లు పడక, ఫేయిల్ అవడంతో, దానికి చేసిన అప్పులు తీరక, రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. దీని విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించాలి. జియోలాజిస్టులు సరైన పద్ధతిలో రైతులను ఆదుకొనే విధంగా చూడాలి.

1864 సంవత్సరానికి చెందిన రెవిన్యూ రికవరీ చట్టాన్ని మార్చాలి. ఈ చట్టాన్ని ఆసరాగా చేసుకొని నేషనలైజ్డ్ బ్యాంక్‌లు, కోఆపరేటివ్ బ్యాంకులు రైతుల్ని వేధిస్తున్నారు. ........

MR. SPEAKER: Please conclude.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : రెవిన్యూ రికవరీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి. ఇంకా అనేక మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు రాలేదు. కాబట్టి రైతులందరికీ వచ్చేటట్లు ప్రయత్నం చేయాలి.

ఇక డ్రిప్ ఇరిగేషన్ విషయానికి వస్తే, గతంలో కొంతమేరకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. నేను ఇజ్రాయల్‌కు వెళ్లడం జరిగింది. అక్కడ చిన్న చిన్న కుండీల్లో పెంచుకునే మొక్కలకు కూడా డ్రిప్ ఇరిగేషన్ ద్వారానే నీటిని సరఫరా చేస్తుంటారు. మరి మన రాష్ట్రంలో ఈ రోజున ఎక్కడ చూసినా రైతులు ఇంకా శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయని కారణంగా అనేక రకాలుగా నష్టపోతున్నారు. అది రైతుల తప్పు కాదు, మన తప్పు. బిందు సేద్యం విషయంలో రైతులకు సరైన అవగాహన కల్గించి, ఆ పథకం రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.....

MR. SPEAKER: There is discussion on motion of thanks on Governor's Address. Please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మార్కెట్ కమిటీలు కూడా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలి. ఈ సందర్భంగా ఒకటి కోరుతున్నాను రైతాంగాన్ని ఆదుకోవడానికి ఈ శాసనసభ కాని, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు కాని,

రైతుల వెనుక మేము ఉన్నాం, కాబట్టి మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు, మీ కష్టాల్లో, నష్టాల్లో మీకు సహాయంగా ఉంటామని అంటూ, రాజకీయ పార్టీలకతీతంగా  ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా  ఆమోదించి, ఆ విధంగా రైతులో ఒక కాన్ఫిడెన్స్‌ను క్రియేట్ చేయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు  తెలియచేస్తూ  ముగిస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, రైతుల విషయమై ముఖ్యమంత్రిగారు ప్రకటించిన ప్యాకేజ్‌ను నేను సమర్థిస్తున్నాను.  ........

MR. SPEAKER: Please be specific.

శ్రీ కొమిరెడ్డి రాములు : సభ్యులు చాలా మంది సలహాలిచ్చారు.  వాటితోబాటు మీ పర్మిషన్‌తో  నేను కూడా మరికొన్ని సలహాలు ఇవ్వదలచుకున్నాను.  ఇందాక సత్యనారాయణరెడ్డిగారు చెప్పారు.  వారు జూనియర్ సభ్యులు అయినప్పటికీ, పెద్ద రైతు, పెద్ద మనిషి,  మొత్తం రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని చెప్పినపుడు సభలో స్పందన రానందుకు నాకు చాలా బాధ అనిపించింది.  ఇక్కడ ఉన్న సభ్యుల్లో దాదాపు తొంభై శాతం మంది రైతులు లేదా  రైతు కుటుంబాల నుండి వచ్చిన వారే.   ఋణాలను పూర్తిగా మాఫీ చేసే దిశగా మనం ప్రయత్నం చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను.   ఇంతకు ముందు కేంద్రంలో కూడా ఋణాలను మాఫీ చేసిన సందర్భాలున్నాయి.  దానిని  the entire House should consider this. రైతుల ఆత్మహత్యలకు అనేక కారణాలు చెపుతున్నారు.  అవన్నీ నిజమైన కారణాలే అయినప్పటికీ, నేను మరి కొన్ని కారణాలను మీ దృష్టికి తీసుకొని రాదలిచాను.     కేంద్రప్రభుత్వం  క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని ప్రకటించినప్పటికి, అది ఇంతవరకు అమలు కాలేదు. దానిని కంప్లసరీగా అమలు చేసినట్లయితే రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి అవకాశం ఉండదు.   కాబట్టి ఈ బీమా పథకం గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

రెండవది, ఈనాడు ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు చాలా మంది 40 నుండి 45 సంవత్సరాల లోపువారే.  వాళ్లకు తమ తల్లిదండ్రులను, భార్యను, పిల్లలను కూడా చూసుకోవలసిన బాధ్యతలు ఉంటాయి.  తమ తల్లిదండ్రులు కాని, భార్య కాని ఏ రోగంతో అయినా ఉండి , హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లితే  కనీసం రెండు, మూడు లక్షల రూపాయల బిల్లు అవుతున్నది.   ఈనాడు కార్పోరేట్ హాస్పిటల్స్ ఇన్వెస్టిగేషన్స్ పేరుతో  కనీసం పది, ఇరవై రూపాయలు  వసూళ్లు చేస్తున్నారు.  రైతు ముందే పంట చేతికి రాక అప్పుతో బాధపడుతుంటే, మరో వైపు ఈ వైద్య బిల్లులు భరించలేక, అప్పులు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నేను భావిస్తున్నాను.  అది కూడా ఒక కారణం .  కాబట్టి ముఖ్యంగా గ్రామీణ రైతాంగానికి ఈ ప్రభుత్వం దయతో తప్పనిసరిగా హెల్త్ ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టాలి.  ఇంతకు ముందు తీసుకొని వచ్చినట్లు ఉన్నారు.  దానిని తీసుకొని వచ్చినట్లయితే వైద్యపరంగా అయ్యే బిల్లుల భారం తగ్గుతుంది.  దీని వల్ల కూడా ఆత్మహత్యలు తగ్గే అవకాశం ఉంటుందనుకుంటున్నాను. దానిని విచారించాలని కోరుతున్నాను.

ఇక విద్య విషయానికి వస్తే, వేరే వాళ్లు తమ  పిల్లలను  పెద్ద పెద్ద కాలేజీల్లో వేల రూపాయలు చెల్లించి చదివిస్తున్నారు.  ఎం .డి., ఎం.ఎస్.వంటి కోర్సుల్లో 20,30 లక్షల రూపాయలు కూడా చెల్లించి, చదివించగల్గుతున్నారు.  అదే రైతు కనీసం చిన్న  ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కూడా చదివించలేకపోతున్నాడు.  దీని విషయమై కూడా చర్చించాలి. This is socio-economic problem.. దానిని అడ్రస్ చేయడానికి ప్రయత్నం చేయాలి.  ఇక్కడ ఏదో ఒకటి , రెండు రోజులు చర్చించడం కాదు, కంటిన్యూగా చర్యలు తీసుకోవాలి. పార్లమెంట్, అసెంబ్లీల గురించి ఒక కామెంట్ ఉంది. This is a big talking shop.  Parliament and the Assemblies have become talking shops.  ఇది పెద్ద క్రిటిసిజమ్.

వ్యవసాయ సీజన్ మొదలు కాబోతున్నది. కాబట్టి లోకల్ బాడీస్ అయిన గ్రామ పంచాయితీల ద్వారా నాణ్యమైన విత్తనాలను, వ్యవసాయ పనిముట్లను డైరక్టుగా రైతులకు సరఫరా చేస్తే, రైతులు నకిలీ విత్తనాలు సరఫరా చేసే దుకాణాల వద్దకు వెళ్లడానికి అవకాశం ఉండదు, దుకాణాల దగ్గర రద్దీ ఉండదు, పైగా రైతులకు నాణ్యమైన విత్తనాలు దొరికే అవకాశం ఉంటుంది.
ఉ.11.50

ఆ విధంగా ప్రయత్నం చేయాలి. ఇకపోతే, గతంలో ఇందిరాగాంధీ గారు బ్యాంకుల్ని నేషనలైజ్ చేశారు. గ్రామ గ్రామాలకు ఈ వ్యవస్థను తీసుకుపోయారు. తెలంగాణా ప్రాంతంలో అక్కడ నుంచి ఇక్కడకు, ముఖ్యంగా నా నియోజకవర్గంలో కత్లాపూర్ గ్రామంలో పెట్టారు. రైతులు ప్రైవేట్ లెండింగ్ చేస్తున్నారు. ప్రభుత్వం బ్యాంకింగ్ వ్యవస్థ మీద దృష్టి సారించి, ముఖ్యంగా రైతులకు ఎక్కువ లోనింగ్ ఇవ్వడానికి దయచేసి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఒక సజెషన్ ఏమిటంటే, ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి, ఈ సభ దృష్టికి తెచ్చేది ఏమిటంటే, మెట్‌పల్లి నియోజకవర్గంలో వేములకుర్తి అనే గ్రామంలో ప్రతి నెలా వంద కోట్ల రూపాయలు దుబాయి నుంచి వస్తాయి. ఈ వంద కోట్లలో ప్రజలకు కనీసం రెండు కోట్ల వరకూ రైతులకు అప్పులు ఇస్తున్నారు. ఇవి ఎక్కడికో తీసుకుపోయి కలకత్తా, బొంబాయి, ఢిల్లీ వంటి చోట్ల ఇండస్ట్రియలిస్టులకు పోతున్నాయి. కాబట్టి దయచేసి ఈ వైపు విచారణ చేసి, బ్యాంకుల నుంచి లోకల్ రైతులకు అప్పులు ఇప్పించే ప్రయత్నం చేయాలి.

సబ్సిడీస్ విషయంలో, పోయిన సంవత్సరం క్రాప్స్ మీద సబ్సిడీ తీసివేశారు. ఈసారి క్రాప్ మీద సబ్సిడీ ఇవ్వాలి. ఇంతకు ముందు ఉండేది. అగ్రికల్చర్ ఇంప్లిమెంట్సు మీద ఉన్నది. ఫెర్టిలైజర్సు మీద ఉన్నది. సబ్సిడీ కట్ అయిపోయినాక రైతులకు అదే ధరకు వస్తోంది. నాసి రకం సరుకు వస్తోంది. దీని మీద నిఘా పెట్టి రైతులను ఆదుకుని, ఈవేళ నుంచి రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా సరైన మార్గం వారికి చూపాలి. గిట్టుబాటు ధర గురించి మిత్రులు చెబుతున్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను సరిచేసి, విద్యావిధానం, రైతులకు కంపల్సరీగా క్రాప్ ఇన్సూరెన్సు, హెల్త్ ఇన్సూరెన్సు కూడా అమలు చేయాలి. ఇది పెద్దపని కాదు. కంపల్సరీగా శిస్తు వసూలు చేస్తున్నట్లే, గ్రామ పంచాయతీ టాక్సు వసూలు చేస్తున్నట్లే హెల్త్ ఇన్సూరెన్సు కొరకు ఒక మనిషి నుంచి వందో రెండు వందలో వసూలు చేస్తే, ఇలా మూడు నాలుగు లక్షల భారం వారి మీద పడదు. ఈ ఆగస్టు హౌస్ నుంచి అపీల్ పోయి, రేపటి నుంచి రైతుల ఆత్మహత్యలు ఆగిపోవాలి. ప్రభుత్వం తీసుకునే మెజర్సును మరొకసారి సమర్థిస్తూ, ముఖ్యమంత్రి గారిని అభినందిస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ముఖ్యమంత్రి గారు చేసిన స్టేట్‌మెంట్‌పై చాలా మంది సభ్యులు సలహాలు, సూచనలు చేశారు. దాని మీద ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేస్తారు.

శ్రీ ఇ. దయాకరరావు (వరదన్నపేట):- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మీ పార్టీ నుంచి రాజేశ్వరరావు గారు చెప్పారు. ఇంకా అవకాశాలు వస్తాయి. చాలా మంది సభ్యులు అడుగుతున్నారు. Please sit down.

శ్రీ నాగం జనార్ధనరెడ్డి :- అయిదు నిమిషాలు ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్. మళ్లీ గవర్నరు గారికి ధన్యవాదాలు చెప్పేటప్పుడు మీకు అవకాశం వస్తుంది. I understand your sentiments. నేను ముఖ్యమంత్రి గారిని పిలిచాను. Please bear with me.

(అంతరాయం)

It is a very serious issue. అందరు సభ్యులకు అవకాశం ఇచ్చాను. మీరు సలహాలు ఇచ్చారు. వాటికి క్లారిఫికేషన్స్ ఇవ్వాలి. Please cooperate. It is not the way. మీకు అవకాశాలు వస్తాయి. Kindly bear with me. చాలా మంది సభ్యులు అడుగుతున్నారు. వారు క్లారిఫికేషన్స్ చెబుతారు. కాంప్రెహెన్సివ్‌గా, వివరంగా రాజేశ్వరరావు గారు చెప్పారు. మీరు కూర్చోండి. This is not the way. మీరు టైం ఫ్యాక్టర్ కూడా చూడాలి. మీ బాధను నేను అర్థం చేసుకోగలను. సమయం కూడా చూడాలి. You will have to initiate motion of thanks on the Governor's Address.

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, ఇప్పటికే రెండు నిమిషాలు అయిపోయింది. దయాకర రావు గారికి రెండు నిమిషాలివ్వండి. వైండింగ్ అప్ చేస్తారు. వారి జిల్లాలోనే ఎక్కువ ఆత్మహత్యలు జరిగాయి. మెయిన్ అపోజిషన్ రిక్వెస్ట్ చేస్తే రెండు నిమిషాలు ఇవ్వడానికి ఏమిటి అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ :- రాజేశ్వరరావు గారు వివరంగా అన్ని విషయాలూ మీ పార్టీ తరపున చెప్పారు. Kindly bear with me.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఈవేళ రైతుల ఆత్మహత్యల విషయంలో సభ్యులందరూ చాలా సహృదయంతో స్పందించినందులకు అందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, రైతులను ఆదుకోవడం, అందరకూ అన్నం పెట్టే రైతులను ఆదుకోవడం సమాజంలో ప్రతి ఒక్కరి కర్తవ్యం. మరీ ముఖ్యంగా అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యల బారిన పడుతూ వుంటే ప్రతి హృదయం తరుక్కుపోతోంది. తనకు తెలుసు తాను ఆత్మహత్య చేసుకుంటే భార్యాబిడ్డలు వీధిన పడతారని. తనకు తెలుసు ఎట్టి పరిస్థితులలో ఆత్మహత్య చేసుకోకూడదని. కాని ఇన్ని విషయాలు తెలిసినప్పటికీ అప్పుల బాధను తాళలేక, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నాడు. ఇటువంటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. I am glad ఇప్పటికైనా ఈవేళ ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం ఆలోచనా విధానం కొంతవరకూ అయినా మార్చుకున్నందుకు సంతోష పడుతున్నాను. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం ఇవ్వండని చాలా సంవత్సరాలు అడిగితే, పరిహారం ఇస్తే ఈ లక్ష రూపాయల కొరకు ఆత్మహత్యల కార్యక్రమం పెరుగుతుందని ముఖ్యమంత్రి గారు ఇవ్వనుగాక ఇవ్వను అన్నారు. నేను వారిని తప్పు పట్టడం లేదు. ఆ విధంగా జరుగుతాయనే ఇంప్రెషన్ ఉందో, లేక ఎవరైనా చెప్పేరేమో. కేవలం గవర్నమెంటు నుంచి ఇవ్వడానికి ఆయన వెనుకాడేరని నేను అనుకోవడం లేదు. ఒకటే గమనించాలి. 1998వ సంవత్సరం వరకూ ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు లక్ష రూపాయల పరిహారం ఇచ్చారు. 1998 జులై 1 నుంచి మానేశారు. అది మానేశాక ఈ ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. మొత్తం భారత దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న నలుగురిలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని మేము ఎన్నోసార్లు చెప్పాము. లక్ష రూపాయలిచ్చే కార్యక్రమం తప్పు అవుతుందని ఆలోచన చేశారే తప్ప కనీసం, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశం వారికి రాలేదు.

మ . 12 .00

ఒకసారి ఇదే హౌస్‌లో మాట్లాడుతూ వారు అన్నారు . రైతులు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు నష్టపరిహారం అడిగితే , కర్ణాటకలో ఆత్మహత్యలు చెసుకుంటున్న రైతులకు అక్కడ పరిహారం ఇస్తే మేము ఇస్తామని అన్నారు . పోయిన సంవత్సరం మార్చినెలలో కర్ణాటక ప్రభుత్వం బడ్జెట్ స్పీచ్‌లో చాలా ప్రధానంగా రైతుల ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తే, వారు ఇచ్చారు కాబట్టి ఇప్పడయినా వీలయితే ఇవ్వండి అంటే కాదు కూడదు అన్నారు . ఈ సందర్భంలో 33 మంది కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులను, మాతోపాటు కమ్యూనిస్ట్ సభ్యులను కూడా సస్పెండ్ చేశారు . కనీసం ఈ

రోజయినా రాజేశ్వర రావుగారు మాట్లాడుతూ, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల కుటుంబాలకు ప్యాకేజి ఇవ్వడం సమంజసమే, ప్యాకేజి ఎనౌన్స్ చేశారు కానీ, దీని ప్రభుత ఉత్తర్వులు పోవడం ఆలస్యం అవుతోంది అంటున్నారు . ప్యాకేజి ఇచ్చాము, ప్రభుత ఉత్తరులు పంపాము, జి వో ఎపఎస్ నెం . 452, రెవిన్యూ డిపార్ట్మెంట్, దీనికి సంబంధించిన గైడ్లైన్స్ పంపాము . కనీసం మీరు ఇప్పుడయినా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని మాట్లాడినందుకు సంతోషపడుతున్నాము . నెంబరు విషయంలో మాట్లాడారు . నెంబరు దాచి పెడుతున్నాము . ఎక్కువ ఆత్మహత్యలు జరిగితే తక్కువ అని చూపించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు, అది పొరబాటున కూడా జరగదు . ఇంతకుమునుపు జరిగినవి , 98 జూలైనుండి పరిహారం ఇవ్వడం మానివేసినప్పటినుండి మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఎన్ని జరిగాయో, వాటిని కూలంకషంగా విచారణ చేసి ఎవరెవరికయతే నష్ట పరిహారం ఇవ్వాలో అందరికీ ఇస్తాము . నా దగ్గర వున్న ఫిగర్స్ ప్రకారం మే 15 నుండి నెలాఖరు వరకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్య నా దగ్గర వున్న రికార్డు ప్రకారం 103 . కొన్ని చోట్ల మామూలు కారణాల వలన చనిపోయిన వారిని, ఆత్మహత్య చేసుకుని చనిపోయారని చూపించే ప్రయత్నం జరిగింది . It is not very ethical. But still there are cases. కొన్నిచోట్ల అగ్రికల్చర్కు సంబంధం లేని కారణాలు వున్నా వారిని చూపించే ప్రయత్నం చేశారు . ఇటువంటి వాటిపై ప్రాపర్గా ఎంక్వయిరీ జరగవలసి ఉంది . ఈ కమిటీలో స్థానిక ఆర్డివో, డిఎస్పి, పంచాయతీ సర్పంచ్ని, శాసనసభ్యుని కూడా పెట్టాలని అనుకున్నా ప్రజాప్రతినిధిగా వారికి డెలికసీ ఉంటుంది . వీలున్నంతవరకు రైతాంగానికి న్యాయం చేయాలని, ఏ కొంచెం అవకాశం ఉన్నా న్యాచురల్ డెత్ అయినా, ఆత్మహత్యగా చూపించే ప్రయత్నం చేయడానికి, నిబంధనలను కొంతవరకు సడుంపు చేసేందుకు కమిటి ఇతర సభ్యులపై కొంత ప్రెషర్ వచ్చే అవకాశాలు జరుగుతాయి కాబట్టి ముందు అనుకున్న విధంగా కాక, ఆత్మహత్యలు రైతు చేసుకున్నచోట డీటెయిల్గా ఎంక్వయిరీ చేయడానికి ఆర్డివో లేదా సబ్ కలక్టరు, డిఎస్పి, అగ్రికల్చర్ ఆఫీసర్ లేదా, డిడి, అగ్రికల్చర్తో కమిటీ వేసి అది రైతు కారణాల వలన జరిగిన ఆత్మహత్యయితే ఈ ప్యాకేజిని వర్తింపజేయాలని చెప్పాము . మే, 2004 15 నుండి 31 వరకు 103 ఆత్మహత్యలు జరిగితే, రైతు కారణాల వలన 47 మంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా నిర్ధారించడం జరిగింది . రైతు కారణాల వలన కానివి, సహజ మరణాలు 42 ఉన్నాయి . 14 కేసులలో ఎంక్వయిరీ జరుగుతోంది . దీనికి సంబంధించిన రిపోర్టు రాలేదు . ఇందులో మహబూబ్ నగర్ నుండి 7, కరీంనగర్ నుండి 4, నిజామాబాద్ 3, చిత్తూరు 2, అనంతపూర్ 4, కృష్ణా 1, మెదక్ 7, ఖమ్మం 1, గుంటూరు 11, పశ్చిమ గోదావరి 1, నెల్లూరు 2, కర్నూలు 4, మొత్తం 47గా నిర్ధారణ చేశారు . కడప నుండి 5 రిపోర్టు కావడం జరిగింది . దీనిపై అధికారులు విచారణ చేసిన మేరకు రైతాంగ కారణాల వలన జరగలేదని రిపోర్టు వచ్చింది . ఇంకా ఇంతకుముందు రాజేశ్వరరావుగారు ఇచ్చిన విషయాలు అధికారులకు పాసాన్ చేశాను . ఇంకా ఎక్కడైనా అధికారుల దృష్టికి జరిగినట్లుగా తెస్తే పారదర్శకమైన ఎంక్వయిరీ ఉంటుంది . ఏమాత్రం తేడా ఉండదు . మేము దాచిపెట్టుకోవలసిన అవసరం ఎందుకు ఉంటుంది ? కారణాలు ఏమిటంటే, కారణాలలోకి కూడా మేము పోదలచుకోలేదు . మీరు ఇన్ఫర్మేషన్ పాసాన్ చేయండి .

డా . జనార్ధన రెడ్డి : కారణాలు సభముందు ఉంచండి .

MR. SPEAKER: You can pass on information. Please sit down.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : మీ దగ్గర ఇన్ఫర్మేషన్ ఉంటే ఇవ్వండి . తప్పకుండా వాటిపై ఎంక్వయరీ చేయుస్తాను . నేను కూడా రైతునే . రైతు బిడ్డనే . రైతుకు సంబంధించిన ఇబ్బందులు పూర్తిగా తెలుసు . ఇంత పెద్దఎత్తున రైతులు ఆత్మహత్యలు జరుగుతున్నాయంటే ఒక విషాదకరమైన వారసత్వం మాకు సంక్రమించింది . ఇందులో నుండి బయటపడడానికి ప్రయత్నం చేస్తాము . దీనికి 1, 2 సంవత్సరాలు పట్టవచ్చు తప్పకుండా ఇందులో నుండి బయటపడి రైతులకు ప్రభుత్వం మీది అనిపిస్తాము . ఇంతకుముందు మాట్లాడినపుడు మా ప్రభుతం విమర్శ కోసం విమర్శ చేయాలని అన్నారు . అయనా నేను

మీ నిర్వాకం వలన ఇది జరిగింది అని అన్నానని అన్నారు . డిక్షనరీలో నిర్వాహకం అనే పదానికి అర్థం నిర్వహణ, నిర్వాహకం అని ఉంది . ఇందులో ఏమన్నా తప్పు ఉందేమో చెప్పండి . నేను ఇంతకుముందు కూడా చెప్పింది ఏమిటంటే, మనకు రకరకాల పబ్లికేషన్స్ వస్తున్నాయి . ఎకడమిక్ సర్వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో మనకు రాష్ట్రంలోని పరిస్థితులను గురించి కొన్ని గణాంకాలు చూపిస్తున్నది . దాని అర్థం, అవసరం ఏమిటి అని మనం గమనించకపోతే వాటికి, తయారుచేసిన వారికి న్యాయం చేసిన వారం కాము . ప్రజలకు న్యాయం చేసినవారం కాకుండా పోతాము .

ను.12.10

అధ్యక్షా, ఎకనామిక్ సర్వే రిపోర్ట్ 2002-03లో చూస్తే, 1983-84 సంవత్సరంలో, అంటే సుమారు 20 ఏళ్ల క్రిందట కాలువల క్రింద 18.39 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వ్యవసాయం సాగు వుంటే, అది 2001-02 సంవత్సరానికి 15.63 లక్షల హెక్టార్లకు తగ్గింది. గడచిన 20 సంవత్సరాల పరిపాలన ఎవరి పరిపాలన అని కూడా నేను అనడం లేదు.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః అప్పుడు కరువు వచ్చింది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః ఒక సంవత్సరం కరువంటే అర్థం చేసుకోవచ్చు. అధ్యక్షా, ఇంత పెద్ద ఎతున చెరువుల క్రింద, కాల్వల క్రింద వ్యవసాయం తగ్గిందని నివేదికలు చెబుతూ వుంటే, స్టాటిస్టిక్స్ చెబుతూ వుంటే, మాదంతా బాగానే వుంది, 'ఇండియా ఈజ్ షైనింగ్', 'ఆంధ్ర ప్రదేశ్ ఈజ్ షైనింగ్' అనుకుంటూ వుంటే వచ్చే ఫలితాలు ఈ విధంగానే వుంటాయి. లేకపోతే ఇంకొక విధంగా కూడా అనుకుంటారు.

మేమందరమూ బాగున్నాము. ' ఫీల్ గుడ్ '. చాలా బాగా వున్నాము. చాలా బాగా వున్నామా లేదా అనే విషయాలను మనం నివేదికలలో కూడా చూసి తెలుసుకోకపోతే ఆ నివేదికలు ఎందుకని అడుగుతున్నాను. అగ్రికల్చర్ షేర్ ఇన్ గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రాడక్ట్ గురించి నేను ఇంతు ముందే చెప్పాను. మన రాష్ట్రంలో గడచిన 10 సంవత్సరాలలో 24 శాతం నుంచి 13 శాతానికి తగ్గిందని చెప్పాను. ఒకవేళ ఇది మొత్తం భారత దేశంలోనే ఎంతో కొంత తగ్గిందని అనుకుంటే, భారత దేశంలో జనరల్‌గా జరిగిన దానికంటే ఆంధ్ర ప్రదేశ్‌లో మరీ అన్యాయంగా జరిగింది. 1993వ సంవత్సరంలో మన రాష్ట్రానికి సంబంధించిన గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రాడక్ట్‌లో వ్యవసాయానికి సంబంధించిన కంట్రిబ్యూషన్ 24 శాతం వుంటే, భారత దేశం మొత్తంలో 27 శాతం వుంది. ఆ 27 శాతం పైననే ఈ 65 శాతం మంది ప్రజలు ఆధారపడి వున్నారు. గడచిన 10 సంవత్సరాలలో అది 3 శాతం తగ్గింది. సర్వీసెస్ పెరిగాయి, అది పెరిగింది, ఇది పెరిగిందని మీరంటారు. సర్వీసెస్‌తోపాటు మిగతావన్నీ పెరగాలి కదా. ఆల్ ఇండియాలో 27 నుంచి 24 శాతానికి, అంటే 3 శాతం తగ్గితే మన రాష్ట్రంలో అది 24 నుంచి 13 శాతానికి వచ్చింది. ఇది బాగా తగ్గిందా లేదా అనేది మీకే వదిలేసున్నాను నేను. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ గురించి కొంతమంది సభ్యులు చెప్పడం జరిగింది.

ఆ రోజు మేము ఎన్నోసారు అసెంబ్లీలో చెప్పాము. 4 సంవత్సరాల క్రితమే మీరు పట్టించుకోకుండా పోతే, రైతుల ఆత్మహత్యలను మీరు పట్టించుకోకుండా పోతే, ఆత్మహత్యలు జరుగుతున్న విషయాన్ని మీరు చూడకుండా పోతే, చూడడానికి ఇష్టపడక పోతే మాకు వీలు లేక నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్‌కు లేఖ వ్రాయడం జరిగింది. వారి తరఫున వేణుగోపాల్ గారు ఎంక్వైరీ చేసారు. ఆ ఎంక్వైరీ రిపోర్ట్‌లో వచ్చిన విషయాలు ఈవాళ వార్తాపత్రికలలో చాలా ప్రధానంగా వచ్చాయి. రైతులను ఆదుకోవడానికి రు.2 లక్షలు పరిహారంగా ఇవ్వమని వారన్నారు. వారికి సంబంధించిన ఋణాలనుంచి విముక్తి కల్పించమని అన్నారు.

వాటన్నిటినీ మేము గమనించే ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఈ ప్యాకేజీను ప్రకటించడం జరిగింది. మీరు ఇచ్చిన సజెషన్స్‌ను కూడా తీసుకున్నాము. రాజేశ్వర రావు గారు కూడా చాలా పాజిటివ్‌గా స్పందించారు. నూటికి 95 మంది రైతాంగం చిన్న చిన్న రైతులు వున్నారు. ఎంత చిన్న ఇబ్బంది వచ్చినా తట్టుకోలేని వారున్నారు. ఎందరో 2 ఎకరాలు, 4 ఎకరాలు, 5 ఎకరాలు వున్న వారు వున్నారు. ఎందరో వెనుకబడ్డ కులాలకు, ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన రైతులు వున్నారు. వారు ఆర్థికంగా ముందుకు రావాలని ఎన్నెన్నో ఆశలతో వున్న వారు. అలనాడు ఇందిరమ్మ రోజుల నుంచి బ్రతకడానికి కమ్యూనిస్టులు ఉద్యమాలు చేస్తే, ప్రతి నిరుపేదకు కూడా ఎంతో కొంత భూమి ఇవ్వాలని ఉద్యమాలు చేస్తే, ఇందిరమ్మ వాటిని ఆచరణలో పెడితే, చాలా మందికి ల్యాండ్ సీలింగ్ వల్ల కాని, భూములను కొనుగోలు చేసి ఇవ్వడం ద్వారా కాని, చిన్న చిన్న కార్యక్రమాలు తయారు చేస్తే, వాటి ద్వారా అనేక మంది రైతాంగానికి 2 ఎకరాలు, 4 ఎకరాలు, 5 ఎకరాలు భూములు వచ్చాయి. ఇవాళ రైతాంగంలో 95 శాతం మంది అటువంటి వారే వున్నారు. వెనుకబడ్డ కులాలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందినవారు, ఆర్థికంగా ముందుకు పోదామని ఆశతో పనిచేసిన వారు వున్నారు.

అటువంటి వారు ఎంత చిన్న ఇబ్బందులు వచ్చినా తట్టుకునే పరిస్థితులలో లేరు. ఒక బోర్ వెల్ ఫెయిల్ అయితే రెండో బోర్ వెల్, మూడో బోర్ వెల్ వేసుకునే ఆర్థిక స్తోమత లేని వారు వున్నారు. వారి కళ్ల ముందే, ఎదురుగా పంట ఎండిపోతుంటే చూసి ఊరుకోలేక అప్పో సొప్పో చేసి నీటి వసతి కల్పించుకుందామంటే ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ దొరకదు, బ్యాంకులు పలకరించవు. తప్పనిసరి పరిస్థితులలో అప్పు తీసుకొస్తున్నాడు, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. అది కూడా ప్రధానమైన కారణంగా వుంటోంది.

తరువాత కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందులు రైతాంగాన్ని నట్టేట ముంచేస్తున్నాయి. అది ఈ రెయిన్ షాడో ఏరియాలలో మరీ ఎక్కువగా కనపడుతోంది. రెయిన్ షాడో ఏరియాలలో వున్న రైతాంగం పరిస్థితీ, మెట్ట ప్రాంతాలలో వున్న రైతాంగం పరిస్థితీ అదే విధంగా వుంది. బావుల క్రింద పంట వేసుకునే రైతాంగం పరిస్థితీ అదే విధంగా వుంది. ఇటువంటి రైతాంగాన్ని ఆదుకోవడానికి ఇంతకు ముందు సభ్యులు ఇచ్చిన సూచనలు చాలా చాలా బాగున్నాయి. మేము కూడా ఎటువంటి పరిస్థితులలోనూ రైతాంగాన్ని ఆదుకోవడానికి అన్ని రకాలైన చర్యలూ చేపట్టి, ఇబ్బందులను అధిగమించి, ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని మెచ్చుకునేలా పని చేస్తామని సవినయంగా మనవి చేస్తున్నాను.

స్పూరియస్ డ్రగ్స్‌ను తప్పనిసరిగా కంట్రోల్ చేస్తాము. అటువంటివి అమ్మే వారిపైన తగు విధంగా చట్ట పరంగా చర్యలు తీసుకుంటాము. ఇప్పుడు వున్న చట్టాలు సరిపోవు అనుకుంటే ఇంకా చట్టాలు తీసుకొస్తాము, స్పూరియస్ పెస్టిసైడ్స్‌ను కంట్రోల్ చేస్తాము. ఇక బోర్లు వేసే విషయంలో మీరంతా బాగా కోపరేట్ చేయవలసిన అవసరం వుంది. 2 బోర్లు, 3బోర్లు, 4 బోర్లు వేసుకునే రైతులను చూసాము. ఏ ఒక్క బోర్‌లోనూ నీరు వుండదు. మహా అయితే వారం రోజులు వుంటాయి, తరువాత పోతాయి.

బోర్లను నియంత్రించే చట్టాన్ని మీరే తీసుకువచ్చారు కాని, ఎక్కడా దానిని అమలు చేసిన పరిస్థితి కనిపించడం లేదు. ఆ చట్టాన్ని తప్పకుండా అమలు చేసే పరిస్థితి తీసుకొస్తాము, అందుకు మీరంతా బాగా కోపరేట్ చేయాలి. గ్రౌండ్ వాటర్ తక్కువగా వున్న చోట్ల రైతులకు ప్రయోజనం రావడం లేదు. తప్పనిసరిగా ఆ చట్టాన్ని అమలు చేసే ప్రయత్నం చేద్దాము.

ఇక పెండింగ్ ప్రాజక్టుల గురించి మాట్లాడారు. వాటి గురించి మళ్లీ రేపు కూడా డిస్కషన్ వుంటుంది. పెండింగ్ ప్రాజక్టుల విషయంలో తప్పనిసరిగా యుద్ధప్రాతిపదికన కార్యక్రమాలు తీసుకుంటాము. 24 పెండింగ్ ప్రాజక్టులను 5 సంవత్సరాల

కాలపరిమితిలో పూర్తి చేయాలని అనుకుంటున్నాము. అందులో కొన్ని ప్రాజక్ట్‌లను 2 సంవత్సరాలలో పూర్తి చేయాలని కంకణం కట్టుకున్నాము. ఆ విధంగా మా ప్రభుత్వం తప్పనిసరిగా పూర్తి చేసి, రైతాంగాన్ని ఆదుకుంటుంది.

వర్షాభావ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేకంగా క్లౌడ్ సీడింగ్‌ను ఏర్పాటు చేస్తాము. అదే విధంగా బయో ప్లాంటేషన్‌ను పెద్దఎత్తున చేపడతాము. మీరు ఇక్కడ, మేము అక్కడ వున్నపుడు బయో ప్లాంటేషన్ గురించి చాలా సార్లు అడిగాము. మీకు గుర్తుండే వుంటుంది. మేము చాలా గట్టిగా అడిగితే మమ్మల్ని పిలిచి ఒక మీటింగ్ పెట్టారు. ఒక ప్యాకేజ్‌ను ఇస్తామని అన్నారు. కాని తరువాత ఏమీ జరగలేదు. మేము ప్రత్యేకంగా రెయిన్ షెడ్ ఏరియాస్ గురించి ఒక డిపార్ట్‌మెంట్‌ను క్రియేట్ చేసాము. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి కార్పొరేట్ సంస్థలను ఇందులో ఇన్‌వాల్వ్ చేసి, కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టి రైతాంగాన్ని ఆదుకునే కార్యక్రమం చేస్తాము.

మ.12.20

మార్టోరియం కనీసం సంవత్సరం రోజులయినా ఇస్తే బాగుంటుందని నర్సింహయ్యగారు అన్నారు. దానిని కన్సిడర్ చేస్తున్నాము. నాబార్డ్ వారితో మాట్లాడతాము. ఇంతకుముందే అసెంబ్లీలో 15 నిమిషాలు బయటకు వెళ్లి నాబార్డ్ ఛైర్మన్‌గారు వస్తే మాట్లాడి వచ్చాను. వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఒప్పించకపోతే ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశ్యంతో రైతాంగానికి మార్టోరియం ఇప్పించడానికిగాను రెండు, మూడు రోజుల్లో దీనిని ఒక కొలిక్కి తీసుకువస్తాము. ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులకు సంబంధించి మార్టోరియం కావాలా? సంవత్సరం లోపల అవసరమా, ఖరీఫ్ లోపల అవసరమా, ఆరు మాసాలకు పంట వస్తుంది, అప్పుడిస్తే సరిపోతుందా? మొత్తం మీద రైతును ఆదుకోవడానికి, రైతు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థుల జోలికి పడకుండా, కోఆపరేటివ్ సొసైటీస్‌తోకానీ, మరో విధంగాకానీ అయ్యేటట్లు నాబార్డ్‌వారితో మాట్లాడి తప్పకుండా రైతులను ఆదుకునే విషయంలో ముందుకు వెళతాము. రిఫార్మ్ కూడా చేసాము. ఇప్పటికే ఈ విషయమై పోలీస్ వారికి, రెవెన్యూవారికి ఇన్‌ఫార్మ్ చేయడం జరిగింది. ఎక్కడయినా ప్రైవేట్ వ్యాపారస్థుడు రైతులను ఒత్తిడి చేయడం వల్లనో, అవమానపరచడం వల్లనో ఆ రైతు ఆత్మ హత్య చేసుకుంటే దానికి బాధ్యుడుగా వడ్డీ వ్యాపారస్థుడిని తీసుకోవడం జరుగుతుంది. రెండు, మూడు రోజుల్లో దీనిని ఫైనల్‌గా తీసుకువస్తాము.

ఈ పరపతి సౌకర్యాల గురించి ఇంతకు ముందు నాబార్డ్ ఛైర్మన్‌తో మాట్లాడడం జరిగింది. సొసైటీలలో మళ్లీ లోన్స్ ఇచ్చే కార్యక్రమాలు లేకుండా పోయాయి . సొసైటీలలో లోనింగ్ కేవలం నామమాత్రంగానే జరుగుతోంది. ప్రతీచోటా సొసైటీలలో, బ్యాంకులలో ఇలాగే జరుగుతోంది. రు.10,000 లోన్ రైతుకు వస్తే , ఆ డబ్బు కూడా కొన్ని డి.సి.సి.బి.లలో సెక్రటరీలు బాగా ఘటనాఘటన సమర్థులు ఉన్నారు. వారు ఉదయం లోన్ కట్టించుకున్నట్లు, సాయంత్రానికే లోన్ ఇచ్చినట్లు వ్రాసుకుని బుక్ అడ్జస్ట్‌మెంట్ చేశామని దాదాపు నాలుగైదు రూపాయల వడ్డీని వసూలు చేసుకుంటున్నారు. మనందరికి అది తెలిసినదే. లేదా లోకల్‌గా ఏదయినా వడ్డీ వ్యాపారస్తుడిని తీసుకువచ్చి ఆ రు.10,000 కట్టించుకొని ఈ రైతుకు ఇచ్చే పరపతి పెంచి రు.500, రు.1,000 వరకూ వడ్డీ సరిపడా ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. అల్టిమేట్‌గా ఇందులో బాగుపడేది ఎవరంటే, వడ్డీ వ్యాపారస్థులుతప్ప మరొకరు కాదు. రైతుకు ఇ చ్చే ఈ పరపతి పూర్తిగా ఆగిపోయింది. కాబట్టి నేను నాబార్డ్‌వారితో మాట్లాడుతున్నాను. ఇప్పుడున్న పరపతి పూర్తిగా ఫ్రీజ్ చేసి మళ్లీ కొత్తగా ఇప్పించకపోతే రైతులు బాగుపడేది లేదు. ఈ విషయంలో బ్యాంకర్స్‌తో కూడా సమావేశం ఉంది. 7వతేదీన నాబార్డ్ ఛైర్మన్ మళ్లీ ఈ విషయమై వస్తామని చెప్పారు. తప్పకుండా ఉన్న పరపతిని బ్లాక్ చేయించి, ఫ్రీజ్ చేయించి అంటే నాలుగైదు ఇన్‌స్టాల్‌మెంట్స్ ఉండేటట్లు ప్రయత్నం చేయడం జరుగుతుంది. మా ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చాలా గట్టిగా చెప్పడం జరిగింది. ఇప్పుడు రైతులకు ఇచ్చే వడ్డీ రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి.

రిజర్వ్‌బ్యాంక్, సెంట్రల్ గవర్నమెంట్‌కి సంబంధించి ఈ మధ్య కాలంలో మనందరి కళ్లముందు అంతా కనబడుతోంది. ఒక పెద్ద ధనవంతుడు ఒక మెర్సీడెస్‌బెంజ్ కారును కొంటే దాని మీద కట్టే వడ్డీ కేవలం 4, 5 శాతం మాత్రమే. అది కూడా ప్రస్తుతం ఆ కారు కంపెనీవారు వారికి వచ్చే మార్జిన్ అడ్జస్ట్ చేసుకొని వడ్డీ లేకుండా జీరో పర్సంట్‌కే ఇస్తున్నారు. కానీ ఒక రైతు ఒక ట్రాక్టర్ కొంటే దానికి 15 శాతం వడ్డీ కడుతున్నాడు. ముష్టి మూడు లక్షల రూపాయలకు 15 శాతం వడ్డీ రైతు మీద ఛార్జ్ చేయడం జరుగుతోంది. మెర్సీడెస్‌బెంజ్ కారు ధనవంతుడు కొంటే దానిమీద జీరో పర్సంట్ వడ్డీ. రైతు పంట రుణం తీసుకుంటే 15 శాతం సొసైటీద్వారా , నాబార్డ్ నుండి అపెక్స్ బ్యాంక్ నుండి, డిసిసిబి ఈ విధంగా మొత్తం మీద 15 శాతం వారికి వడ్డీ ఛార్జ్ చేయడం జరుగుతోంది. పట్టణాలలో మల్టీస్టోరీడ్ అపార్ట్‌మెంట్స్, భవనాలు నిర్మించుకునేవారికి 6,7 శాతానికి కావలసినంత డబ్బు వస్తుంది. ఇది మొత్తం మీద గడచిన కొన్ని సంవత్సరాలుగా Socalled reformఅని అంటే అది అర్థంలేని రిఫార్మ్‌కి పోయాము. Reform అర్థవంతంగా ఉండాలి, మరియు దాని వల్ల సమకూరే ప్రయోజనాలు అట్టడుగు వర్గాలకు కూడా చేరాలి.

మేము ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఊరికే అనలేదు. కేవలం ఇందిరమ్మ పేరును పెట్టుకుని మేము ఓటు కోసం పోలేదు. ప్రజలకు ఆవిడ తెలుసు. ఇందిరమ్మ రాజ్యంలో పర్టిక్యులర్ ఎకనామిక్ పాలసీ పేరున బ్యాంకులను నేషనలైజ్ చేయడం జరిగింది. అంతకుముందు బ్యాంకులు ప్రియారిటి సెక్టార్‌కి ఇస్తున్న అడ్వాన్స్ కేవలం 8 శాతం ఉంటే దానిని 18 శాతం నుండి 20 శాతానికి తక్కువ లేకుండా ఈ ప్రియారిటి సెక్టార్ నిర్ణయం చేయాలని ఆమె నిర్దేశించింది. ఆ రోజున వ్యాపారానికో, ఇండస్ట్రీకో 18 శాతం వడ్డీ ఉంటే ప్రియారిటీ సెక్టార్‌లోనింగ్‌కి 4 శాతం వడ్డీకి ఇప్పించింది. దానివల్ల రూరల్ ఎకనామిక్ విపరీతంగా వచ్చింది. మళ్లీ అటువంటి రోజులు రావాలని ఇందిరమ్మ రాజ్యమని అంటున్నాము. అందుకే ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేశాము. 9 శాతం వడ్డీఅని గడచిన కొన్ని సంవత్సరాలుగా మేము గట్టిగట్టిగా అరిస్తే కేంద్రం ఎన్నికల ముందు 9 శాతం వడ్డీ ఇచ్చింది. అందులో మరొక్క 6 శాతం తగ్గించి 3 శాతం వడ్డీ రైతాంగానికీ, గ్రామాలలోని డ్వాక్రా మహిళలకు వారితోబాటు చిన్న చిన్న చేతి వృత్తులు చేసుకునే నిరుద్యోగులకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా ఆ కార్యక్రమం వెంటనే కాకపోయినప్పటికీ మరొక రెండు, మూడు మాసాలలో దీనికి సంబంధించి టోటల్ స్కీమ్స్‌తో బయటకు వస్తాము.

ఇక పంట మార్పిడి విషయానికివస్తే, అది చాలా అవసరం మనందరి కళ్ల ముందు కనబడుతుంది. చూస్తూచూస్తూనే పత్తి తీసుకోని భూముల్లో పత్తి తీసుకున్నారు. ఆత్మహత్యలు చేసుకున్నారు. హార్టీకల్చర్ నిట్టనిలువునా ఎండిపోతోంది. చీనీ పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. డ్రౌట్‌సిస్టం క్రాప్స్‌ని బయో సిస్టంలో చాలా పెద్ద ఎత్తున వెళ్లేవిధంగా ప్రయత్నం చేస్తున్నాము. క్రాప్ ఇన్సూరెన్స్‌వల్ల కేవలం రైతులకు పెద్ద ప్రయోజనం కనబడడం లేదు. ఏదయినా ప్రయోజనం ఉందంటే అది బ్యాంకులకు, సొసైటీలకు మాత్రమే. ప్రస్తుతం క్రాప్ ఇన్సూరెన్స్‌వల్ల రైతులకు ప్రయోజనం లేదు. ఒక కాంప్రెహెన్సివ్ క్రాప్ ఇన్సూరెన్స్‌ని తీసుకువస్తాము. అన్ని పైర్లకు ఇది వర్తించేలా ఏర్పాటు చేస్తాము. ఇంతేకాదు, లోనీస్‌కాని రైతాంగానికి క్రాప్ ఇన్సూరెన్స్ అర్హతకి ఏర్పాటు చేస్తాము. నష్టపోయినవారికి ఇంతకుముందు నాలుగు సంవత్సరాలు యావరేజ్ అన్నారు. దానికన్నా తక్కువ లేదు. కాబట్టి ఇన్సూరెన్స్ కట్టినా, ఏ మాత్రం రాని పరిస్థితి ఉండింది. అలా కాకుండా మంచిగా ఏర్పాటు చేసి ఒక కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ ఇస్తాము. రైతు పంట నష్టపోతే ఆ మేరకు పంట నష్టపరిహారం చెల్లించే విధంగా ఒక కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌తోబాటు ఫెయిల్డ్ బోర్‌వెల్స్‌కి ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం కూడా చేస్తున్నాము.

ఇక డ్రిప్ ఇరిగేషన్ విషయానికివస్తే, ప్రియారిటి డ్రౌట్ ఏరియాస్, రైన్ షాడ్ ఏరియాస్‌కి ఇవ్వాలి. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలతోబాటు రాయలసీమలో ప్రకాశం, నెల్లూరులో కొన్ని ప్రాంతాలలో ప్రియారిటి ఇచ్చే కార్యక్రమం చేస్తాము. ఇక్కడ వర్షాలు పడడం లేదు కాబట్టి అక్కడ మరింత ఎక్కువగా మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఇంతకుముందు 50

శాతం సబ్సిడీ ఉంటే మేము ఎన్నికల్లో 90 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కి సబ్సిడీ ఇస్తామన్నాము. దాని మీదనే ఉంటాము. తప్పకుండా 90 శాతం సబ్సిడీ ఇస్తాము.

( అంతరాయం )

మేము చేస్తున్న ఈకార్యక్రమాలు ఇంకా పూర్తిగా ప్రజలలోకి వెళ్లలేదని కొంత మంది సభ్యులు అంటున్నారు. దీనిని తప్పకుండా కన్సిడర్ చేస్తాము. మేము ఒక్కరమే కాదు. ఇక్కడున్న ప్రతిఒక్కరూ 294 మంది శాసనసభ్యులు అందరమూ పార్టీలకు అతీతంగా వెళదాము. ప్రత్యేకంగా ప్రతి ఒక్కరిని తమ ద్వారా కోరేదేమంటే ఎక్కడెక్కడ ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయో అటువంటి చోట్ల అంటే కొన్ని ప్రాజెక్ట్స్ ఉన్న ఏరియాల్లో తక్కువగా ఉంటాయి. మెట్ట ప్రాంతాలలోఎక్కువగా ఉంటాయి. టైల్ ఎండ్ ప్రాంతాల్లోనూ ఎక్కువగా ఉంటాయి. అక్కడ తప్పకుండా మరింత ఎక్కువ శ్రద్ధ చూపాలి. నోముల నర్సింహయ్యగారు ఇందాక చెప్పింది నా కళ్లకు కట్టినట్లుగా ఇప్పటికీ నా చెవుల్లో వినపడుతూనే ఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుకు మన పట్ల ఎంత నమ్మకం ఉందోనని ఇలా చెప్పారు.
మ. 12.30

ఎంతో నమ్మకంతో రైతాంగం మన పట్ల ఉంటే, వారిని ఆదుకోలేకపోతే -- we are not worthy of ourself. ఖచ్చితంగా ఆదుకొంటానని నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు take it as a holy mission, take it as a very genuine cause. ఈ రాష్ట్రంలోని రైతుల ఆత్మహత్యలపాలు కాకుండా చూడడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. శాసన సభ్యులందరికి మనవి చేసేదేమంటే, రైతాంగం మేలు ఆకాంక్షించి చేసే కార్యక్రమాల అమలులో ఏ కొంచెం వెనుకాడవద్దని, అలసత్వం ప్రదర్శించ వద్దని పూర్తిగా పారదర్శకతతో వ్యవహరించాలని కోరుతున్నాను. రైతాంగం ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండడానికి ప్రభుత్వం శ్రమిస్తోందన్న నమ్మకం వారికి కలిగిద్దాం. ఆత్మహత్యలు చేసుకొంటున్న ప్రతి రైతుని గమనించండి. ఆత్మహత్య చేసుకొన్న రైతు దగ్గర ఇబ్బంది పడి వెళ్లడానికి భయపడితే, దాచిపెట్టుకొంటే, కడుపు చించుకొంటే కాళ్లమీద పడుతుందిట. ఉన్న రుగ్మతలు బయటకు రావాలి. వాటిని ఎట్లా బయటకు తీసివేయాలన్న విషయం ఆలోచించాలే తప్ప, రైతుల ఆత్మహత్యలు జరుగలేదని అనిపించుకోవడం, పత్రికల్లో తక్కువగా వ్రాయించుకోవడానికి ప్రయత్నం చేయడం they are not the solutions. మనకున్న ఇబ్బందులు బయటకు రానీయండి. ఆ రుగ్మతల నుండి బయటపడడానికి ఏ విధమైన కార్యక్రమాలు చేయాలో చేద్దాం. ప్రతి విషయమై ప్రభుత్వానికి మీరు పూర్తిగా సహకరించండి. ఆత్మహత్య చేసుకొన్న ప్రతి రైతు కుటుంబం దగ్గరకు దగ్గరకు మనందరం వెళదాం. వారిని కాపాడతామని గట్టిగా మద్దతు ఇద్దాం.

హెల్ప్‌లైన్స్‌ని ఓపెన్ చేశాం. వెయ్యిమందికి పైగా రైతులు ఇబ్బంది పడుతున్నట్లు జిల్లా యంత్రాంగానికి చెపుతున్నారు. జిల్లా యంత్రాగానికే ఈ విషయం వదిలివేయవద్దు. జిల్లా యంత్రాంగం గానీ, ప్రభుత్వ యంత్రాంగం కానీ మనకు ఉన్నంత కమిట్‌మెంట్‌తో పనిచేయరు. అధికారుల్లో కూడా కొంత మంది కమిట్‌మెంట్‌తో పనిచేసే వారు ఉన్నారు. కానీ, వారికి ఓవరాల్ స్టేట్ ఇంట్రస్ట్ తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగతమైన నాలెడ్జ్, ఊరి గురించి, ఊళ్లోని ప్రజల గురించి మనకున్నంత నాలెడ్జ్, అప్రోచబిలిటీ వారికి ఉండదు. శాసనసభకు ఎన్నిక కాబడ్డ శాసనసభ్యులే కాక, స్థానిక సంస్థలకు ఎన్నిక కాబడ్డ ప్రజా ప్రతినిధులు కూడా ఇది ఒక పవిత్రమైన కర్తవ్యంగా, బాధ్యతగా తీసుకోవాలని కోరుతున్నాను. హెల్ప్‌లైన్‌లో వచ్చిన మెసేజీలను చూస్తే, సమస్య అప్పుల వారి వల్ల వచ్చిన బాధ అని తెలిసింది. ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థులు బాధపెడుతున్నారని తెలిసింది. ప్రయివేటు వ్యాపారస్థులను పిలిపిద్దాం. ఆరు మాసాలో, ఒక సంవత్సరమో ఓపిక పడితే మీ డబ్బు ఎక్కడికీ పోదని, తప్పని సరిగా ఇప్పిస్తామని, రైతులు నిలదొక్కుకొనేంతవరకు వడ్డీ లేకుండా, పంట చేతికి వచ్చిన తరువాత తీసుకోండని, అప్పటి వరకు ఆగమని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని, రైతులకు ఏమైనా జరిగితే మీపై ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పగలిగితే, చాలా వరకు వీటిని అరికట్టవచ్చు. చాలా వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించగలదని అనుకొంటున్నాను.

On going schemes, విత్తనాలు ఇవ్వడంలో, డ్రిప్ ఇరిగేషన్ ఫెసిలిటీలు, ఎక్కడైనా, ఏ స్కీమ్‌లో అయినా కూడా ఈ హెల్ప్‌లైన్ వచ్చిన రైతులకు ప్రియారిటీ ఇచ్చి వారికి కావాల్సిన మేలు చేద్దాం. రైతుల ఆత్మహత్యల విషయంలో ప్రత్యేకమైన కృషి చేద్దాం. ఈ నెల 13వ తేదీ నుంచి ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమం చేపడదామని అనుకొంటున్నాం. శాసనసభ సమావేశాలు, ఇతరత్రా బయటకు వెళ్లడానికి అవకాశం లేని ప్రతి బుధవారం, ఆది వారాల మినహాయించి, మిగతా బుధ, ఆదివారాల్లో ప్రజల దగ్గరకు వెళ్లడానికి, 150, 200 కి.మీ. గ్రామాల్లో తిరిగి, ప్రజల ఇబ్బందులు నేరుగా తెలుసుకొనే ప్రయత్నం చేయాలని సంకల్పించాము. ప్రతి ఒక్కరు, రైతుల ఆత్మహత్యలను ఆపడంలో ప్రత్యేకమైన కమిట్‌మెంట్‌తో చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

నేను ఒక తీర్మానం ప్రవేశ పెడెతాను.

(అంతరాయం)

క్లారిఫికేషన్స్ తరువాత అడిగితే అభ్యంతరం లేదు.

## తీర్మానము

## రైతుల ఆత్మహత్యపై

**"రైతుల ఆత్మహత్యల సంఘటనపై ఈ శాసనసభ తీవ్ర ఆందోళనను, ఆవేదనను వ్యక్తం చేస్తూ రాష్ట్ర రైతాంగం పట్ల సంపూర్ణ సంఘటితత్వాన్ని ప్రకటిస్తూ ఈ విషాదాంత చర్యకు పాల్పడ వద్దని రైతులందరికీ విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడమైనది."**

అధ్యక్షా, ఇటువంటి పవిత్రమైన కర్తవ్యంలో మమ్మల్ని పార్టిసిపేట్ చేయాలని మరొకసారి మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR. SPEAKER: The question is:

"రైతుల ఆత్మహత్యల సంఘటనపై ఈ శాసనసభ తీవ్ర ఆందోళనను, ఆవేదనను వ్యక్తం చేస్తూ రాష్ట్ర రైతాంగం పట్ల సంపూర్ణ సంఘటితత్వాన్ని ప్రకటిస్తూ ఈ విషాదాంత చర్యకు పాల్పడ వద్దని రైతులందరికీ విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడమైనది."

(PAUSE)

The motion was adopted and the resolution was passed unanimously. Now tea break for ten minutes.

(Then the House was adjourned at 12.35 p.m., for ten minutes tea break.)

**( టీ విరామానంతరం శాసన సభ మధ్యాహ్నం . 12.55 నిమిషములకు సమావేశమైనది. )**

**( సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )**

( అంతరాయం )

(తెలుగు దేశం సభ్యులు తమకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ నిలుచున్నారు. )

MR. SPEAKER: I totally understand the issue. The reason to close that issue and to give the Tea break is today we have to take up discussion on the motion of thanks on the Governor's Address. రైతుల సమస్య పైన మనం ఇంకా చర్చించ వచ్చు. కానీ ఇంకా గవర్నర్ గారి ప్రసంగంలో గానీ ఇంకా వేరే సందర్భాలలో దానిని గురించి మాట్లాడటానికి మనకు అవకాశాలు వస్తాయి. We have to discuss in detail.

శ్రీ యనమల రామకృష్ణుడు (తుని):- అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. దీని పైన డిబేట్‌కు బి.ఎ.సి.లో ఒప్పుకోవడం జరిగింది. అదే విధంగా ఇక్కడ స్టేట్‌మెంట్ పెట్టడం, దాని మీద డిస్కషన్ కూడా చాలా డీటేల్డ్ గా జరగడం అన్నది వాస్తవం . దానిలో ఏ విధమైన అనుమానం లేదు. ఐతే మేము మాకు సెకెండ్ మెంబర్‌కు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని ఇంతకు ముందు రిక్వెస్ట్ చేసినపుడు మీరు క్లారిఫికేషన్స్ ఇస్తామని చెప్పారు. అదే విధంగా సి.ఎమ్. గారిని అడిగితే వారు క్లారిఫికేషన్స్ కావాలంటే రెజల్యూషన్ అయిన తర్వాత ఇస్తామని కమిట్ అయ్యారు. అందుచేత, ఇది ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి మేము అడిగాము. ఎజెండా కూడా ఇంపార్టెంటే. అందుచేత ఈ రోజు డేట్ కౌంట్ అవ్వాలి అంటే మనం గవర్నర్స్ అడ్రెస్‌లో మోషన్ ఆఫ్ థాంక్స్ చెప్పాలి. అది కూడా ఇంపార్టెంటే. కానీ ఇది రైతులకు సంబంధించిన , చర్చించబడుతున్న ముఖ్యమైన విషయం. ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. ఇంత సెన్సిటివ్ ఇష్యూ మీద మాట్లాడుతున్నపుడు గవర్నర్ రిప్లై చెప్పినప్పుడు , అదే విధంగా డిబేట్ జరిగినపుడు మెయిన్ అపోజిషన్ పార్టీకి క్లారిఫికేషన్‌కి కూడా ఈ విధంగా మాకు అవకాశం ఇవ్వకపోవడం సబబుగా లేదు. అన్ డెమోక్రటిక్‌గా అనిపిస్తున్నది. అందుచేత క్లారిఫికేషన్‌కు కొంత సమయం మాకు ఇస్తేబాగుంటుంది.

తర్వాత క్లారిఫికేషన్‌కు పావుగంటో, అరగంటో కావాలి. తర్వాత కావాలంటే గరవర్నర్స్ అడ్రెస్ మీద మోషన్ ఆఫ్ థాంక్స్ చెప్పే సందర్భం ఉంటుంది. అందుచేత మా రిక్వెస్ట్ ఏమంటే మిగతా పార్టీల వారు చాలా మంది మాట్లాడారు. వాళ్లంతా ఒక అలయెన్స్. వాళ్లు ఎలక్షన్స్‌లో కలసి పోటీ చేశారు. వాళ్లు మాట్లాడిన దాని కంటే ఈ నాడు ప్రధాన ప్రతి పక్ష మైన మాకు ఇద్దరు సభ్యులు అయినా మాట్లాడటానికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా తమరు మాకు అవకాశం ఇవ్వాలి. మీరు మాకు అవకాశం ఇవ్వకపోయినా మేము ఏమీ ప్రొటెస్ట్ చేయలేదు. కూర్చున్నాం . ఐతే కనీసం క్లారిఫికేషన్స్ అడగడానికి అయినా అవకాశం ఇవ్వండని అడిగాము. అందుకు అప్పుడు లీడర్ ఆఫ్ ది హౌస్ క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. అదే విధంగా తమరు కూడా క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తామని అన్నారు. రిప్లై అయిన తర్వాత అవకాశం ఇస్తామన్నారు. కానీ సడన్‌గా రెజల్యూషన్ పాస్ చేసి , సడన్‌గా సభను అడ్జర్న్ చేయడం సబబుగా లేదు . అందుచేత మాకు తప్పకుండా రెండు మూడు క్లారిఫికేషన్స్‌కు టైం ఇవ్వవలసిందిగా అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రామకృష్ణుడు గారూ, అక్కడ రాజేశ్వర రావు గారు మాట్లాడారు. ఎందుకంటే ప్రధాన ప్రతిపక్షం కాబట్టి మీ వ్యూస్ పాయింట్స్ అన్నీ గవర్నమెంట్ ఫీడ్ బ్యాక్ కింద ఉంటుందని మీకు అవకాశం ఇచ్చాము. వారు టైము గురించి చెప్పారు. You see the time also. He spoke for the maximum. Hon'ble Members have sought exhaustive clarifications from the Hon'ble Chief Minister. చాలా వివరంగా వచ్చాయి. పోతే మీకు ఇంకా ఇంకా చాలా క్లారిఫికేషన్స్ అవసరం . ఎందుకంటే సబ్జెక్ట్ చాలా సెన్సిటివ్ . At the same time, you have to understand that we have to complete the agenda. ఇంకా చాలా ఎజెండా ఉంది. ఇంపార్టెంట్ ఎజెండా ఉంది. ఇంకా చాలా ఆపర్చ్యూ నిటీస్ వస్తాయి. Many opportunities will come to you. ఈ రోజు లాట్ ఆఫ్ ఎజెండా...... కాబట్టి దయ చేసి Still you have got opportunities to express yourself. Kindly bear with the Chair. I have got important announcements to make. There is discussion on the Governor's Address. Please co-operate with the Chair. I will definitely give opportunity to you in the coming days. This will be never ending. Ramakrishnudu garu, you are a senior Member. You have to co-operate. రామకృష్ణుడు గారు ఈ సమస్యకు న్యాయం జరగాలి. అంతే తప్ప , ఎవరు ఎంత మాట్లాడారు అన్నది ఇష్యూ కాదు. ఈ సబ్జెక్ట్‌కు, సమస్యకు న్యాయం జరగడానికి అవకాశం అందరికీ ఇచ్చాను.

మ.1.00

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, మొదట నుంచి కూడా డిబేట్ జరుగుతున్నప్పుడు తమరు ఏవిధంగా చెబితే ఆ విధంగా ప్రజంటేషన్ చేయడం జరిగింది. కూర్చోమంటే కూర్చొన్నాము కాని చాలా ఇంపార్టెంట్ డిబేట్ జరిగినా మన సభా సాంప్రదాయాల ప్రకారంగా సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగిన సందర్భాలు ఉన్నాయి ఎంత లేట్ అయినా సాయంత్రం 5 గంటల వరకు కూర్చొని క్లారిఫికేషన్సు అడిగిన సందర్భాలు ఉన్నాయి. రైతాంగానికి సంబంధించిన సెన్సిటివ్ ఇస్యూ రైతులందరికి కూడా సహాయం చేయాలనే ఇస్యూ మీద సభా సాంప్రదాయలకు వ్యతిరేకంగా అపోజిషన్ నోరు నొక్కి క్లారిఫికేషన్ ఇవ్వకుండా ఉండడం కరెక్టు కాదు. అందుచేత కొన్ని క్లారిఫికేషన్సుకు సమయం ఇవ్వండి, క్లారిఫికేషన్సు అయిన తరువాత మిగతా ఎజండా తీసుకోండి.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సబ్జెక్టు మీద సమాధానం చెప్పిన తరువాత ఫర్దర్ ఇస్యూ కోసం మీరు టీ బ్రేక్ ఇచ్చారు. ఫర్దర్ ఇస్యూలో ఇది సమాప్తి అయిపోయింది అంటే రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఫుల్‌స్టాప్ పెట్టలేదు. గవర్నర్‌గారి అడ్రస్‌కు మనం థ్యాంక్స్ చెప్పే తీర్మానంలో మాట్లాడడానికి వీలువుంది.

(అంతరాయం)

మీరు అట్లా మాట్లాడవద్దు (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) దయ్యాలు వేదం వల్లించినట్లుంది అండీ. దయ్యాలు వేదాలు వల్లించాల్సిన అవసరం లేదు. We are here with clean hands.

## సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

1. A.P. District Planning Committees Ordinance, 2003:

"A copy of the Andhra Pradesh District Planning Committees Ordinance, 203 (A.P Ordinance No. 10 of 203) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India."

2.Cyberabad (Metropolitan Area) Police Ordinance, 2003:

"A copy of the Cuyberabad (Metropolitan Area) Police Ordinance, 2003 (A.P Ordinance NBo. 9 of 2003) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India"

3. AP Water Resources Development Corporation:

"A copy of the Andhra Pradeshs Water Resources Development Corproation (Amendment) Ordinance, 203 (AP Ordinance No. 8 of 2003) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India.

4. AP Municipalities (Amendment) Ordinance, 2003:

"A copy of the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 2003 (A.P Ordinance No. 7 of 2003) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India.

5. (i) AP (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure):

"A copy of the Andhra Pradesh (Regulation of Appointments) to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Ordinance 2003 (AP Ordinance No. 11 of 2003) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India.

(II) AP APPROPRIATION (VOTE ON ACCOUNT)

"A copy of the Andhra Pradesh Appropriation (Vote on Account) Ordinance, 2004 (AP Ordinance No. 2 of 2004) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India."

6. AP Universities (Amendment) Ordinance, 2004:

"A copy of the Andhra Pradesh Universities (Amendment) Ordinance, 2004 (AP Ordinance No. 1 of 2004) as required under Clause 2 (a) of Art. 213 of the Constitution of India. "

<u>Paper placed on the Table:</u>

Decisions of the B.A.C meeting dt. 1st June, 2004:

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 1st June, 2004."

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా , హౌస్ రిఅసంబుల్ అయిన తరువాత తమరు గౌరవ రామకృష్ణుడు గారిని రెండు సార్లు మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు. వారు మాట్లాడినప్పుడు మేము విన్నాము. దయచేసి ఒకటి ఆలోచించండి, ఎంత చర్చించినప్పటికి కూడా ఇక చాలు అనేటటువంటి సమస్య కాదు ఇది . కాకపోతే మనం కొన్ని పరిమితులు పెట్టుకున్నాము. నిన్న కూడా మాట్లాడుకున్నాము.

(అంతరాయం)

మీరు ప్రతి మాటకు అడ్డు రావడం, క్లారిఫికేషన్సు వద్దు అనుకున్నారా, ఇక ఇలా మాట్లాడడం మొదలు పెడితే చాలా మాట్లాడవలసి వస్తుంది, ఏమి మాట్లాడుతారు? సభ ఇవాళే కొత్తగా వచ్చినట్లు, ఇది వరలో సభ ఎప్పుడు జరగనట్లు, మీ నిర్వాహకంలో సభా ఎట్లా జరిగింది ఎవరికి తెలియనట్లు , ఏమి మాటలు అయ్యా ఇవి అన్ని దేనికి మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన తీవ్రమైనటువంటి విషయంలో కూడా నోరు నొక్కిన సందర్భాలు మర్చిపోకండి. సభలో మాట్లాడనీయకుండా నెట్టి బయట పారవేశారు.

(అంతరాయం)

ఏమైన పని వుంటే వెళ్లాలంటే ఎవరు వద్దు అంటారండి, పని వుంది పోతాను అంటే ఎవరు వద్దు అంటారండీ. ఒక మాట చెబుతున్నాను. సభకు నేను కాని లేదా సభా నాయకులైనటువంటి వాళ్లు కాని చాలా హుందాగా చర్చ చేసుకుంటున్నాము. చర్చ అయినప్పటికి ఇది సరిపోతుందని నేను అనడం లేదు . తమరు చెప్పినట్టు గవర్నర్‌గారి అడ్రస్‌లో కాని మరొక సందర్భంలో కాని అవకాశం రావచ్చు. అది కాకుండా సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని గవర్నర్ అడ్రస్‌కు సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలనే భావంతోనే తమరు నిర్ణయం తీసుకున్నారు. సభను సభానాయకులు కూడా చైర్‌ని ఈ చర్చ తరువాత మరల పెట్టమని చెప్పడం, నేను చెప్పడం కాని సాంప్రదాయం కాదు. తమరు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని గౌరవించడం సభలో ఉన్నతమైన మాట కూడా, అందరికి కూడా గౌరవప్రదంగా వుంటుంది. మీరు తీసుకున్న నిర్ణయం సభలో హెచ్చు మంది అభిప్రాయాలకు ప్రతిబింపచేస్తుంది. ఇది దయచేసి గుర్తు పెట్టుకొని సభను కొనసాగించండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం ఉన్నది, సమస్య చాలా సీరియస్, ముఖ్యమంత్రిగారు కూడా ఇంకా రెండు, మూడు రోజుల్లో ఇంకా వివరాలతో వస్తామన్నారు. ఆపర్చ్యునిటీస్ ఉన్నాయి, మీరు దాని మీద మళ్లీ అవకాశం తీసుకోండి. We have to complete the agenda. I understand your feelings. The subject is not closed. You have a lot of opportunities. Janardhan Reddy garu, kindly understand the Chair. Kindly bear with me. You will get opportunity. Kindly cooperate with the Chair to complete the agenda. Please. I understand your feelings. Please bear with me. You will get opportunities.

SRI P. KESHAV: I want to protest.

MR. SPEAKER: I know what is your protest. Do you want to protest against my decision? This is not the way. Kindly bear with me. There are announcements. The subject will come up again in future.

SRI P. KESHAV: Small submission.

MR. SPEAKER: Your point is well taken. The subject is not closed. During the course of the Session you will get many opportunities. Do not deliberate on the decision taken by the Chair. Keeping the paucity of the time and the need kindly bear with me.

శ్రీ పి.కేశవ్:అధ్యక్షా, భారత రాజ్యాంగంలో అత్యున్నత స్థానం అయిన శాసన సభలో మేము అడుగుపెట్టాము. శాసన సభలో మరింత అత్యున్నతమైన స్థానంలో మీరు ఉన్నారు. అదే విధంగా లీడర్ ఆఫ్ ద హౌస్ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం మీద సున్నితమైన చర్చ జరుగుతున్నప్పుడు, రైతుల గౌరవానికి భంగం జరగకుండా జరగాలి అనేటటువంటి ఉద్దేశ్యంతో అందరం కూడా సహకరించడం జరిగింది. అయితే మరి మాపార్టీ తరుపున రెండవ సభ్యుడు మాట్లాడాలి అనే దానికి అవకాశం అడిగినప్పుడు అధ్యక్షా స్థానం నుంచి మీరు క్లారిఫికేషన్సు ఇస్తామనడం చివరగా లీడర్ ఆఫ్ ద హౌస్‌ని రిజల్యూషన్ పంపించే ముందు, అయ్యా క్లారిఫికేషన్స్ అడిగితే తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను అని అన్నారు.

మ. 1.10

శ్రీ పై రామకృష్ణుడుః అధ్యక్షా, మేము ఇన్నిసార్లు అడిగినప్పటికీ మాకు క్లారిఫికేషన్స్‌కు అవకాశమివ్వడం లేదు. ఎందుకంటే లీడర్ ఆఫ్ ది హౌస్ మాకు అస్యూరెన్స్ ఇచ్చారు. రిజల్యూషన్ అయిన తరువాత క్లారిఫికేషన్స్‌కు కూడా అవకాశం ఇస్తామని అన్నారు. మీరు కూడా క్లారిఫికేషన్స్ అడగవచ్చని అన్నారు. ఎందుకంటే ఈ విషయంలో క్లారిటీ రావలసిన అవసరముంది. మాకే కాదు ప్రజలకు కూడా ఈ విషయంలో క్లారిటీ ఇవ్వవలసిన అవసరముంది. తమరి నిర్ణయానికి మేము కట్టుబడి వుంటాము. అయితే మేము చెప్పేదేమంటే క్లారిఫికేషన్స్‌కు మాకు అవకాశమిస్తామని అస్యూరెన్స్ ఇచ్చి దానికిడీవియేట్ అవుతున్నారన్న ఉద్దేశంతో మేము ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము.Please allow us to express our protest against the deviation from the existing procedure. I would like to make it clear that we don't intend to go against the ruling of the Hon'ble Speaker.

MR. SPEAKER: Your protest will be well taken as the Chief Minister has stated during the course of the clarifications that the subject is open for discussion since it is a very sensitive and urgent public issue.

## ప్రకటనలు

## శ్రీ కె. చంద్రశేఖర రావు (TRS) సిద్ధిపేట నియోజకవర్గం నుంచి రాజీనామా చేయుట

MR. SPEAKER: I am to announce to the House that Sri K. Chandrasekhara Rao, Member elected from Siddipet constituency has resigned from his membership in the Assembly on 27-05-2004.

## ప్యానెల్ ఛైర్మన్ నియామకం

I am to announce to the House that I have nominated the following Members to be on the panel of Chairmen for the First Session of the XII Assembly:

Sri C. Narsi Reddy, Sri B. Veda Vyas, Dr. G. Kutuhalamma, Sri D. Sridhar Babu and Sri A. Govind Naik.

## ప్రతిపక్ష నాయకునిగా శ్రీ చంద్రబాబు నాయుడు గారిని గుర్తించుట

I am to announce to the House that Sri Nara Chandrababu Naidu, MLA has been elected as Leader and Sri T.Devender Goud, Dr. N.Janardhan Reddy and Sri K.Kala Venkata Rao,MLAs as Deputy Leaders; Sri P. Keshav, MLA as Whip, Sri E. Dayakar Rao, Sri K. Subbarayudu, Smt. Padala Aruna and Sri D. Nagender, MLAs as Secretaries and Sri G. Sayanna, MLA as Treasurer of Telugu Desam Legislature Party, as per the communication received by me. I recognised Telugu Desam

Party, as the main Opposition Party in the Assembly and its Leader Sri Nara Chandrababu Naidu, MLA is recognised as the Leader of the Opposition in the House.

### డా. జి. విజయరామారావు గారిని టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Sri G. Vijaya Rama Rao, MLA is the Leader, Sri N. Narsimha Reddy and Sri S. Santhos Reddy, MLAs as Deputy Leaders and Sri E. Rajender, MLA as Secretary and Sri A. Govind Naik, MLA as Treasurer and Smt. Padma Devender Reddy, MLA as Whip of the TRS Legislature Party in the House.

### శ్రీ నోముల నర్సింహయ్య గారిని సి.పి.ఐ.(ఎం) పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Sri Nomula Narasimhaiah, MLA is the Leader; Sri M.A. Gaffoor, MLA as Deputy Leader and Sri Sunnam Rajaiah, MLA as Whip of the CPI (M) Legislature Party in the House.

### శ్రీ చాడా వెంకటరెడ్డి గారిని సి.పి.ఐ. పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Sri Chada Venkat Reddy, MLA is the Leader; Sri G. Demudu, MLA as Deputy Leader and Sri P. Venkat Reddy, MLA as Whip of the CPI Legislature Party in the House.

### శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి గారిని ఎం.ఐ.ఎం పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Sri Akbaruddin Owaisi, MLA is the Leader of the MIM Legislature Party in the House.

### శ్రీ జి. కిషన్ రెడ్డి గారిని బి.జె.పి. పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Sri G Kishan Reddy, MLA is the Leader Bharatiya Janata Legislature Party in the House.

### శ్రీ కె. రాములు గారిని జనతా పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

Iam also to announce that as per the communication received, Sri K. Ramulu, MLA is the Leader of the Janata Legislature Party in the House.

### శ్రీ ఎల్. రాజారావు గారిని బి.ఎస్.పి. పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Sri L. Raja Rao, MLA is the Leader of the Bahujan Samaj Legislature Party in the House.

### శ్రీమతి డి.కె. అరుణ గారిని సమాజ్‌వాది పార్టీ తరఫున ఫ్లోర్ లీడరుగా గుర్తించుట

I am also to announce that as per the communication received, Smt. D. K.Aruna, MLA is the Leader of the Samajwadi Legislature Party in the House.

I have to acquaint the House that on Tuesday, the 01st June, 2004, the Governor was pleased to address the Members of this House. A copy to this effect has been laid on the Table of the House.

## గవర్నరు గారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనకు సవరణలను ప్రతిపాదించుట గురించి

I am to announce to the House that the amendments to the Motion of Thanks to the address by the Governor will be received by the Secretary to Legislature upto 5.00 p.m. on 02nd June, 2004.

Now discussion on the Governor's address. I request Sri N. Kiran Kumar Reddy to move the Motion on the Governor's address.

## గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదన

SRI N.KIRAN KUMAR REDDY: Mr. Speaker, Sir, I beg to move:

"That an address be presented to the Governor as follows:

"That the Members of the Twelfth Andhra Pradesh Legislative Assembly assembled in the First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 1st June, 2004"

## గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి(వాయల్పాడు): అధ్యక్షా, ఈ పన్నెండవ శాసనసభకు వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతున్నాను. ముఖ్యంగా ఇక్కడ భిన్న వయసుల వారున్నారు. 80 సంవత్సరాల పెద్ద వయసు నుండి 25 సంవత్సరాల పిన్న వయసు వరకు భిన్న వయస్సుల వారు శాసనసభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. ముఖ్యంగా ఈ ఓట్ ఆఫ్ థ్యాంక్స్ మూవ్ చేసే అవకాశం నాకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. 12వ శాసన సభకు జరిగిన ఎన్నికలలో ఓటరు మహాశయులు మనకు కొత్త పాఠాలు నేర్పించారు. ముఖ్యంగా తొమ్మిది సంవత్సరాలు పాలించిన తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి గారికి ఒక అలవాటు వుండేది. ఆయన ఎప్పుడు మాట్లాడినా ప్రజలు చూస్తున్నారు, వాళ్లు అన్నీ గమనిస్తున్నారు, అందువల్ల వాళ్లు ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడే కూర్చోబెడతారని అనేవారు. అదేవిధంగానే ప్రజలువారిని అక్కడ కూర్చోబెట్టారు. మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రజల్ని మరచిపోయి వారి కలల సామ్రాజ్యంలో కంప్యూటర్ పరిపాలన, ల్యాప్‌టాప్ పరిపాలన చేసినదానికి, అట్లాగే అక్కడ కేంద్రంలో India is shining అన్న NDA గవర్నమెంటును కూడా ప్రజలు అధికారం నుంచి దించేసి కాంగ్రెస్ పార్టీని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి తేవడం జరిగింది. వాళ్లు ఎన్ని కలలో గెలవడానికి ఎన్ని రకాల విధానాలు అనుసరించినా, బోగస్ ఓట్లతో అధికారంలోకి రావాలని ప్రయత్నించినా చివరికి ఎలక్షన్ కమీషన్ ఇంటర్‌వీన్ కావలసివచ్చింది. కృత్రిమ వర్షాల గురించి విన్నాం కాని వాళ్లు కృత్రిమ సానుభూతి కోసంకూడా ప్రయత్నించడం జరిగింది. బాంబ్ బ్లాస్ట్ సంఘటనను ఎన్నికలలో వుపయోగించుకోవాలని చూసినా అది కూడా ఫెయిల్ కావడంతో కరప్ట్ ప్రాసెస్‌ను ఎలక్షన్లలో పెట్టడానికి ప్రయత్నం చేశారు. విపరీతమైన డబ్బును వెదజల్లారు. ప్రజాధనాన్ని పూర్తిగా దుర్వినియోగం చేసి గుళ్లకు, మసీదులకు, డ్వాక్రా మహిళలకు, సైకిళ్లకు ఖర్చుపెట్టి ఓటర్లను ఆకర్షించడానికి అనేక విధాలుగా ప్రయత్నించారు. వీరు చేసిన నిర్వాకాన్ని గమనించి ప్రజలు వాళ్లను అక్కడ కూర్చోబెట్టారు. ప్రజలు ఇంకా వాళ్లను దయతలచి ప్రధాన ప్రతిపక్షంగానైనా కూర్చోబెట్టారు. లేకపోతే పూర్తిగా బయటికి వెళ్లేవారు.this is a clear verdict against the arrogance of both the Governments at the State and at the Centre.వారు ప్రజాస్వామ్యంలో ఏవిధంగా ప్రభుత్వాన్ని నడిపారంటే 90 మంది ఎమ్మెల్యేలు 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తే కనీసం పలకరించడానికి కూడారాని మానవత్వంలేని ముఖ్యమంత్రి, మంత్రులతో కూడిన ప్రభుత్వమని ప్రజలు ఖచ్చితంగా తెలుసుకున్నారు కాబట్టే వాళ్లను అక్కడ కూర్చోబెట్టడం జరిగింది.

మ.1.20

అంగన్‌వాడీ టీచర్స్‌ను గుర్రాలతో కొట్టించారు. ఫార్మర్స్ స్యూసైడ్ చేసుకుంటూంటే స్యూసైడ్ చేసుకున్న ఒక్క ఫార్మర్‌ను కూడా ముఖ్యమంత్రిగారు వెళ్లి పరామర్శించలేదు. ఢిల్లీనుండి సోనియాగాంధీగారు వచ్చిన సందర్భంగా అనంతపురంలో కొందరు కాంగ్రెస్ నాయకులు భిక్షాటనచేసి డబ్బు ఇచ్చారుగాని మీకు మాత్రం పట్టలేదు. అటువంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జరిగాయి. ఇప్పుడు వైస్ వర్సా అయినది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ముఖ్యమంత్రి అయ్యారు, ముఖ్యమంత్రి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అయ్యారు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఏవిధంగా ఉండాలో మీరు నేర్చుకోవాలి. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఏవిధంగా ఈ హౌస్‌లో ప్రవర్తించారో, ఏవిధంగా ప్రజాఉద్యమాలు చేపట్టారో కాస్త మీరు గుర్తుచేసుకోండి. ప్రజాప్రస్థానంలో భాగంగా 1470 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, కాంగ్రెస్ పార్టీకి అండగా బస్సు యాత్రచేసి, జైత్రయాత్రద్వారా 170 సెగ్మెంట్‌లలో టూర్‌చేసిన వైనాన్ని గమనించిన ప్రజలు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి మాకు దగ్గరగా ఉన్నాడని నమ్మారు. కంప్యూటర్స్, ఎ.సి. రూమ్స్‌లలో ఉన్నారని మిమ్మల్ని అటు, మమ్మల్ని ఇటు కూర్చోబెట్టారు. ఇప్పుడైనా ఓపికగా వినటం అలవాటుచేసుకోండి. 230 సీట్లలో మేము పోటీచేస్తే అందులో 185 సీట్లు గెలిచాము. హయ్యస్ట్ మ్యాన్‌డేట్ ఈ ఎలక్షన్స్‌లో డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో వచ్చిందనే విషయం మీరు గమనించాలి.

వ్యవసాయరంగం గురించి చెప్పాలంటే 'for all gainful profits, nothing is better and nothing is greater than the agriculture for the peasant' అనే పరిస్థితులనుండి మీ 9 సంవత్సరాల పరిపాలనలో రైతులను ఆత్మహత్యలవరకు తెచ్చారంటే ఈ వ్యవసాయరంగాన్ని ఏవిధంగా నిర్లక్ష్యం చేశారో అర్థంచేసుకోవచ్చు. 70% మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. గవర్నర్ అడ్రస్‌లో వ్యవసాయరంగం గురించి ముఖ్యంగా చెప్పటం జరిగింది. రాబోయే 5 సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఏవిధంగా జరగబోతోందో గవర్నర్స్ అడ్రస్‌లో చెప్పటం జరిగింది. గవర్నర్‌గారు ప్రోగ్రెసివ్, డెవలప్‌మెంట్ ఓరియెంటెడ్ అడ్రస్ ఇవ్వటం జరిగింది. వ్యవసాయ ఇన్‌పుట్స్ అయిన సీడ్, లేబర్, ఫెర్టిలైజర్స్, విద్యుచ్ఛక్తిల విషయంలో మీరు రైతులకు ఎన్ని విధాల ఇబ్బందులు కలిగించారో ఒక్కసారి ఆలోచించుకోవాలి. కరెంట్ ఛార్జీలు 9 సంవత్సరాల్లో 7 సార్లు పెంచారు. ప్రైసెస్ ఏవిధంగా పెరిగాయో చూడండి. గత 10 సంవత్సరాల్లో మన పెట్టుబడి ఎంత, రేటు ఎంత; ఈ రోజు మన పెట్టుబడి ఎంత, రేటు ఎంత; డెల్టా ఏరియాస్‌లో మరియు అప్‌ల్యాండ్స్‌లో వ్యవసాయం ఎంత ఉందనేది ఒక్కసారి ఖచ్చితంగా ఆలోచన చేయాలి. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఉచిత విద్యుత్‌ను ఎనౌన్స్ చేశారు కాబట్టి స్వేరింగ్ ఇన్ అయిన మరు నిమిషంలోనే ఆ ఫైలుపై సంతకం చేశారు. అధికారం populistic measure కానే కాదు. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో ఎకనమిక్ కంపల్షన్స్ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ దీనికి కట్టుబడి ఉందనేది ఇంకొకసారి చెప్పవలసిన అవసరం లేదు. మీరు ఇవ్వకుంటే ఫర్వాలేదు, ఎంత హీనంగా మాట్లాడుతున్నారంటే గుడ్డలు ఆరేసుకోవటానికి ఆ కరెంట్ తీగలను ఉపయోగించుకుంటున్నారని అంటున్నారు. మీరు ఇటువంటి చేష్టలను మార్చుకోండి, బాషను సరిగా ఉంచుకోండి. ఇవ్వకుంటే ఫర్వాలేదు, ఇచ్చేవారిని ఎంకరేజ్ చేయండి. రూ.410 కోట్లతో ఉచిత విద్యుత్ ఇవ్వటంవలన 48 లక్షల ఎకరాలకు, 22 లక్షల మోటార్లకు ఉపయోగం ఉంటుంది. ఈ ఉచిత విద్యుత్‌వల్ల 22 లక్షల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇచ్చినట్లు అవుతుంది. వారికి కరెంట్ ఛార్జీలు మిగులుతాయి.

(ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి ''బోర్లలో నీరు లేవు'' అనే మాట వినవచ్చింది)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: ఈ విషయం మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా? ఇప్పుడే గుర్తుకు వచ్చిందా? పాత బకాయిలను రద్దుచేయటం జరిగింది. రూ.1120 కోట్లు ఒక్క కలం పోటుతో రైతుకు ఉపయోగపడే విధంగా రాజశేఖరరెడ్డిగారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందంటే రైతులపట్ల ఎంత ఉదాసీనంగా, ఫేవరబుల్‌గా కాంగ్రెస్‌పార్టీ వ్యవహరిస్తుందో

గమనించాలి. ఈ రూ.1120 కోట్లలో చిత్తూరు జిల్లాలో రూ.166.92 కోట్లు మాఫీ చేయటం జరిగింది. ఇప్పుడు ఉన్న ప్రతిపక్ష నాయకులు ''మీరు బిల్లులు ఎందుకు కలెక్ట్ చేయలేదు'' అని నన్ను, రాజశేఖరరెడ్డిగారిని ఆనాడు అడిగారు. ''మీ వద్ద రూ.2 కోట్లు, మీవద్ద రూ.3 కోట్లు'' ఉందని ఇదే హౌస్‌లో చెప్పారు. మీ కుప్పం నియోజకవర్గంలోనే రైతుల రూ.16.35 కోట్ల బకాయిలు రద్దుచేయటం జరిగింది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఖచ్చితంగా అభినందించాలి. కాంగ్రెస్ పార్టీ ధైర్యంగా నిర్ణయం తీసుకున్నది కాబట్టి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని అభినందించవలసిన అవసరం ఉన్నది.

మీ ప్రభుత్వ పరిపాలన 9 సంవత్సరాల్లో ఏవిధంగా జరిగిందో, ఏవిధంగా స్కామ్స్ వచ్చాయో ఒక్కమారు ఆలోచన చేసుకోవాలి. ప్రతి మాసానికో, 15 రోజులకో ఒక స్కామ్ బయటపడేది. స్టాంప్స్ స్కామ్, స్కాలర్‌షిప్స్ స్కామ్, జె.కె. ట్రస్ట్, ఇజ్రాయెల్ టెక్నాలజి, ఆఖరకు సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌లో కూడా రెండు, మూడు కోట్లు దుర్వినియోగం అయినది. ఈ విషయాన్ని స్పీకర్ నోటీస్‌కు తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు ఏవిధంగా వీటిపై చర్య తీసుకుంటారనే ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. తప్పు చేసినవారిని శిక్షించవలసిన అవసరం ఉన్నది. ఇంకా అర్బన్ బ్యాంక్స్, హౌసింగ్ స్కామ్స్ కూడా ఉన్నాయి. ఆయా స్కామ్‌లలో దుర్వినియోగం చేసిన డబ్బును సక్రమంగా ఉపయోగించినట్లయితే ఈ రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యేవి.

వ్యవసాయానికి పెద్దపీట వేసేవిధంగా ఈ ప్రభుత్వం అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్‌ను పెట్టటం జరిగింది. సి.ఎమ్.గారి నాయకత్వంలో వచ్చే 5 సంవత్సరాల్లో 40% ప్రొడక్టివిటీ పెంచటానికి, 6% growth rate, in real terms, in agriculture పెంచటానికి ప్రణాళిక రూపొందించుకోవటం జరిగింది. ఏవిధంగా కాస్ట్ అఫ్ కల్టివేషన్ తగ్గించాలి, సాయిల్ కన్జర్వేషన్, క్రాపింగ్ పాట్రన్ ఏవిధంగా మార్చాలి, farm mechanisation, pre or post-harvest managewment, water storage, scientific warehousing, timely rate of credit at less interest, agricultural insurance మొదలైన అంశాలు ఇందులో ఉన్నాయి. ఇందులో ఒక సూచన ప్రభుత్వానికి ఖచ్చితంగా చేయదలచాను. ఇంతకుముందు రాజశేఖరరెడ్డిగారు ఒక రిప్లైలో చెప్పారు. కేవలం బ్యాంకులనుండి లోను తీసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని వారు చెప్పారు. ప్రైవేట్ ఫార్మర్స్ వద్దనుండి అవసరమనుకుంటే కొంత డబ్బు తీసుకుని వారికి కూడా దీనిని వర్తించేవిధంగా చేయటానికి అవసరమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మ 1.30

అదే విధంగా Assured quality of seeds, fertilizers and pesticides, పంటకు గిట్టుబాటు ధర, Drip and Sprinkler irrigation మొదలైనవి కూడా చేపట్టడం జరుగుతుంది. ఈ Drip and Sprikler irrigation కు సంబంధించి ఐదు లక్షల హెక్టార్లలకు ఐదు సంవత్సరాలలో అంటే ప్రతి సంవత్సరం ఒక లక్ష హెక్టార్లకు 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం తలపెట్టింది. దీంట్లో రూ . 200 కోట్ల కు పైగా విద్యుచ్ఛక్తి మిగులుతుందని నిపుణులు చెబుతున్నారు. మరొక విషయమేమంటే Drought Declaration ఏదైతే ఉందో దానికి సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం ఖచ్చితంగా గమనించవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి ఇప్పుడున్న పద్ధతి చాలా పాత పద్ధతి. మండలానికి ఒక చోట రెయిన్ గేజెస్ పెట్టడం జరుగుతోంది. అక్కడ వాన పడేదాన్ని బట్టి, కొన్ని క్రాప్స్ పేట్రన్ బట్టి మండలమంతా కలిపి ఈ డ్రౌట్ డిక్లరేషన్ చేస్తున్నారు. ఆవిధంగా డిక్లేర్ చేయడం వల్ల రైతులకు చాలా నష్టం కలుగుతోంది. కాబట్టి దీన్ని సైంటిఫిక్‌గా ఆలోచించాలి. Panchayat as a unit లేకపోతే రెండు, మూడు కిలోమీటర్లను ఒక యూనిట్‌గా తీసుకోవడమా, ఏవిధంగా చేయగలుగుతారో ఆలోచన చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Mr. SPEAKER : Kiran Kumar garu, you can continue the debate tomorrow as it is already 1.30 P.M. Now, the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow i.e. 3rd June, 2004.

(The House then adjourned at 1.31 P.M. to meet again at 8.30 A.M. tomorrow i.e. on Thursday, the 3rd June, 2004.)

******